


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 10 ఏప్రిల్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 165

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ విదియ రా.8.10, అశ్విని ఉ.7.12 వ్యర్జం సా.4.21 నుంచి 5.53 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.34 నుంచి 12.24 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● చరిత్ర సృష్టించిన సెన్సెక్స్ ● 75 వేల మార్క్‌ను టచ్ చేసిన సెన్సెక్స్ ● దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న లాభాల జోరు ● 75,125 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు



● ముఖ్యమంత్రికి ఓ న్యాయం... సామాన్యుడికి మరో న్యాయం ఉండదన్న హైకోర్టు ● అరెస్టుకు తగిన ఆధారాలు ఉన్నాయంటూ కేజ్రీవాల్ పిటిషన్ కొట్టివేత

వివరాలు-6లో

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్ దంపతులు

మేమంతా సిద్ధం బస్సుయాత్రలో శావల్యాపురం మండలం గంటావారిపాలెం వద్ద క్యాంప్‌లోనే శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

వివరాలు-2లో



## కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టమే



3 లో

● కేసీఆర్ వ్యూహాలకు ప్రజామోదం ● తెలంగాణ ఉగాది వేడుకల్లో మాజీ మంత్రి కేటీఆర్

తెలుగువారి తొలి పండుగ, ప్రతి ఒక్కరూ చాలా సంతోషంగా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు పట్టం కడుతూ జరుపుకునే పండుగ ఉగాది పండుగ ఈరోజు.

## మనం బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుంది

● భారత్ గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పాలి ● మన దేశం తలచుకుంటే.. ఎలాంటి క్లిష్ట సమస్యనైనా పరిష్కరించగలం ● ప్రపంచానికే ఔషధ సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగాం ● పిలిభిత్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



6 లో

ఎంతటి క్లిష్ట సమస్యనైనా పరిష్కరించగల శక్తి తనకుందంటూ భారత్ ప్రపంచానికి నిరూపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉత్తర్రపదే లోని పీలీభీత్‌లో భాజపా మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రసంగించిన ఆయన.. భారత్ గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పారు. ప్రస్తుతం ప్రపంచమంతా అనేక కష్టాలను ఎదుర్కొంటోంది. సమస్య ఎంత క్లిష్టమైనా సరే.. భారత్ తలచుకుంటే కచ్చితంగా పరిష్కరించగలదు.

## బిగుసుకుంటున్న ఉచ్చు



3 లో

● మలుపులు తిరుగుతున్న ఫోన్ టాపింగ్ వ్యవహారం ● లోతుగా దర్యాప్తుకు ఆదేశం ● సీరియస్‌గా పరిగణిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజురోజుకు మలుపులు ఈ కేసులో రోజుకు ఒక ట్విస్ట్ బయటపడుతోంది. ఫలితంగా గత ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన అధికారులకు కానీ, రాజకీయ నేతలకు గానీ కంటి నిండా. కునుకు పట్టడం లేదు.ఈ కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతుంది. ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ గా పరిగణిస్తున్నారు. ఈ పరిణామాలు నేపథ్యంలోనే లోతుగా దర్యాప్త చేయాలని సిట్ బృాఎందానికి దిశా నిర్దేశం చేశారు. ఎన్ని సంవత్సరాల నుంచి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొనసాగుతుంది అనేది తాజాగా వెలుగులోకి వస్తున్న అంశాలను బట్టి ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇప్పటికే అనేకచోట్ల వార్ రూములను ఏర్పాటుచేసి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్టు గుర్తించిన పోలీసులు, తాజాగా రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఒక గెస్ట్ హౌస్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసినట్టు గుర్తించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మేం అధికారంలోకి రాగానే వాలంటీర్లకు రూ.10 వేలు

● వైసీపీ ప్రభుత్వంలో మంచి లేదు....అంతా చెడే ● సంక్షేమం పేరుతో పది రూపాయలిచ్చి రూ. 100 లాగేస్తున్నారు ● ఉగాది సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణం ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

వివరాలు-2లో



## లిక్కర్ కేసులో కవితకు నో బెయిల్

● జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరిన ఈడీ ● రిమాండ్ మరి 14 రోజులు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు ● నేను బాధితురాలిని.. నాకు న్యాయం కావాలి అన్న ఎమ్మెల్సీ ● తీహార్ జైలు నుంచి కవిత నాలుగు పేజీల లేఖ

దేశవ్యాప్తంగా ప్రకంపనలు పుట్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు ఊరట లభించలేదు. మరి కొన్ని రోజుల పాటు ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగనున్నారు.



5 లో

## అంతా ఇంతే!




అనవసరంగా మహిళలకు తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేశాం

## దొంగలు పోయి గజదొంగలు వచ్చారు

● కెసిఆర్ పదేళ్లపాటు అధికారాన్ని కుటుంబం కోసం వాడుకున్నారు ● తెలంగాణలో ఏమీ మార్పు రాలేదని, బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చిందంతేనని వ్యాఖ్య ● తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందేనని విమర్శ ● కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి

దొంగలుపోయి గజదొంగలు వచ్చినట్లు ఈ రోజు తెలంగాణలో బీఆర్ఎస్ పోయి రేవంత్ రెడ్డి పాలన వచ్చిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పలువురు నాయకులు బీజేపీలో చేరారు.



3 లో

## పిఠాపురం నుంచే విజయకేతనం



2 లో

● క్రోధి నామ సంవత్సరంలో కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం ● చేబ్రోలులో గృహప్రవేశం చేసిన పవన్ కల్యాణ్ ● ఉగాది వేడుకల్లో పాల్గొన్న వైనం ● ప్రజలంతా బాగుండాలని కోరుకుంటున్నానని వెల్లడి

## 106 మంది ఉద్యోగుల సస్పెండ్

● సిద్దిపేట జిల్లాలో బిఆర్ఎస్‌కు కార్యకర్తలుగా మారిన ప్రభుత్వ ఉద్యోగులు ● ఫోన్ టాపింగ్‌లో పోలీస్ అధికారులు అరెస్ట్ అయినప్పటికీ సోయిలేని ప్రభుత్వ ఉద్యోగులు ● ఇంకా బిఆర్ఎస్ అధికారంలో ఉందని భ్రమలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు

తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి 100 రోజులు గడిచినప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యోగులు భ్రమలో ఉన్నారు.




3 లో



## వాలంటీర్ల పారితోషికం రూ.10 వేలకు పెంచుతామన్న హామీపై పేర్ని నాని స్పందన

● కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రెట్టింపు పారితోషికం ఇస్తామన్న చంద్రబాబు ● వాలంటీర్ల వ్యవస్థను చంద్రబాబు నాశనం చేయాలని భావించారన్న పేర్ని నాని ● కుదరకపోయేసరికి కల్లబొల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నాడని విమర్శలు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే వాలంటీర్ల పారితోషికాన్ని రూ.10 వేలకు పెంచుతామని ఇవాళ ఉగాది సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. వాలంటీర్లు ప్రస్తుతం రూ.5 వేల పారితోషికం అందుకుంటుండగా, అంతకు రెట్టింపు ఇస్తామని చంద్రబాబు నేడు వెల్లడించారు. దీనిపై వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని స్పందించారు. ప్రజలకు గాలం వేసి, వారిని వాడుకుని వదిలేయడం చంద్రబాబుకు అలవాటేనని విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను నాశనం చేయాలని చంద్రబాబు భావించారని, అది కుదరకపోయేసరికి ఇప్పుడు వారిపై కల్లబొల్లి ప్రేమ ఒలకబోస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. వాలంటీర్ల విషయంలో ప్రజల్లో తిరుగుబాటు రావడంతో చంద్రబాబు పంథా మార్చారని అన్నారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మరని, ప్రజాసేవ కోసం పనిచేసే వాలంటీర్లు చంద్రబాబు విసిరిన గాలానికి చిక్కుకోరని పేర్ని నాని స్పష్టం చేశారు. ఓవైపు నిమ్మగడ్డ రమేశ్ తో వాలంటీర్లపై ఫిర్యాదులు చేయించింది చంద్రబాబేనని, ఇప్పుడదే చంద్రబాబు వాలంటీర్ల అంశంలో నీతి వాక్యాలు చెబుతున్నారని మండిపడ్డారు.

# మేం అధికారంలోకి రాగానే వాలంటీర్లకు రూ.10 వేలు

● వైసీపీ ప్రభుత్వంలో మంచి లేదు....అంతా చెడే ● సంక్షేమం పేరుతో పది రూపాయలిచ్చి రూ. 100 లాగేస్తున్నారు ● ఉగాది సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణం ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ ఉగాది తెలుగువారందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ఉగాది సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు దశా, దిశా నిర్దేశం చేసుకోవడానికి ఉగాది పండుగ ఓ వేదిక అని పేర్కొన్నారు.

**మంచి రోజులు రానున్నాయనే సంకల్పం తీసుకోవాలి :** తెలుగు వారికి కొత్త ఏడాది ఉగాది నుంచే ప్రారంభం అవుతుందన్నారు. ప్రకృతికి, పండుగలకు సంబంధం ఉందన్నారు. చైత్ర మాసం నుంచి ప్రజా చైతన్యం వెల్లువెత్తాలని, మంచి రోజులు రావాలని అందరూ సంకల్పం తీసుకోవాలన్నారు. ప్రజలందరికీ ప్రగతితో పాటు సాధికారత రావాలి. ధరలు తగ్గాలి, శాంతి భద్రతలు ఉండాలి, అభివృద్ధి, సంక్షేమం అందరికీ అందాలి. సంపద సృష్టించాలి. ఆ సంపదను మంచికి ఉపయోగించాలి. ఆర్యవైశ్యులు తాము సంపాదించిన దాంట్లో కొంత భాగం బాధ్యతగా ప్రజా సేవ కోసం ఖర్చు పెడతారు. మంచి, చెడు అన్నింటిని సమానంగా చూడాలనే తత్వంతో ఉగాది పచ్చడి. వైసీపీ ప్రభుత్వంలో మంచి లేదు. అంతా చెడే. మొత్తం చేదు, కారంగానే మార్చారు. ప్రతి రోజూ ప్రజలకు ఇబ్బందులే. బకాసురుడి మాదిరి ఈ ప్రభుత్వానికి కప్పం కట్టాల్సి వస్తుంది. సంక్షేమం పేరుతో పది రూపాయలిచ్చి రూ. 100 లాగేస్తున్నారు. పేదలను మరింత పేదలుగా చేసే విధానాలను వైసీపీ అమలు చేస్తోంది. ఉగాది రోజున మళ్లీ మంచి రోజులు రానున్నాయనే సంకల్పం తీసుకోవాలి. ప్రజలకి అండగా ఉండేందుకే ఓ కూటమిగా వచ్చామని చంద్రబాబు చెప్పారు.

**కొత్త లక్ష్యాలు నిర్దేశించుకోవాలి :** తెలుగు వారు గొప్పగా నిర్వహించుకునే పండగ ఉగాది అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వాలంటీర్లకు తీపికబురు చెప్పారు. తాము అధికారంలోకి రాగానే వారికి రూ.5 వేలు కాదు, రూ. 10 వేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని తాము ముందే చెప్పామని వెల్లడించారు. ప్రజలకు సేవచేస్తే తాము అండగా ఉంటామని వాలంటీర్లకు తెలిపామని వివరించారు. మన దశ, దిశ నిర్దేశించుకునే వేడుక. కొత్త ఉత్సాహం అందించే పండగ ఇది. ఉగాది సందర్భంగా కొత్త లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. ఈ ఏడాదిలో సాధికారత రావాలి. నూతన సంవత్సరంలో ధరలు తగ్గాలి. సంక్షేమం ఉండాలి. ఉగాది పచ్చడిలో తీపి, వగరు, చేదు అన్నీ ఉంటాయి. ఈ ఐదేళ్లలో బకాసురుడిని మించిన పాలన సాగింది. రాష్ట్రంలో కారం, చేదు రుచులే ఉన్నాయి. అశాంతి, అభద్రతా భావం కనిపిస్తున్నాయి. సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆదుకున్న పార్టీ తెలుగుదేశం. నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీళ్లు ఇవ్వొచ్చు. సహజ వనరులన్నీ వైకాపా దోపిడీ చేసింది. తెలుగు జాతికి మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని మనమంతా సంకల్పం తీసుకోవాలి. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలి. ఇదే మన సంకల్పం అని చంద్రబాబు అన్నారు.



**చంద్రబాబుకు అధికార యోగం ఉంది : పంచాంగకర్త మాచిరాజు**

ఈ సందర్భంగా పంచాంగకర్త మాచిరాజు వేణుగోపాల్ నేతృత్వంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. రాష్ట్రంలో త్రిమూర్తుల కలయికతో ఏపీకి మేలు జరుగుతుందని తెలిపారు. 128 అసెంబ్లీ, 24 లోక్‌సభ స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని చెప్పారు. చంద్రబాబుకు అధికార యోగం ఉందని వివరించారు. ఆయనే రాజధాని అమరావతి నిర్మాణం చేపడతారని వెల్లడించారు.

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్ దంపతులు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మేమంతా సిద్ధం బస్సుయాత్రలో శావల్యాపురం మండలం గంటావారిపాలెం వద్ద క్యాంప్‌లోనే శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , వైఎస్ భారతి దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం నుంచే విజయకేతనం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలులో నిర్వహించిన ఉత్సవాలకు సోదరుడు నాగబాబు, టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన నేతలతో కలిసి హాజరయ్యారు. పవన్‌కు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రజలంతా బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. పిఠాపురం నుంచే విజయకేతనం ఎగురవేయబోతున్నామని, క్రోధి నామ సంవత్సరంలో కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నామన్నారు. ఈ ఏడాది ప్రజలకు మేలు జరగాలని, రైతులు, మహిళలకు మరింత ప్రోత్సాహం లభించాలన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు రావాలని ఆకాంక్షించారు.

## కలవపూడి శివ గెలుపు ఖాయం

### తేల్చి చెప్పిన వేద పండితులు



పశ్చిమగోదావరి: కలవపూడి శివ గెలువు ఖాయమని వేద పండితులు తేల్చి చెప్పారు. మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కలవపూడి శివ ఈ ఎన్నికల్లో కలవపూడి శివ విజయం సాధించడం ఖాయమని వేద పండితులు పునరుద్ధరించారు. గెలుపే లక్ష్యంగా అలుపెరుగని నాయకుడిగా నిత్యం చిరు నవ్వుతో ప్రజలందరిలో ఒకడిగా ఉంటూ, అందరినీ తన సొంత వాళ్ళ లాగ చూస్తూ ముందుకు వెళ్తున్న కలవపూడి శివ. నా గమ్యం గొప్పది ఎన్ని అవమానాలు, అవరోధాలు ఉన్న ప్రయత్నం నిరంతరం కొనసాగిస్తానంటున్న కలవపూడి శివ ఉత్సాహంగా కనిపించారు. ఉండి నియోజకవర్గం ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో మంచి జరగాలని జరగాలని స్వామివారిని వేడుకున్నానని కలవపూడి శివ తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని చెరుకువాడ చెన్న మల్లేశ్వర స్వామి స్వామి, వేణుగోపాల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే కలవూడి శివ. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వెలివర్రు వీర పేరంటాలమ్మ వారిని కలవపూడి శివ సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వెలివర్రు వీర పేరంటాలమ్మ వారిని కలవపూడి శివ సతీ సమేతంగా దర్శించుకుని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు.

**ఒకే ఒక్కడు...ప్రచారంలో దూకుడు...**

ఉండి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో అన్నీ తానై స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పోరాట స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు పెరిగిన మోగల్లులో కలవపూడి శివ ప్రచార బేరి మ్రోగించారు.

# లిక్కర్ కేసులో కవితకు నో బెయిల్

● జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోరిన ఈడీ ● రిమాండ్ మరి 14 రోజులు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు ● నేను బాధితురాలిని.. నాకు న్యాయం కావాలి అన్న ఎమ్మెల్సీ ● తీహార్ జైలు నుంచి కవిత నాలుగు పేజీల లేఖ



ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితురాలిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ 14 రోజుల కస్టడీ ముగిసిన నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ఢిల్లోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశ పెట్టారు. కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోర్టును ఈడీ అధికారులు కోరారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 23వ తేదీ వరకు కస్టడీ పొడిగిస్తున్నట్లు కోర్టు తెలిపింది. కవితకు విధించిన రిమాండ్ 14రోజులు పొడిగించారు. . దీంతో మార్చి 26వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్న ఆమె ఈనెల 23 వరకు తీహార్ జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత నెల కవిత అరెస్ట్ అనంతరం కోర్టు అనుమతితో ఈడీ అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపారు. అనంతరం ఆమెకు కోర్టు రిమాండ్ విధించింది. రిమాండ్ లో ఉండగా ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై వాదనలు జరిగాయి. విచారణ జరుగుతున్న సమయంలో బెయిల్ ఇవ్వవద్దని తెలిపింది. ముఖ్యంగా కవిత బయటకు వస్తే దర్యాప్తుకు ఆటంకం కలుగుతోందన్నది ఈడీ వాదన. వినిపించింది దీంతో బెయిలివ్వడానికి కోర్టు అంగీకరించలేదు. అదే సమయంలో రిమాండ్ లో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐ అధికారులు కూడా కోర్టు అనుమతి తీసుకున్నారు. దీన్ని అపోజ్ చేశారు కవిత తరవు న్యాయవాదులు. జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపుకు ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. వెంటనే జోక్యం చేసుకున్న ఈడీ న్యాయవాదులు, 2022 నుంచి కేసు దర్యాప్తు కొనసాగుతోందని, సాక్షులను ప్రభావితం చేసే తొలి వ్యక్తి ఆమెనని తెలిపారు. చివరకు ఈడీ వాదనతో కోర్టు ఏకీభవించింది. మరోవైపు కవితతో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె తరవు న్యాయవాదులు కోరారు. న్యాయస్థానంలో భర్త, బంధువులను కలిసేందుకు కవిత అప్లికేషన్ ఇచ్చారు.

## మైనార్టీలకు అండగా తెలుగుదేశం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తప్పుడు ప్రచారాలతో విద్వేషాలు, విభేధాలు సృష్టించేలా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో మైనార్టీల కోసం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నిధుల్లో కోతపెట్టారు. గతంలో అమలు చేసిన పథకాలను రద్దు చేసి ముస్లింలను వంచించాడు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్, మసీదులు మరమ్మతులకు నిధులివ్వడం లాంటి పథకాలు రద్దు చేశాడు. అబ్దుల్ సలాం కుటుంబంతో ఆత్మహత్య చేసుకోవడానికి కారణం జగన్ రెడ్డి అరాచకమే మిస్బా అనే పదో తరగతి చదివే బాలికను వేదించి ఆత్మహత్య చేసుకునేలా చేసిందీ జగన్ రెడ్డి ముఠానే. ఇలా చెప్పుకుంటూ పోతే గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్ధకంగా మారింది. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కాపాడింది తెలుగుదేశం పార్టీయే. గతంలో అధికారంలో ఉన్నపుడు ముస్లింలకు అన్ని రంగాల్లో అండగా నిలిచి, న్యాయం చేసింది తెలుగుదేశమే. ఇప్పుడు జగన్ రెడ్డి పాలనలో నష్టపోయిన ముస్లింలకు న్యాయం చేసేది కూడా నేనే. మతపరమైన అంశాల్లో ముస్లింలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూసుకునేది తెలుగుదేశం పార్టీయే. జగన్ రెడ్డి చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం నాయకులపై దాడులు పెరిగిపోయాయని, దౌర్జన్యాలు పెచ్చుమీరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింల మద్దతు తెలుగుదేశం పార్టీకే ఉంటుందని, సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింల చేతుల్లోనే వైసీపీ ఓటమి ఖాయమవుతుందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రఫి, ప్రధాన కార్యదర్శి మీర్జా బాబు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూఖ్ షుబ్లీ, కరీముల్లా, రఫీ అహ్మద్, షబ్బీర్, అఫ్సేర్, షఫీ, మహబూబ్ బాషా, టీడీపీ నేతలు సయ్యద్ రఫీ, ఎస్.పి.సాహెబ్, హసన్ బాష పాల్గొన్నారు.


## మళ్లీ అధికారంలోకి ఈ ప్రభుత్వమే



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో ప్రస్తుతము కొనసాగుతున్న ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని పంచాంగ కర్త బ్రహ్మశ్రీ బుర్రా శివరామ శర్మ పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి షేక్ ఆసిఫ్ కుటుంబ సభ్యులు. పలువురు కార్పొరేటర్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ కర్తగా విచ్చేసిన బుర్రా శివ రామశర్మ మాట్లాడుతూ రానున్న ఏడాదిలో చిన్నపాటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వాటన్నిటిని విజయవంతంగా ఎదుర్కొని రాజు రాజ్యాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలకులే తిరిగి అధికారాన్ని చేపట్టి విజయవంతంగా ముందుకు ప్రయాణం చేస్తారని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ఇతర రాష్ట్రాల కన్నా మెరుగైన రీతిలో ఉత్తమ ఫలితాలను అందుకుంటాయని పేర్కొన్నారు.

**జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. పాలకుడు ప్రజలకు మేలు చేయాలని బలంగా సంకల్పిస్తే దానికి భగవంతుని ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయన్నారు. అందులో భాగంగానే జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విభజన, కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన తన దృఢ సంకల్పంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో యావత్తు రాష్ట్రం కరువు కాటకాలతో అల్లాడిందన్నారు. కానీ దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి. ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు, భగవంతుని దీవెనలతో జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర చైర్మన్లు. నాగేంద్ర పుణ్యశీల. మనోజ్ కొఠారి. షేక్ గౌస్ మొహిద్దీన్. కార్పొరేటర్లు. చైతన్య రెడ్డి. కోటిరెడ్డి. ఎండి ఇర్ఫాన్. ఆంజనేయ రెడ్డి. మహాదేవ అప్పాజీ. గుడివాడ నరేంద్ర. రాజేష్. రాయన నరేంద్ర. పెద్దబాబు.తాంగెల్లా రాము. నంబూరి ప్రదీప్. విశ్వనాథ రవి. భోదాల శీను.నర్సారెడ్డి. రాజారెడ్డి. రాళ్లపల్లి లక్ష్మి.ఎం ప్రసన్న. హరి భాస్కర్.అనిల్ శర్మ. పెద్ద ఎత్తున నాయకులు, మహిళా మణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2024-25 వ్యవసాయ..ఉద్యాన పంచాంగాలను ఆవిష్కరించిన సిఎస్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీ క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం,డా.వైయస్సార్ ఉద్యాన వన విశ్వ విద్యాలయాలు రూపొందించిన వ్యవసాయ మరియు ఉద్యాన పంచాంగాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈమేరకు మంగళవారం విజయవాడ లోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ పంచాంగాలను ఆవిష్కరించారు. వ్యవసాయ పంచాంగంలో ముఖ్యంగా రాష్ట్రంలో పండే ప్రధాన పంటలైన వరి,మొక్క జొన్న,జొన్న,చిరుధాన్యాలు (రాగులు,కొర్రలు,సజ్జలు మొదలగు),కంది,మినుము, పెసర వంటి అపరాలు, వేరు శెనగ,ప్రొద్దుతిరుగుడు వంటి నూనె గింజల పంటలు,ప్రత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలు, కలప వృక్ష పంటలు మరియు అనుబంధ అంశాలైన వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం,భూసార పరీక్షలతో పాటు సామాజిక విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు అంశాలను ఈ వ్యవసాయ పంచాంగంలో పొందు పర్చారు. అలాగే ఉద్యాన వన పంచాంగం 2024-25 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల భూవాతావరణ పరిస్థితులను అనుసరించి సాగు చేయగల 17 రకాల పండ్ల తోటలు,9 రకాల తోట పంటలు,30 రకాల కూరగాయల పంటలు,7 రకాల సుగంధ ద్రవ్యాల పంటలు,23 రకాల ఔషధ మరియు సుగంధ తైల పంటలు మరియు 13 రకాల పూలు పంటల సాగుకు సంబంధించిన సమాచా రాన్ని ఈ పంచాంగంలో పొందు పరచడం జరిగింది. పురుగు మందుల కలయిక పట్టికలు,భూసార పరీక్షా విధానం, జీవ ఎరువులు, సుస్థిర వ్యవసాయం వంటి అదనపు సమాచారాన్ని దీనిలో పొందుపర్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన వన పంచాంగాలు రాష్ట్రంలోని రైతులకు,ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు అలాగే మహిళా రైతులకు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్రంలోని రైతాంగమంతా మంచి దిగుబడులు సాధించి సుఖ శాంతులతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ పంచాంగాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.ఆర్.శారద జయలక్ష్మి, డా.వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.టి.జానకీ రామ్,విస్తరణ సంచాలకులు డా.కెఎస్.ఎస్ నాయక్,డా.ఇ.కరుణ శ్రీ, రిజిస్ట్రార్ డా.బి.శ్రీనివాసులు, విస్తరణ శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.ముకుంద రావు, ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి డా.జె.శారద,సీనియర్ శాస్త్రవేత్త డా.యం.వెంకట రాములు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది రమేష్ సేవలు హర్షణీయం : యేమినేని వెంకట రమణ

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నోఏళ్ళుగా వేసవిలో పాదచారుల దాహార్తిని తీరుస్తున్న మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ సేవలు ఎంతో హర్షణీయమని సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ అన్నారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న రమేష్ కార్యాలయం వద్ద మంగళవారం చాలివేంద్రం ని యేమినేని చేతులు మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. తొలిరోజు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యేమినేని పెద్ది రమేష్ సామాజిక సేవలను గుర్తుచేశారు. ఇటీవలే కొత్తపేట లోని షేక్ రాజా సాహెబ్ ప్రసూతి (మినీ జనరల్) ఆసుపత్రిలో రోగుల చౌకర్యార్థం రూ 1.50 లక్షల వ్యయంతో రేకుల షెడ్ నిర్మించారని, గుడులు, గోపురాలు, నిర్మాణానికి భూరి విరాళాలు ఇచ్చారని, సుమారు 15 ఏళ్ళగా వేసవి కాలం వచ్చిందంటే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ప్రజలు రమేష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో కూలింగ్ నీటితో దాహార్తిని తీర్చుకుంటున్నారని రమణ వివరించారు. భవన నిర్మాణ రంగంలో వందలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్న రమేష్ ప్రజాసేవల్లో కూడా తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం బిల్డర్లు, మేస్త్రులు, కార్మికులు నల్లబిల్లి శ్రీనివాసరావు, కరణం పార్ధు, నాగోతి (ఉంగరాల) శ్రీను,రాంపిళ్ల వెంకటేష్, కత్తెర సురేష్, తామాడ తురుపతరావు, దాసరి ఏసు,గంగిరెడ్డి భాస్కరరావు,జీ గణేష్, జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్‌పై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు

వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : న్యూఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల సంఘాన్ని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు మంగళవారం ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘానికి వారు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణి వ్యవహారంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని మానవ హక్కుల సంఘానికి వారు విజ్ఞప్తి చేశారు. పెన్షన్ల పంపిణీలో వాలంటీర్లను పక్కన పెట్టి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా.. ఆ ఆదేశాలను ఈ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పక్కదారి పట్టించారని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా 33 మంది మరణించారని వారు ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. కదలలేని స్థితిలో ఉన్న వారిని బలవంతంగా గ్రామ సచివాలయాలకు రావాల్సిందేనని వైసీపీ నేతలు చేసిన ప్రచారం కారణంగానే వారంతా మరణించారని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత కూడా ప్రధాన కార్యదర్శి పదవిలో ఉండి అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని జవహర్ రెడ్డిపై ఆ పిర్యాదులో పేర్కొన్నారు. కమిషన్ వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. అలాగే పెన్షనర్లకు వారి ఇంటి వద్దే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్ అందించేలా ప్రధాన కార్యదర్శికి తగిన ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘాన్ని కూటమి నేతలు కోరారు.

## రజా మసీద్ ప్రాంగణంలో రంజాన్ తోఫా పంపిణీ

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రజా కమిటీ అధ్యక్షులు షేక్ గయాసుద్దీన్( ఐజా) ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ జరిగింది. మంగళవారం భవానిపురం లోని రజా మసీద్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 1000 మంది పేద ముస్లిం కుటుంబాలకు వారు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు వీలుగా రజా కమిటీ తరవున రంజాన్ తోఫాను అందజేసినట్లు ఐజా చెప్పారు. ప్రతి ఏటా రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా రజా కమిటీ తరవున పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఏడాది కూడా 13 రకాల నిత్యవసర సరుకులను రంజాన్ తోఫాలో అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు రానివ్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇవ్వాల ఉదయం ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతున్న గజ్వేల్ నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదావు 500 మంది రైతులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బంజారహిల్స్ లోని వారి నివాసంలో కలిశారు. పీర్లాపల్లి, ఇటిక్యాల, లింగారెడ్డి పల్లి, ఆలీరాజ్ పేట్, నర్సన్నపేట, చేబర్తి, పాతూరు, మక్తా మాసాన్ పల్లి, మరియు సామలపల్లి, నెంటూర్, బంగ్లవెంకటాపూర్, బెగంపేట్, ఎల్కంటి గ్రామాలకు చెందిన రైతులకు ఇటీవల ఆర్ఆర్ఆర్ నిర్మాణ భూసేకరణకు నోటీసులు వచ్చాయని, అయితే తాము ఇప్పటికే మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణాలతో భూనిర్వాసితులం అయ్యామని మళ్లీ తమకు మిగిలిన కొద్దిపాటి భూములు ఆర్ఆర్ఆర్ లో పోతే తాము జీవనాధారం కోల్పోతామని వారు మంత్రి దృ్ఎష్టికి తీసుకువచ్చారు. మా పరిస్థితిని మానవతా దృ్ఎక్పథంతో పరిశీలించి ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చేందుకు చొరవ చూపాలని వారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి విన్నవించారు. రైతులతో సుదీర్ఘంగా మాట్లాడిన మంత్రి వారి సాధకబాధకాలను తెలుసుకొని.. తాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకు రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు ధైర్యం చెప్పారు. గత ప్రభుత్వం అనాలోచితంగా నిర్మించిన ప్రాజెక్టు వల్ల ప్రజాధనం వృ్ఎధా అవడమే కాకుండా రైతులు నిర్వాసితులుగా, బాధితులుగా మారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాల వలన రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. గత ప్రభుత్వంలా ఒంటెద్దు పోకడలు పోకుండా.. ప్రజాస్వామ్యయుతంగా రైతుల సమస్యలను తీర్చుతూనే రాష్ట్ర అభివృ్ఎద్ధికి పాటుపడతామని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందన పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గత పదేండ్లుగా మా సమస్యలు చెప్పకుందామంటే ఏ మంత్రి కలిసేవారు కాదని. కానీ ఎలాంటి అపాయింట్ మెంట్ లేకుండా వచ్చినా పండగ వేడుకలను పక్కన పెట్టి తమ సమస్యను ఎంతో ఒపిగ్గా విని ప్రభుత్వం దృ్ఎష్టికి తీసుకు వచ్చి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పడం చాలా సంతోషం కలిగించిందని వారు మంత్రికి కృ్ఎతజ్ఞతలు తెలియజేశారు.

# బిగుసుకుంటున్న ఉచ్చు

### మలుపులు తిరుగుతున్న ఫోన్ టాపింగ్ వ్యవహారం

● సీరియస్‌గా పరిగణిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● లోతుగా దర్యాప్తుకు ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజురోజుకు మలువులు ఈ కేసులో రోజుకు ఒక ట్విస్ట్ బయటపడుతోంది. ఫలితంగా గత ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన అధికారులకు కానీ, రాజకీయ నేతలకు గానీ కంటి నిండా. కునుకు పట్టడం లేదు. ఈ కేసులో తీగ లాగితే డొంకంతా కదులుతుంది. ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ గా పరిగణిస్తున్నారు. ఈ పరిణామాలు నేపథ్యంలోనే లోతుగా దర్యాప్తు చేయాలని సిట్ బృ్ఎందానికి దిశా నిర్దేశం చేశారు. ఎన్ని సంవత్సరాల నుంచి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొనసాగుతుంది అనేది తాజాగా వెలుగులోకి వస్తున్న అంశాలను బట్టి ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇప్పటికే అనేకచోట్ల వార్ రూములను ఏర్పాటుచేసి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్టు గుర్తించిన పోలీసులు, తాజాగా రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఒక గెస్ట్ హౌస్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసినట్టు గుర్తించారు.

రేవంత్ ఇంటికి సమీపంలో గెస్ట్ హౌస్ రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్టు గుర్తించారు. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులు జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి సమీపంలో ఒక గెస్ట్ హౌస్ తీసుకొని రేవంత్ తో పాటు ఆయన సన్నిహితుల పై నిఘా పెట్టారు. అంతేకాదు ఈ గెస్ట్ హౌస్ కేంద్రంగా భారీ సెటిల్మెంట్లు కూడా చేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ తోనే ఓటుకు నోటు వ్యవహారం వెలుగులోకి ఇక ఈ విషయాన్ని తాజాగా హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ ఓఎస్డి రాధా కిషన్ రావు ను విచారిస్తున్న క్రమంలో అధికారులు గుర్తించారు. దీంతో ఆ గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు.

ఈ క్రమంలో తాజాగా మరొక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. 2015 లో జరిగిన ఓటుకు నోటు వ్యవహారం ఫోన్ ట్యాపింగ్ ద్వారానే బయటకు వచ్చినట్టు తెలుస్తుంది. రేవంత్ రెడ్డిని పట్టుకోవటం వెనుక ఫోన్ ట్యాపింగ్ ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం వెనుక ఫోన్ ట్యాపింగ్ గ్యాంగ్ వ్యూహం ఉన్నట్టు తెలుస్తుంది. ఇది మాత్రమే కాదు 2022 లో జరిగిన ఎమ్మెల్యేల కొనుగోలు అంశం కూడా ఫోన్ ట్యాపింగ్ వల్లనే జరిగినట్టు సమాచారం. అయితే 2018 తర్వాత ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొత్త వుంతలు తొక్కింది. సూట్ కేసులో ఇమిడిపోయే ట్యాపింగ్ పరికరం ప్రణీత్ రావు, తిరుపతన్న, వేణుగోపాలరావు తదితరులను ఎస్ఐబి లోకి తీసుకున్న తర్వాత భుజంగరావు పొలిటికల్ ఇంటిలిజెన్స్ బాధ్యతలు చేపట్టడంతో ప్రభాకరరావు ఫోన్ ట్యాపింగ్ ను మరింత అడ్వాన్స్ టెక్నాలజీతో ముందుకు తీసుకువెళ్లారు. విదేశాల నుండి కావలసిన ఉపకరణాలను తెప్పించి సూట్ కేసులో ఇమిడిపోయే విధంగా ట్యాపింగ్ పరికరాన్ని మ్యాన్ ఇన్ ది మిడిల్ ఎటాక్స్ కు ఉపయోగించేవారు. రేవంత్ రెడ్డి ఫ్యామిలీ, సన్నిహితుల ఫోన్లు ట్యాప్ ప్రణీత్ రావు టీమ్ ఫోన్ ట్యాపింగ్ పరికరాన్ని ఒక వాహనంలో పెట్టుకొని, ఎవరైతే టార్గెట్ నో వారి ఇంటికి సమీపంలో వెళ్లి అక్కడ 300 మీటర్ల పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఫోన్ ద్వారా జరిగే కమ్యూనికేషన్ ను తెలుసుకునేవారు. ఇదే క్రమంలో రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబీకులతో పాటు, ఆయన ప్రధాన అనుచరులు, సన్నిహితులతో జరిగిన ఫోన్ సంభాషణలను తెలుసుకున్నట్టుగా గుర్తించారు.

# దొంగలు పోయి గజదొంగలు వచ్చారు

● కెసిఆర్ పదేళ్లపాటు అధికారాన్ని కుటుంబం కోసం వాడుకున్నారు
● తెలంగాణలో ఏమీ మార్పు రాలేదని, బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చిందంతేనని వ్యాఖ్య
● బిల్డర్లు మొదలు అందరూ ఢిల్లీకి వెళ్లి వందల కోట్లు ఆర్జీ ట్యాక్స్ ఇచ్చి రావాలని ఆరోపణ
● తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందేనని విమర్శ
● కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దొంగలుపోయి గజదొంగలు వచ్చినట్లు ఈ రోజు తెలంగాణలో బీఆర్ఎస్ పోయి రేవంత్ రెడ్డి పాలన వచ్చిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగువారమంతా ఏ పని చేసినా పంచాగం చూస్తుంటామని, అలాంటి పంచాంగ పఠనం జరిగే ఈ రోజు మనకు ఎంతో శుభసూచమన్నారు. అనంతరం ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. తెలంగాణలో ఏమీ మార్పు రాలేదని, బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చింది అంతే అన్నారు. తెలంగాణలో ఇప్పుడు ఆర్జీ ట్యాక్స్ (రాహుల్ గాంధీ) వేస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. బిల్డర్లు మొదలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్ల వరకు అందరూ ఢిల్లీకి వెళ్లి వందల కోట్లు ఇచ్చి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మారదని... కుక్క తోక వంకర అన్నట్లుగానే ఉంటుందన్నారు. కుటుంబ పాలన, అవినీతి పాలన.. దేశంలో ఎప్పటికీ మారదన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి 2019లో 40 సీట్లు మాత్రమే ఇచ్చారన్నారు.

ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ 4కు నాలుగు మనమే గెలుస్తున్నామని, కర్ణాటకలోనూ 25 సీట్లు బీజేపీయే గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వద్ద అభివృ్ఎద్ధిపై అజెండా లేదన్నారు. హామీలు ఎలా నెరవేరుస్తారో తెలియదన్నారు. తెలంగాణను పదేళ్ల పాటు కేసీఆర్ కుటుంబం తమ స్వార్థం కోసం వాడుకుందని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ళ పాటు తన కొడుకు, కూతురు, అల్లుడు, ఫామ్ హౌస్ గురించి మాత్రమే ఆలోచించాడని... కానీ తెలంగాణ అభివృ్ఎద్ధి గురించి ఆలోచించలేదన్నారు. కానీ ఈ రోజు పరిస్థితి చూస్తుంటే దొంగలు పోయి గజదొంగలు వచ్చారన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లయిందన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి వేటినీ నెరవేర్చడం లేదన్నారు. డిసెంబర్ 9వ తేదీ నాడు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ దానిని మరిచిపోయారన్నారు. రాహుల్ గాంధీకి అయితే ఇవేమీ తెలియదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోని హామీలే అమలు చేయలేదంటే రాహుల్ గాంధీ మొన్న వచ్చి కొత్త హామీలు ఇచ్చి వెళ్లారని విమర్శించారు. పాలకులు మారినప్పటికీ పాలనలో మార్పు రాలేదని, దోపిడీలో మార్పు రాలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే అన్నారు. గతంలో పలుమార్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండు పార్టీల డీఎన్ఏ ఒకటే అన్నారు. ఈ రెండు పార్టీల్లో ఒకటి నెహ్రూ కుటుంబానికి కొమ్ము కాస్తే, మరో పార్టీ కేసీఆర్ కుటుంబానికి కొమ్ము కాస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో భూముల కుంభకోణం సహా ఎంతో అవినీతి జరిగిందన్నారు.

# రవీంద్ర భారతిలో ఘనంగా ఉగాది వేడుకలు

### పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: శ్రీ క్రోధినామ తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను రవీంద్ర భారతీలో ఘనంగా నిర్వహించారు. శ్రీ క్రోధీ నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం బాచుపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ శాస్త్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృ్ఎతిక శాఖ మంత్రి జూపల్లి కృ్ఎష్ణారావు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల శంకర్, బిసి కమిషన్ చైర్మన్ వకుళభరణం కృ్ఎష్ణ మోహన్, సీఎస్ శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హన్మంత్ రావు, సాంస్కృ్ఎతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృ్ఎష్ణ, సీయం ఓఎస్డీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృ్ఎష్ణారావు:** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పర్యాటక, సాంస్కృ్ఎతిక శాఖ మంత్రి జూలపల్లి కృ్ఎష్ణారావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది నవ వసంతంలో.... రైతులకు మేలు కలగాలని, ప్రజలందరి కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు సమృ్ఎద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

ఉగాది రోజున చేసుకునే షడచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని అనేక అనుభవాలకు ప్రతీకని, జీవితంలో ఎదురయ్యే అనేక అనుభవాలను ఎదుర్కొని ముందుకు వెళ్లాలని ఇది సూచిస్తుందని పేర్కొన్నారు. రైతు కుటుంబాల్లో వసంతాలను తెచ్చి, వున్నమి వెన్నెలను నింపడమే లక్ష్యంగా సీయం రేవంత్ రెడ్డి నేతృ్ఎత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం సంతృ్ఎప్తినిచ్చిందని చెప్పారు.

## సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ రాజు రతన్ మృతి

● తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న రతన్
● గుండెపోటుకు గురై అకాల మృత్యువాత
● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ మృ్ఎతి రాజీవ్ హఠాన్మరణంపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ గా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం ఆయన తీవ్ర గుండెపోటుకు దీంతో బంధువులు హుటాహుటిన ఏఐజీ ఆసుపత్రిలో మృ్ఎతి చెందారు. 1991 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన రాజీవ్ రతన్ సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణకు ఆయనే సారధ్యం వహించారు. గతంలో ఆయన కరీంనగర్ ఎస్పీ గా, ఫైర్ సర్వీసెస్ డీజీగా, పని చేశారు. హైదరాబాద్ రీజియన్ ఐజీగా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా వివిధ హోదాల్లో పని చేశారు. సుదీర్ఘ కాలంగా రాష్ట్రంలో పోలీసు విభాగానికి ఆయన అందించిన విశిష్టమైన సేవలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమర్థవంతంగా, నిజాయితీగా విధులు నిర్వహించిన అధికారులను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని అన్నారు. రాజీవ్ రతన్ మృ్ఎతి పట్ల ముఖ్యమంత్రి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తీహార్ జైలు నుంచి 4 పేజీల లేఖ విడుదల

### సంచలన విషయాలు వెల్లడించిన కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::దేశవ్యాప్తంగా ప్రకంపనలు వుట్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు ఊరట లభించలేదు. మరి కొన్ని రోజుల పాటు ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగనున్నారు. ఇదివరకు ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం విధించిన జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసింది. ఈ నేపథ్యంలో కవితను ఈడీ అధికారులు న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. కస్టడీ గడువు పొడిగించాలంటూ అభ్యర్థించారు. 14 రోజుల పాటు కస్టడీ కావాల్సి ఉంటుందంటూ పిటీషన్ దాఖలు చేశారు. వాదనలను ఆలకించిన అనంతరం రోస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తులు ఈడీ తరపు న్యాయవాది చేసిన వాదనలతో ఏకీభవించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించారు. ఈ నెల 23వ తేదీ వరకు కస్టడీని తరలించాలని ఆదేశించారు. అనంతరం అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కవిత నాలుగు పేజీల లేఖను మీడియాకు విడుదల చేశారు. చేత్తో రాసిన లేఖ అది. రోస్ అవెన్యూ న్యాయమూర్తిని ఉద్దేశించి ఆమె ఈ లేఖ రాశారు. మద్యం కుంభకోణం కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఇందులో తన ప్రమేయం లేదని వివరించారు. ఆర్థికంగా ఎలాంటి లబ్ది పొందలేదని పేర్కొన్నారు. ఈ కేసులో తాను బాధితురాలినని పేర్కొన్నారు.

కవిత రెండున్నర సంవత్సరాలుగా ఈడీ, సీబీఐ విచారణలు మీడియా ట్రయల్సా రూపుదిద్దుకున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ఓ మహిళ రాజకీయ నాయకురాలిగా ఈ కేసు దర్యాప్తు ప్రక్రియలో తాను బాధితురాలిగా మారానని, తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టను దెబ్బ కోల్పోతున్నానని పేర్కొన్నారు. తన వ్యక్తిగత మొబైల్ నంబర్ను అన్ని న్యూస్ ఛానళ్లల్లోనూ ప్రసారం చేశారని, ఇది నేరుగా తన ప్రైవసీని దెబ్బ తీసినట్టేనని కవిత పేర్కొన్నారు. ఈ కేసులో ఈడీ, సీబీఐ దర్యాప్తునకు తాను పూర్తిగా సహకరిస్తోన్నానని, గతంలో నాలుగు విచారణకు హాజరయ్యానని, ఈ సందర్భంగా తన బ్యాంకు, వ్యాపార వివరాలు, ఫోన్ నంబర్లన్నింటినీ వారికి అందజేశానని అన్నారు. రెండున్నర సంవత్సరాలుగా దర్యాప్తు ఏజెన్సీలు విచారణ పేరుతో పలుమార్లు దాడులు చేశారని కవిత ఫిర్యాదు చేశారు. శారీరకంగా, మానసికంగా అనేక ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు.

ఈ కేసు మొత్తం కూడా స్టేట్మెంట్ల మీద ఆధారపడిందని వ్యాఖ్యానించారు కవిత. ఈ కేసును కొట్టివేయవచ్చంటూ జస్టిస్ సంజయ్ ఖన్నా కూడా అభిప్రాయపడ్డారని పేర్కొన్నారామె. రెండున్నర సంవత్సరాల పాటు తనిఖీలు, సోదాల పేరుతో ఇబ్బందులకు గురి చేసిన తరువాత ఎన్నికలను దృ్ఎష్టిలో పెట్టుకుని ఈ ఏడాది మార్చి 15వ తేదీన తనను అరెస్ట్ చేశారని, ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం స్టేట్మెంట్ల మీద ఆధారపడ్డారని కవిత వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఈడీ/సీబీఐ నమోదు చేస్తోన్న 95 శాతం కేసులన్నీ కూడా ప్రతిపక్ష నాయకులపైనేనని కవిత అన్నారు.

బీజేపీలో చేరితే ఈ దాడులు, కేసులు, విచారణలన్నీ ఆగిపోతాయంటూ ఆ పార్టీ నాయకులు బాహటంగానే చెబుతున్నారని ఆమె ఆరోపించారు. పార్లమెంట్లో సైతం బీజేపీ సభ్యులు ఇదే బెదిరిస్తోన్నారని విమర్శించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టమే

● కేసీఆర్ వ్యూహాలకు ప్రజామోదం
● తెలంగాణ ఉగాది వేడుకల్లో మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలుగువారి తొలి పండుగ, ప్రతి ఒక్కరూ చాలా సంతోషంగా తెలుగు సంస్కృ్ఎతి, సంప్రదాయాలకు పట్టం కడుతూ జరువుకునే పండుగ ఉగాది పండుగ ఈరోజు. ఉగాది పండుగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలోనూ సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాలలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పంచాంగ శ్రవణ కార్యక్రమాలతో, ప్రజలంతా ఈ సంవత్సరం ఏవిధంగా ఉండబోతుంది అనేది తెలుసుకుంటున్నారు. తెలంగాణా భవన్ లో ఉగాది వేడుకలు అయితే ఇదే సమయంలో రాజకీయ నాయకులు సైతం పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించి, తమ జాతకం ఏ విధంగా ఉందో తెలుసుకుంటున్నారు. ఇక తాజాగా క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను తెలంగాణ భవన్లో నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నేడు ఉగాది వేడుకలను నిర్వహించారు. ఉగాది సందర్భంగా తెలంగాణ భవన్లో ప్రత్యేక వూజలు నిర్వహించి, అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది పాలక పక్షానికి కష్టమే అంటున్న పంచాంగ కర్తలు ఈ పంచాంగ శ్రవణంలో పండితులు కేసీఆర్, కేటీఆర్ జాతకాలకు సంబంధించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. క్రోధి నామ సంవత్సరంలో మంచి, చెడు మిశ్రమంగా కనిపిస్తున్నాయని, వర్షాలు సమృ్ఎద్ధిగా పడి పాడిపంటలు చక్కగా పండుతాయని పంచాంగం శ్రవణం చేసిన పండితులు తెలిపారు. అయితే ఈ సంవత్సరం పాలకపక్షానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత కష్టాలు కనిపిస్తున్నాయని, ప్రతిపక్షాలు కాస్త కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. కేసీఆర్ కు ఏం చేసినా విజయం వరిస్తుంది బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ది కర్కాటక రాశి అని ఆయన ఆదాయ వ్యయాలు సంతోషకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కెసిఆర్ ఎత్తుగడలకు ప్రజామోదం లభిస్తుందని ఆయన చేపట్టే వ్యవహారాలలో విజయం సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ది మకర రాశి వారి ఆదాయ వ్యయాలు సమానంగా ఉన్నాయని, ఈ ఏడాది మకర రాశి వారికి మంచి ప్రభావం కనిపించబోతుంది అని అన్నారు. ఉగాదికి కేటీఆర్ ఆకాంక్ష అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని, శాంతి, సౌభాగ్యం, మత సామరస్యంతో ప్రజలంతా ఉండాలని కేటీఆర్ ఆకాంక్షించారు. వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం అని, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తాను కోరుకుంటున్నానని కేటీఆర్ తెలిపారు.

# మోడీకి దైవానుగ్రహం ఉంది

● మోడీతోనే దేశానికి మేలు
● బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి భారత ప్రధాని నరేంద్ర మోడీ తోనే దేశానికి మేలు జరుగుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలందరికీ క్రోది నామ సంవత్సర శుభాకాంక్షలు. నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ ఫలాలు ఆఖరి వ్యక్తి వరకు చేరాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం సుభిక్షంగా, సంపన్నంగా ఆర్థిక వురోగతి సాధిస్తోంది. నూతన సంవత్సరంలో కూడా అదే అభివృ్ఎద్ధి కొనసాగాలని తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీని లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించాలని కోరుకుంటున్నాం. ఉగాది పండుగ రోజున సంప్రదాయంగా పంచాంగ శ్రవణంపై మనమంతా దృ్ఎష్టి కేంద్రీకరిస్తామన్నారు. గాంధీభవన్ లో, తెలంగాణ భవన్ లో జరిగిన పంచాంగ శ్రవణంలో వురోహితులు వాస్తవాలను ఆ పార్టీలకు అర్థమయ్యేలా చెప్పారు. గాంధీ భవన్ లో జరిగిన పంచాంగ శ్రవణంలో వురోహితులు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి రానున్న లోక్ సభ ఎన్నికల్లో 350 నుంచి 400 సీట్లు వచ్చి మరోసారి బిజెపి అధికారంలోకి వస్తుందని చెప్పారు. రాబోయే కాలంలో చైనా, పాకిస్థాన్ పై ఆధిపత్యాన్ని సాధిస్తుందని చెప్పారు. పంచాంగ శ్రవణంలో చెప్పినట్లు బిజెపి గెలువును ఎవరూ ఆపలేరు. సంపూర్ణ మెజారిటీతో గెలుచేలా భారతీయ జనతా పార్టీకి ప్రజా ఆశీర్వాదంతో పాటు దైవానుగ్రహం ఉంది.

గతంలోనూ ముఖ్యమంత్రి కాకముందు రేవంత్ రెడ్డి పాకిస్థాన్, బంగ్లాదేశ్, చైనా ఏ దేశాన్నైనా ఓడించే శక్తి ఉన్నది నరేంద్ర మోదీకేనని చెప్పారు. తెలంగాణ భవన్ లో జరిగిన పంచాంగ శ్రవణంలో కేటీఆర్ నోరు అదువులో పెట్టుకోవాలని, నోటి దురుసు వల్ల బీఆర్ఎస్ పార్టీకి అనర్ధాలు జరుగుతాయని చెప్పినట్లు తెలుస్తోంది. కేటీఆర్ .. ప్రధాని మోదీపై, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిపై అవాకులు చెవాకులు చేయొద్దని మేము కూడా చెప్తున్నాం. సిరిసిల్ల అంటే సిరిశాల.. సిరిసిల్ల లాంటి పట్టణంలో ఎక్కువ నేత కార్మికులే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్లతో పాటు పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, దుబ్బాక వంటి ప్రాంతాల్లో నేత పరిశ్రమ ఉందని గుర్తు చేశారు.

# 106మంది ఉద్యోగుల సస్పెండ్

● సిద్దిపేట జిల్లాలో బిఆర్ఎస్‌కు కార్యకర్తలుగా మారిన ప్రభుత్వ ఉద్యోగులు
● ఫోన్ టాపింగ్‌లో పోలీస్ అధికారులు అరెస్ట్ అయినప్పటికీ సోయిలేని ప్రభుత్వ ఉద్యోగులు ● మాజీ మంత్రి హరీష్ రావుకు ప్రభుత్వ ఉద్యోగులు బానిసలుగా పని చేస్తున్నారని కాంగ్రెస్, బిజెపి ఆరోపణలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి 100 రోజులు గడి చినప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యోగులు భ్రమలో ఉన్నారు. ఏకంగా మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశానికి టిఆర్ఎస్ కార్యకర్తలుగా హాజరైన సిద్దిపేట జిల్లా లో 106 మంది ప్రభుత్వ ఉద్యోగుల సస్పెండ్ అయ్యారు. రెండజుల క్రితం మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి సమావేశంలో 106 మంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు అని ఎన్నికల కమిషన్ అధికారులకు ఫిర్యాదులుతాయి. అయితే.. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సభలో పాల్గొండడంతో ఎన్నికల కమిషన్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులకు బిజెపి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదులు చేశారు. ఈ తరుణంలోనే.. వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఇక ఎన్నికల కమిషన్ ఆదేశాలతో సమావేశంలో పాల్గొన్న 106 మంది ఉద్యోగులను సస్పెండ్ చేశారు జిల్లా కలెక్టర్ మను చౌదరి. అటు ఇప్పటికే మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, మాజీ సుడా చైర్మన్ రవీందర్ రెడ్డిపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కూడా చేశారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి సమావేశానికి హాజరైనందుకు 10 మంది ప్రభుత్వ ఉద్యోగులపై వేటు పడింది 38 మంది చర్చి ఉద్యోగుల్లో 14 మంది ఏపీ ఎంలు 18 మంది సీసీలు నలుగురు వివో లు సీబీ ఆడిటర్ అదేవిధంగా 68 మంది ఈజిఎస్ సిబ్బందితో నలుగురు ఏపీఎంలు ఏడుగురు ఈసీలు 38 మంది టీఏలు 18 మంది సీఈవోలు ఒక ఏ ఎఫ్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రపంచవ్యాప్తంగా అలోపతి, ఆయుర్వేద, యునానీ, యోగా, న్యాచురోపతి, సిద్ధి, హోమియోపతి లాంటి పలు రకాలైన వైద్యవిధానాలు ప్రజారోగ్య పరిరక్షణలో బహుళ ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతం అలోపతి వైద్య విధానానికి అధిక శాతం ప్రజలు మొగ్గు చూపుతున్నప్పటికీ అనాదిగా ఆచరణలో ఉన్న ఇతర వైద్య విధానాలను కూడా ప్రజలు నమ్మడం చూస్తున్నాం. గ్రీక్ భాషలో హోమియోపత్ అనగా వ్యాధులు లేదా బాధలు అని అర్థం. లైక్ క్యూర్స్ లైక్ అనబడే సూత్రాన్ని పునాదిగా చేసుకొని హోమియో చికిత్స పద్ధతులను రూపొందించిన వ్యవస్థాపకుడిగా డా: క్రిస్టియన్ సామ్యుయేల్ హన్నెమన్‌కు విశ్వ ఖ్యాతిని అర్జించారు. హోమియోపతి వ్యవస్థాపకులు, పితామహుడిగా డా: క్రిస్టియన్ సామ్యుయేల్ హన్నెమన్ పుట్టిన రోజు (10 ఏప్రిల్ 1755) సందర్భంగా 2005 నుంచి ప్రతి ఏట ఏప్రిల్ 10న ప్రపంచ దేశాలు ప్రపంచ హోమియోపతి దినోత్సవం పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ హోమియోపతి దినం వేదికగా హోమియోపతి వైద్య విధాన ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడం, భవిష్యత్తు హోమియోపతి సవాళ్లను

## హెూమియోపతి వైద్య సూత్రం !

ఎదుర్కోవడం, యువతను హోమియోపతి వైద్యశాస్త్రం వైపు ఆకర్షించడం, హోమియోపతి పరిశోధనలను ప్రోత్సహించడం, హోమియోపతి వైద్య విధానాలను మెరుగు పరచడం, హోమియో వైద్యుల సేవలను గుర్తించడం, హోమియో వైద్యంతో నయం అయిన రోగులను పరావర్శించడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించడం/చర్చించడం జరుగుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవం – 2024 నినాదంగా హోమియో పరివార్ : వన్ హెల్త్, వన్ ఫ్యామిలీ (హోమియో బంధువులు : ఒకే ఆరోగ్యం : ఒకే కుటుంబం) అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలిసారి ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధి, హోమియోపతి) వైద్య మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి దాని ద్వారా హోమియోపతి విధానానికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వడం హర్షదాయకం. హోమియో వైద్యంలో వృక్ష, జంతు, ఖనిజ సంబంధ పదార్థాలను ఎంపిక చేసుకొని అతి తక్కువ గాఢతలో (హై పొటెన్సీ) నీరు లేదా ఆల్కహాల్ లాంటి ద్రావణిలో కరిగించి హోమియో మందులుగా ఇవ్వడం జరుగుంది. ఏ పదార్థం ఎక్కువ గాఢతలో తీసుకున్నపుడు రోగ లక్షణాలు కనిపిస్తాయే అదే రకమైన పదార్థాలను అతి విలీన గాఢతల్లో ఔషధాలుగా ప్రయోగించి రోగాన్ని నయం చేయడమనే సూత్రం ఆధారంగా ఆయుర్వేద వైద్య విధానం ఆచరణలోకి వచ్చింది. విషానికి విషమే విరుగుడు, వేడిని తగ్గించడానికి వేడి పదార్థాలే విరుగుడు, ఏ రోగ కారక పదార్థానికి అలాంటి పదార్థమే ఔషధం, ముళ్లును ముళ్లుతోనే తీయాలి అనబడే విధానాన్ని లైక్ క్యూర్స్ లైక్ అనే నినాదంతో హోమియో చికిత్సకు ఉపయోగిస్తారు. ఉల్లి గడ్డలను కోసినపుడు కళ్ళ నుండి నీరు కారుతుందని మనకు అనుభవమే. ఇదే పదార్థాన్ని ఔషధంగా తీసుకొని ఎలర్జీలను తగ్గించడానికి ప్రయోగిస్తారు.రెండు శతాబ్దాలకు పైగా బహుళ ప్రచారం, ప్రజాధరణ పొందిన హోమియో చికిత్సలో ఔషధాల వాడకం ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు లేదా సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. శరీర సహజ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా వైద్యం చేయబడుతుంది. రోగాన్ని నయం చేయడానికి అతి విలీన లేదా హైలీ డైల్యూటెడ్ స్థితుల్లో మందులు వాడతారు. హోమియో మందులు ద్రవ బిందువులు, క్రీమ్స్, చక్కెర పూత మాత్రలు, జిగురు, సాధారణ మాత్రలు వాడతారు. హోమియో విధానం ద్వారా కీళ్ళనొప్పులు, ఎలర్జీ, మైగ్రేయిన్, నిరాశ, రుతుస్రావ లోపాలు, దీర్ఘకాలిక రోగాలు, మందబుద్ధి, ఆందోళన, తీవ్ర అంటువ్యాధులు లాంటి పలు వ్యాధుల చికిత్సలు సునాయాసంగా చేస్తారు. అలోపతి వైద్యంలో దుష్ప్రభావాలు అధికంగా ఉండడం గమనించి హోమియో వైద్యాన్ని ఆదరించాలని కోరుకుందాం, హోమియో వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# ఖాకీ రంగు మారుతోంది

● ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించని ఐపిఎస్‌లు, ఐఎఎస్‌లు ● సిఎం ఆదేశాలతో విపక్ష నేతలపై అడ్డగోలు కేసులు నమోదు ● తదుపరి పరిస్థితి ఊహించే పత్రాలు కాల్చేసిన సిట్ అధికారులు ● ప్రైవేటు పంచాయతీలు అలవాటుగా మార్చుకున్న ఖాకీలు ● వీరి అరాచకం హద్దులు దాటిపోయిందనక తప్పదు

మన్నవ సుబ్బారావు
9949777727

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఐఏఎస్, ఐపీఎస్ లలో ఏమాత్రం మార్పు వచ్చినట్లు లేదు. వారు ఎన్నికల కమిషన్ పరిధిలో కాకుండా ఇప్పటికీ జగన్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తూ యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా ఐపీఎస్ లు వైపీఎస్ లుగా మారి ఖాకీబట్టలను వదిలేసి కరాళనృత్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాకుండా ఖాకీస్వామ్యాన్ని నడిపిస్తున్నారు. క్రోసూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని తగులబెట్టడం, తెలుగుదేశం ప్రచారరథాలపై దాడులుచేయడం వంటివన్నీ నిత్యకృత్యం అయ్యాయి. గన్నవరంలో పార్టీ కార్యాలయం తగులబెట్టినా చర్యలు లేవు.

వైసీపీకి ఓటమిభయం పట్టుకుంది. తెలుగుదేశం అధికారంలోకి వస్తుందనే భయంతో సిట్.. చంద్రబాబు, లోకేష్ లపై అక్రమ కేసులకు సంబంధించి కీలకపత్రాలను కాల్చేశారు. భయంతో, బాధ్యతారాహిత్యంతో రఘురామిరెడ్డి ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారు. ఈ కేసులన్నీ అక్రమమేనని వీటిని తగలబెట్టడం ద్వారా తేటతెల్లమవుతోంది. ఆధారాలను ధ్వంసం చేయడం, సాక్ష్యాలను తారుమారు చేయడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఫైబర్ గ్రిడ్, ఎసైన్డ్ భూములు సహా వివిధ కేసుల్లో జగన్ రెడ్డి ఆదేశాలతో చంద్రబాబు, లోకేష్ పై అడ్డగోలుగా కేసులు నమోదు చేశారు. చంద్రబాబు కుటుంబానికి చెందిన వ్యక్తిగత సమాచారాన్ని సేకరించారు. రాజకీయ కక్షసాధింపులతో ఆయనను 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారు. సిట్ అధిపతి, ఐజీ కొల్లి రఘురామిరెడ్డి ఆదేశాలతో పత్రాలు కాల్చేశామని సిబ్బంది చెప్పడం రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతోంది. ఫేక్ ఆధారాలు బయటకు వస్తాయనే ఈ విధంగా వ్యవహరించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా న్యాయస్థానం పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కీలకపత్రాల్ని తగులబెట్టడంపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. విపక్షాలను లక్ష్యంగా అడ్డగోలుగా వ్యవహరించిన సిట్ అధిపతి కొల్లి రఘురామిరెడ్డిని ఈసీ అసోంకు బదిలీ చేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఈసీ అతనిపై చర్యలు తీసుకోవాలి.

రాజ్యాంగం ప్రసాదించిన పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడమే నేరంగా భావించి అక్రమ కేసులు పెట్టి, అరెస్ట్ చేసి వేధించారు. ఫాసిజం, నాజీయిజాలకు ప్రతిరూపం జగన్. పోలీసుల అరాచకం హద్దులు దాటిపోయింది. సీఐడీ, సిట్ అధికారులు రజాకార్లను తలపిస్తున్నారు. వైసీపీ శ్రేణులు ప్రజలపై, ప్రతిపక్ష నాయకులపై దాడులు చేస్తున్నా పోలీసులు చూసీచూడనట్లు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. తెలుగుదేశం కార్యకర్తలపై వైసీపీ దాడులు చేసిన సందర్భంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు స్వీకరించకుండా తిరిగి వారిపైనే తప్పుడు కేసులు పెట్టారు. ముద్దాయిలకు మాత్రం పోలీస్ స్టేషన్ లో సకల మర్యాదలు చేసి సాగనంపారు.

ఇండియన్ పీనల్ కోడ్ ను వైసిపి పీనల్ కోడ్ గా మార్చారు. రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయిపై వైసిపి నాయకులు రాళ్లు, చెప్పులతో దాడి చేస్తే.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందంటూ అప్పటి డీజీపీ గౌతమ్ సవాంగ్ సమర్థించుకున్నారు. జోగి రమేష్ చంద్రబాబు ఇంటిపై రాడ్డులతో, కర్రలతో దాడికి దిగితే పోలీసులు అడ్డుకోలేదు. డీజీపీ ఆఫీసుకు కూతవేటు దూరంలోనే ఉన్న టీడీపీ కార్యాలయంపై వందలాది మంది వైసీపీ కార్యకర్తలు దాడి చేసి ఆఫీసు పగలగొడితే పోలీసులు పట్టించుకోలేదు.

ప్రైవేటు పంచాయతీలు చేస్తూ పోలీసులు అక్రమార్జనకు అలవాటుపడ్డారు. తమ మాట వినకపోతే తప్పుడు కేసులు నమోదు చేయడానికి కూడా వెనకాడటం లేదు. అవినీతిలో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ముందువరుసలో ఉంది. ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి రాజును మించి రాజభక్తి ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఎంత పెద్ద సంఘటనలు జరిగినా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కాని, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి గాని, హోంమంత్రి గాని స్పందించిన దాఖలాలు లేవు. అన్నింటికి సకల శాఖ మంత్రి సజ్జలే సమాధానం చెబుతున్నారు. విధి నిర్వహణలో పోలీసుల అసమర్థత, చేతగానితనం కారణంగా నమోదైన కేసుల్లో కనీసం 50 శాతానికి కూడా శిక్షలు పడలేదు. నేర నియంత్రణలో అడుగడుగునా పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతిపక్షాలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే ఫిర్యాదుచేసినప్పటికీ పోలీసులు పట్టించుకున్న పాపానపోలేదు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే మాత్రం అన్ని రకాల సెక్షన్లతో కేసులు పెట్టి వేధించారు. రాష్ట్రంలో కొందరు పోలీసు ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరు ఏపీ పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా మిగిలిపోనుంది. వైసీపీ నాయకులు చేసిన అరాచకం, విధ్వంసం చూస్తుంటే రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఒకటి ఉన్నదా? పోలీసులు అనేవారు ఉన్నారా అన్న



అనుమానం ఎవరికైనా కలుగుతుంది. ఇటీవల ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో పాటు అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పలువురు జిల్లా ఎస్పీలు, కలెక్టర్లపై ఈసీ బదిలీ వేటు వేసింది. మొత్తం ఆరుగురు ఐపీఎస్లు, ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. అటు ప్రధాని సభలో భద్రతా వైఫల్యాలకు సంబంధించి కూడా వేటు వేస్తూ ఆదేశాలిచ్చింది. బదిలీ వేటు వేసిన ఎస్పీల స్థానంలో కొత్తవారిని నియమించే క్రమంలో కూడా ఏకపక్షంగా వ్యవహరించారు. ఎన్నికల్లో వైకాపాకు మేలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆరాటపడుతునట్లు ఉంది. మళ్లీ అధికార పార్టీతో అంటకాగి తెలుగుదేశం పార్టీ నాయకులను అనేక రూపాల్లో ఇబ్బందులకు గురిచేసిన అధికారులను గుర్తించి వారినే నియమించారు. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఎలా ప్రశ్నిస్తారంటూ అధికారులు అడగడం చూస్తే వారి పక్షపాత ధరోణి వెల్లడవుతోంది. ఎన్నికల కమిషన్ వేటువేసిన వారికి సైతం ఎన్నికలకు సంబంధం లేని కీలకమైన బాధ్యతలు అప్పగించారు. జగన్ రెడ్డి మెప్పు, ఆయాచిత లబ్ధి, అర్హతలకు మించి ప్రమోషన్లు ఆశించి గులాంగిరి చేస్తున్నారు.

గత ఐదేళ్లుగా పాలకపక్షం అనైతికంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు, సుప్రీంకోర్టు, ఎలక్షన్ కమిషన్ సైతం తీవ్రంగా మందలించినప్పటికీ వారిలో మార్పు మాత్రం కనిపించడం లేదు. జనహితం కాంక్షించే వారిపై వివేకం, విచక్షణ లేకుండా అడ్డుకోవడం, అక్రమ కేసులు పెట్టి వారి గొంతునొక్కడం ప్రజాస్వామ్యం కాదు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రజల హక్కును, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉంది. ఇప్పటికైనా తీరు మార్చుకుని చట్టబద్ధంగా వ్యవహరించాలి. నిరంకుశ విధానాలకు స్వస్తి పలకాలి. నిర్బంధాలు శృతిమించితే ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది. అది శాంతిభద్రతలకు మరింత విఘాతం కలిగిస్తుంది.

# బీజేపీ అభ్యర్థుల స్క్రిప్టెడ్ స్పీచెస్!

● అందరి నోటా మోడీ నామజపమే వినిపిస్తోంది ● అడుగడుగునా అందరివీ విద్వేషపూరిత ప్రసంగాలే.. ● వామపక్ష భావజాలంలో పెరిగిన ఈటల నోటా ఇవే ● స్థానిక సమస్యలను అసలు ప్రస్తావించకుండా కొనసాగుతున్న ప్రసంగాలు ● ఏనోటా వినిపించని అభివృద్ధి వైపు వేసిన అడుగుల జాడలు

–ఫిరోజ్ ఖాన్,
9640466464

దేశంలోనే అతిపెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఈటల రాజేందర్ ను భారతీయ జనతా పార్టీ బరిలోకి దింపింది. వామపక్ష భావాజాలంతో విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఆయన.. టీఆర్ఎస్ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేశారు. కమలాపూర్, హుజూరాబాద్ ల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తదనంతర రాజకీయ పరిణామాలతో ఆయన బీజేపీ పార్టీలో చేరారు. మొదట్లో వామపక్ష భావాజాలం, రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న ఆయన.. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో చేస్తున్న ప్రచారంలో ఆయన చేస్తున్న ప్రసంగాలు చూసి రాజకీయ నాయకులే కాదు.. ఆయన సన్నిహితులు సైతం నోరెళ్లబెడుతున్నారు. తెలంగాణపై పూర్తి పట్టు, రాజకీయ అంశాలపై సమగ్ర అవగాహన, పార్టీల్లోని లోటుపాట్లు తెలిసిన ఆయన.. తన విజయభారాన్ని కేవలం మోడీపైనే వేసినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అతనే కాకుండా సికింద్రాబాద్ నుంచి బరిలో ఉన్న కిషన్ రెడ్డి, నిజామాబాద్ నుంచి బరిలో ఉన్న ధర్మపురి అర్వింద్, కరీంనగర్ నుంచి బరిలో ఉన్న బండి సంజయ్, మెదక్ నుంచి బరిలో ఉన్న రఘునందన్ రావు, మహబూబ్ నగర్ నుంచి బరిలో ఉన్న డీకే అరుణ ప్రసంగాలను వింటే కూడా అలాగే కనిపిస్తున్నది. స్థానిక సమస్యలను అసలు ప్రస్తావించకుండా, అభివృద్ధి గురించి చర్చించకుండా.. జమ్మూ కాశ్మీర్, బాంబు పేలుళ్లు, మందిర్–మస్జిద్, హిందూ–ముస్లిం చుట్టే ప్రసంగాలు ఉంటుండడం గమనార్హం. దక్షిణాదిలో ఏ నినాదంతో వెళ్లాలో తెలియక కేవలం బీజేపీ అభ్యర్థులకు అర్థం కావడం లేదు. బీసీ, ఎస్సీ నినాదాలను ఎత్తుకున్నా వర్కవుట్ కాకపోవడంతో నేతలంతా రొడ్డకొట్టుడు విమర్శలు, మోడీ నామజపంపైనే ఆధారపడ్డారు. బాంబు పేలుళ్లు లేవని, మందిరం నిర్మించారని, ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపారంటూ చెప్పిన మాటలే మళ్లీ మళ్లీ చెబుతూ మనుషుల మెదళ్లలో చొప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో అనుసరించిన స్ట్రాటజీని దక్షిణాది రాష్ట్రాల్లో అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దేశంలో ద్వేషపూరిత ప్రసంగాలు పెరుగుతున్నాయని ఇండియా హేట్ ల్యాబ్ ఇటీవల స్పష్టం చేసింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 75 శాతం ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు చోటు చేసుకున్నాయని వెల్లడించింది. బీజేపీ నేతలతోపాటు వీహెచ్ పీ, బజరంగ్ దళ్ వంటి సంఘాల నేతలు వీటిని ఎక్కువగా చేస్తున్నట్లు పేర్కొన్నది. 2023లో ముస్లింలను టార్గెట్ చేస్తూ 668 ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు నమోదు కాగా, ఇందులో 498 ప్రసంగాలు బీజేపీ పాలిత, కేంద్ర పాలిత, ఢిల్లీలోనే జరిగినట్లు నిర్ధారించారు. వాటిలో 239 ప్రసంగాలు ముస్లింలపై ప్రత్యక్ష హింసాకాండను ప్రేరేపించేవిగా ఉన్నట్లు గుర్తించారు. 420 ప్రసంగాలు లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, హలాల్ జిహాద్, పాప్యులేషన్ జిహాద్ లకు సంబంధించినవిగా ఉన్నాయి. 169



ఘటనలు ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకున్నవి. ముఖ్యంగా ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. అత్యంత విద్వేష ప్రసంగాలు చేసిన ఎనిమిది మంది నేతల్లో నేతల్లో తెలంగాణకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఉండడం గమనార్హం. టే.. బీజేపీకి చెందిన ఆరుగురు కీలక నేతలు ఈ సారి పార్లమెంట్ బరిలో ఉన్నారు. ప్రతి రోజు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణకు వారివారి నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. టిఫిన్ బైఠక్, చాయ్ పే చర్చ, మార్నింగ్ వాక్, అల్పాహార విందు.. వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్తున్నారు. అయితే గత వారం రోజులుగా వారి ప్రసంగాలు వింటే.. సేమ్ టూ సేమ్ కనిపిస్తున్నాయి. కాపీ కొట్టినట్టే ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయోధ్యలో రామమందిర నిర్మాణం, గతంలో బాంబు పేలుళ్లు.. ఇప్పుడు ప్రశాంత వాతావరణం, రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపించిన మోడీ, జమ్మూకాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, మేకిన్ ఇండియా, లవ్ జిహాద్, ఇవే అంశాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. దీంతో స్థానిక, రాష్ట్ర సమస్యల గురించి పట్టించుకోకుండా.. ఢిల్లీ హై కమాండ్ నుంచి వచ్చిన స్క్రిప్టునే వీరు చదువుతున్నట్టు అర్థమవుతున్నది.

# గ్రీన్ హైడ్రోజన్ వరమా శాపమా?

డా. యం . సురేష్ బాబు
9989988912

హైడ్రోజన్ నిజానికి ఒక స్వచ్ఛమైన శక్తి వనరుగా ఉంది, ఇది శిలాజ ఇంధనాల నుండి దూరంగా స్థిరమైన శక్తి భవిష్యత్తు వైపు పరివర్తనలో కీలక పాత్ర పోషిస్తుంది. రవాణా, పరిశ్రమ విద్యుత్ ఉత్పత్తి తో సహా వివిధ రంగాలలో దాని బహుముఖ ప్రజ్ఞ శూన్య–ఉద్గార వినియోగానికి సంభావ్యత, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విలువైన ఆస్తిగా చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఈ సామర్థ్యాన్ని గుర్తించాయి, వాతావరణ వ్యూహాలు, శక్తి విధానాలలో హైడ్రోజన్ను ఎక్కువగా కలుపుతున్నాయి. సోలార్ పవన శక్తి వంటి పునరుత్పాదక శక్తి వనరులను ఉపయోగించి నీటి విద్యుద్విశ్లేషణ తో సహా వివిధ పద్ధతుల ద్వారా శక్తిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం నుండి హైడ్రోజన్ పట్ల ఉత్సాహం ఏర్పడింది. ఈ విధంగా ఉత్పత్తి చేయబడినప్పుడు, హైడ్రోజన్ను తరచుగా గ్రీన్ హైడ్రోజన్‌గా సూచిస్తారు ఎందుకంటే ఇది సున్నా ఉద్గారాలను ఉత్పత్తి చేస్తుంది. హైడ్రోజన్ను నిల్వ చేయవచ్చు, సాపేక్షంగా సులభంగా రవాణా చేయవచ్చు, శక్తి పంపిణీలో సౌలభ్యాన్ని అందిస్తుంది అడపాదడపా పునరుత్పాదక ఇంధన వనరులకు పూర్వకంగా పనిచేస్తుంది. ఈ ఫీచర్ పునరుత్పాదక శక్తి యొక్క ప్రధాన సవాళ్లలో ఒకటి–దాని వైవిధ్యం, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంచుతుంది.

నికర–సున్నా ఉద్గారాలను సాధించడానికి శిలాజ ఇంధనాల నుండి దూరంగా మారడం చాలా అవసరం, హీట్ పంపులు గాలి, నేల లేదా నీరు వంటి బాహ్య మూలాల నుండి వేడిని సంగ్రహించడం, తాపన ప్రయోజనాల కోసం భవనాల్లోకి బదిలీ చేయడం ద్వారా పని చేస్తాయి. ఈ ప్రక్రియ అత్యంత శక్తి–సమర్థవంతంగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఉత్పత్తి చేసే ఉష్ణ శక్తితో పోలిస్తే పంపు ఆపరేట్ చేయడానికి తక్కువ మొత్తంలో విద్యుత్ అవసరం.హీట్ పంప్ల ప్రయోజనాల్లో ఒకటి సౌర లేదా పవన శక్తి వంటి పునరుత్పాదక విద్యుత్ను ఉపయోగించుకునే సామర్థ్యం. పునరుత్పాదక శక్తి సాంకేతికతలు పురోగమించడం మరింత ఖర్చుతో కూడుకున్నవి గా మారడం వలన, హీట్ పంప్ యొక్క మొత్తం కార్బన్ పాదముద్ర తగ్గుతుంది, వేడి అనువర్తనాలకు వాటిని మరింత ఆకర్షణీయంగా చేస్తుంది. ప్రభుత్వాలు విధాన నిర్ణేతలు నికర–సున్నా ఉద్గారాలకు పరివర్తనకు ప్రాధాన్యత ఇస్తున్నందున, భవనం వేడి కోసం హీట్ పంప్ విస్తృతంగా స్వీకరించడానికి ప్రోత్సహించడం ఒక కీలకమైన దశ. ఇన్ఫ్రాస్ట్రక్చర్లో పెట్టుబడి పెట్టడం, విస్తరణను ప్రోత్సహించడం హీట్ పంపుల ప్రయోజనాల గురించి అవగాహన పెంపొందించడం ద్వారా, సొసైటీ క్లీనర్ మరింత స్థిరమైన హీటింగ్ సొల్యూషన్స్ వైపు మారడాన్ని వేగవంతం చేయగలవు, ఇంధన సామర్థ్యం, స్థితిస్థాపకత మెరుగుపరుస్తూ వాతావరణ మార్పులు తగ్గించడంలో సహాయ పడతాయి. వాతావరణ మార్పులు పరిష్కరించడానికి, ఆర్థిక వ్యవస్థను డీకార్బనైజ్ చేయడానికి ప్రపంచం ప్రయత్నిస్తుంది, ఆర్థిక వృద్ధి ఇంధన భద్రత ప్రోత్సహించే టప్పుడు ఉద్గారాల తగ్గింపులను పెంచే సాక్ష్యం–ఆధారిత పరిష్కారాలు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరం. హీట్ పంప్లు, ఇతర పునరుత్పాదక ఇంధన సాంకేతికతలతో పాటు, నిర్మాణ రంగంలో ఈ లక్ష్యాలను సాధించడానికి మరింత ఆచరణీయమైన మార్గాన్ని అందిస్తాయి, ప్రముఖ ప్రపంచ విశ్లేషణలు, నిపుణుల అంచనా ఫలితాలకు అనుగుణంగా ఉంటాయి. బిల్డింగ్ హీటింగ్, రవాణా, విద్యుత్ ఉత్పత్తితో సహా వివిధ రంగాలకు హైడ్రోజన్ను పరిష్కారంగా ప్రోత్సహించడంలో శిలాజ ఇంధన పరిశ్రమ ప్రభావం నిజానికి ముఖ్యమైనది, జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అంతిమంగా, ఇంధన అవస్థాపన విధానానికి సంబంధించిన భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలు శాస్త్రీయ ఆధారాలు, ప్రజా ప్రయోజనం వాతావరణ మార్పులు సమర్థవంతంగా పరిష్కరించే అత్యవసరం, ప్రస్తుత శిలాజ ఇంధన పరిశ్రమల ప్రయోజనాల ద్వారా మాత్రమే ప్రభావితం కాకుండా మార్గనిర్దేశం చేయాలి. సరిగ్గా, హైడ్రోజన్ శక్తి యొక్క ప్రాథమిక మూలం కాదు కానీ శక్తి వాహకం లేదా వెక్టర్. శక్తి పరివర్తనలో దాని పాత్ర అర్థం చేసుకోవడానికి ఈ వ్యత్యాసం చాలా ముఖ్యమైనది. హైడ్రోజన్ తప్పనిసరిగా విద్యుద్విశ్లేషణ అని పిలువబడే ప్రక్రియ ద్వారా లేదా సహజ వాయువు, చమురు లేదా బొగ్గు వంటి శిలాజ ఇంధనాల నుండి ఆవిరి మీథేన్ రిఫార్మింగ్ లేదా కోల్ గ్యాసిఫికేషన్ వంటి ప్రక్రియల ద్వారా ఉత్పత్తి చేయాలి. ఉత్పత్తి సమయంలో సంగ్రహించబడిన కొన్ని గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలతో శిలాజ వాయువు నుండి ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్ను సూచించే పదంగా బ్లూ హైడ్రోజన్ యొక్క ఆవిర్భావం హైడ్రోజన్ ఉత్పత్తి పద్ధతి చుట్టూ ఉన్న సంక్లిష్టతలు వివాదాలను వాటి పర్యావరణ ప్రభావాలను ప్రభావితం చేస్తుంది. బ్లూ హైడ్రోజన్ సిద్ధాంతపరంగా వాతావరణ ప్రభావాన్ని తగ్గించడానికి 2 ఉద్గారాలను సంగ్రహించడం నిల్వ చేయడం కలిగి ఉండగా, ఉత్పత్తి ప్రక్రియ యొక్క మొత్తం ఉద్గారాల ప్రొఫైల్, ముఖ్యంగా ఫ్యుజిటివ్ మీథేన్ ఉద్గారాలు–ఒక శక్తివంతమైన గ్రీన్హౌస్ వాయువు కార్బన్తో సంబంధం ఉన్న సవాళ్లు ఖర్చుల గురించి ఆందోళనలు తలెత్తాయి. సంగ్రహ నిల్వ సాంకేతికత. నీలి హైడ్రోజన్ చుట్టూ ఉన్న వివాదం శిలాజ ఇంధనాల పాత్ర సాంకేతిక పరిష్కారాలు ద్వారా వాటి వినియోగాన్ని ఎంతవరకు తగ్గించవచ్చని దాని గురించి శక్తి పరివర్తనలో విస్తృతమైన చర్చలు ప్రతిబింబిస్తుంది. వివిధ శక్తి మార్పిడి ప్రక్రియ తో సంబంధం ఉన్న సామర్థ్యం మరియు శక్తి నష్టాలను అర్థం చేసుకోవడం వివిధ శక్తి మార్గాల యొక్క సాధ్యత వ్యయ–ప్రభావాన్ని అంచనా వేయడానికి కీలకం. వేడి చేయడానికి హైడ్రోజన్ మార్గం అనేక మార్పిడి దిశలను కలిగి ఉంటుంది, ఇందులో హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడానికి విద్యుద్విశ్లేషణ, రవాణా బాయిలర్లో దహనం. ఈ దశలో ప్రతి ఒక్కటి శక్తి నష్టాలను కలిగిస్తుంది, ఇది ప్రత్యక్ష విద్యుదీకరణ తో పోలిస్తే తక్కువ మొత్తం సామర్థ్యం మరియు అధిక శక్తి వినియోగానికి దారితీస్తుంది. విద్యుద్విశ్లేషణ యొక్క సామర్థ్యం, హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడానికి నీటి అణువులను విభజించే ప్రక్రియ, సాధారణంగా ఆచరణలో 60% నుండి 73% వరకు ఉంటుంది, అభివృద్ధికి అవకాశం ఉంటుంది.

హైడ్రోజన్ పరిశ్రమ సామర్థ్య లాభాల కోసం సంభావ్యతను గుర్తించినప్పటికీ, ఈ నష్టాలు మొత్తం శక్తి తీవ్రత హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చుకు దోహదం చేస్తాయని గుర్తించడం చాలా అవసరం. దీనికి విరుద్ధంగా, వేడి పంపులు బాహ్య వనరుల నుండి వేడిని సంగ్రహించి, తక్కువ అదనపు శక్తి ఇన్పుట్తో భవనాల్లోకి బదిలీ చేయడం వలన, వేడి పంపులను ఉపయోగించి ప్రత్యక్ష విద్యుదీకరణ అధిక సామర్థ్యాన్ని మరియు తక్కువ శక్తి వినియోగాన్ని సాధించగలదు. శక్తి సామర్థ్యం మరియు ప్రాక్టికాలిటీ రెండింటినీ పరిగణనలోకి తీసుకుంటే, హీట్ పంప్లు వేడి చేయడానికి ఒక ప్రాధాన్య ఎంపికగా ఉద్భవించాయి, ఇది సాంకేతికంగా సాధ్యమయ్యే మరియు ఆర్థికంగా లాభదాయకమైన ప్రస్తుత అవస్థాపన మరియు శక్తి వ్యవస్థల నేపథ్యంలో డీకార్బనైజేషన్కు మార్గాన్ని అందిస్తోంది. వాతావరణ మార్పులు సమర్థవంతంగా పరిష్కరించడానికి మన శక్తి వ్యవస్థలను డీకార్బనైజ్ చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

వాతావరణంలోని గ్రీన్హౌస్ వాయువు సాంద్రతలు పెరుగుతూనే ఉండటం వాతావరణ మార్పుల ప్రభావం మరింత స్పష్టంగా కనిపించడం తో, తాపన రవాణా తో సహా అన్ని రంగాల్లో తక్కువ–కార్బన్ ప్రత్యామ్నాయాలు పరివర్తనను వేగవంతం చేయవలసిన అవసరం స్పష్టంగా ఉంది. వాతావరణ మార్పు, పెరుగుతున్న శిలాజ ఇంధన ఖర్చు ద్వారా ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికి, ఆర్థికంగా లాభదాయకం గా కొలవగలిగేలా ఉంటూనే వేగవంతమైన ప్రత్యక్ష ఉద్గారాల తగ్గింపులను అందించే పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం. తాపన వ్యవస్థలను డీకార్బనైజింగ్



చేయడం నిస్సందేహంగా సవాలుగా ఉంటుంది, అయితే వేగవంతమైన విస్తృతమైన స్వీకరణ కోసం గొప్ప సామర్థ్యాన్ని అందించే పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరం. విద్యుదీకరణ శక్తి సామర్థ్యం వైపు ప్రయత్నాలను వేడి చేయడం దారి మళ్ళించడం కోసం హైడ్రోజన్ పరిమితులు వ్యయాలను గుర్తించడం ద్వారా, నిర్ణయాధికారులు స్థిరమైన స్థితిస్థాపక శక్తి భవిష్యత్తు వైపు పురోగతిని వేగవంతం చేయవచ్చు.

అంతిమంగా, శిలాజ ఇంధనాల నుండి దూరంగా మారడానికి ధైర్యవంతమైన ఆలోచించే నాయకత్వం అవసరం, ఇది స్వార్థ ప్రయోజనాలు ఎదుర్కోవడానికి, సాక్ష్యం–ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తుంది, ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాల యొక్క ఉత్తమ ప్రయోజనాల కోసం నిర్ణయాత్మకంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

● సెన్సెక్స్ 58 పాయింట్లు నష్టపోగా..
● నిఫ్టీ 29 పాయింట్లు లాభపడింది

## గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్గా ముగిశాయి. ఉదయం భారీ లాభాలతో సరికొత్త జీవనకాల గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 75 వేల మార్కును దాటగా.. నిఫ్టీ కూడా 22,750 పాయింట్ల ఎగువకు చేరింది. గరిష్ఠాల వద్ద మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. త్వరలో క్యూ4 ఫలితాలు వెలువడనుండడం, అంతర్జాతీయ విపణిలో చమురు ధరలు పెరగడం వంటి కారణాలతో మదుపరులు అప్రమత్తతకు కారణం. సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 75,124.28 పాయింట్ల రికార్డు గరిష్ఠాల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు లాభాల జోరు కొనసాగింది. తర్వాత క్రమంగా పడుతూ వచ్చింది. ఇంట్రాడేలో 74,603.37 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 58.80 పాయింట్ల నష్టంతో 74,683.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.35 పాయింట్ల లాభంతో 22,695.65 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్సర్వ్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. టైటాన్, రిలయన్స్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 90.67 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు ధర 2379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.








ఎఎస్సిఐ ఆరంభించిన రెస్పాన్సిబుల్

## ఇన్ఫ్లుయెన్సింగ్ ఈ-లెర్నింగ్ కోర్సు

ముంబై : ఎఎస్సిఐ అకాడెమీ, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా శిక్షణా విభాగం 'బాధ్యతగల ఇన్ఫ్లుయెన్సింగ్ కోర్సు' ఇ-లెర్నింగ్ సర్టిఫికేషన్ను ప్రవేశపెట్టింది, కంటెంట్ సృష్టికర్తలు ఎఎస్సిఐ కోడ్ మరియు చట్టానికి అనుగుణంగా ఉండటానికి మరియు ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ పరిశ్రమలో నైతిక ప్రమాణాలు మరియు పారదర్శకతను సమర్థించేలా రూపొందించబడింది. ఇంటరాక్టివ్ 'రెస్పాన్సిబుల్ ఇన్ఫ్లుయెన్సింగ్ ఇ-లెర్నింగ్ కోర్స్' రెండు గంటల వ్యవధిలో ఉంటుంది మరియు అనేక అంశాల శ్రేణిని కవర్ చేస్తూ 21 చిన్న విభాగాలుగా విభజించబడింది. సిఈఓ మరియు సెక్రటరీ జనరల్ మనీషా కపూర్,మాట్లాడుతూ చాలా మంది యువ మరియు కొత్త కంటెంట్ సృష్టికర్తలతో, ఇది ప్రకటనల పరిశ్రమకు ఉత్తేజకరమైన సమయం. ఈ ఉత్తేజకరమైన కమ్యూనికేషన్ ఛానెల్లో వినియోగదారు మరియు బ్రాండ్ విశ్వాసం ఎక్కువగా ఉండటం ముఖ్యం.


ప్రకటనల నియంత్రణలు మరియు కోడ్ల యొక్క కుడి వైపున ఉండేలా ఇన్ఫ్లుయెన్సర్లకు మేము మద్దతు ఇవ్వాలనుకుంటున్నాము, తద్వారా వారు తమను తాము సురక్షితంగా ఉంచుకోగలుగుతారు మరియు సుదీర్ఘమైన మరియు స్థిరమైన వృత్తిని కలిగి ఉంటారు. ఇన్ఫ్లుయెన్సర్లు మరియు కంటెంట్ సృష్టికర్తలపై పెరిగిన పరిశీలనతో, వారు ప్రకటనల చుట్టూ ఉండే నియమాలు మరియు నిబంధనలతో పరిచయాన్ని పెంచుకోవడం చాలా ముఖ్యం. కోర్సు రెగ్యులేటరీ ల్యాండ్స్కేప్ను సులభతరం చేస్తుంది మరియు కోర్సును తీసుకునే ఇన్ఫ్లుయెన్సర్లు వారి ఆమోదాలపై మరింత నమ్మకంగా ఉండవచ్చు. ఈ కోర్సు చేయడం ద్వారా నిజాయితీగా ప్రభావితం చేయడానికి తమ నిబద్ధతను ప్రదర్శించిన క్రియేటర్లను బ్రాండ్లు ఇష్టపడతాయని కూడా మేము ఆశిస్తున్నాము. అని అన్నారు.

## ఫ్లిప్కార్ట్ యాప్లో బస్ బుకింగ్లు





బెంగళూరు: భారతదేశంలో దేశీయంగా అభివృద్ధి చెందిన స్వదేశీ డిజిటల్ కామర్స్ వ్యవస్థ , ఫ్లిప్కార్ట్ తన యాప్లో బస్సు సేవలను ప్రారంభించనున్న ట్లు ప్రకటించింది. బహుళ రాష్ట్ర రవాణా సంస్థలు మరియు ప్రైవేట్ అగ్రిగేటర్ల సహకారంతో, ఫ్లిప్కార్ట్ వినియోగదారులకు 10 లక్షల బస్సు కనెక్షన్ల నుండి కనెక్టివిటీతో భారతదేశం అంతటా 25,000+ రూట్లకు ఎంపిక చేసుకునే అవకాశాన్ని అందించనుంది. ఫ్లిప్కార్ట్ ట్రావెల్ బ్యానర్లో అందుబాటులో ఉన్న విమాన మరియు హోటల్ బుకింగ్ సేవలకు ఇది అదనం. ఫ్లిప్కార్ట్లో బస్ బుకింగ్ సేవ యొక్క ముఖ్య ఫీచర్లు లలో అత్యుత్తమ డీల్స్ ను అందించే అవకాశం , కన్వీనియన్స్ ఫీజులు లేదా హిడెన్ ఛార్జీలు లేవు, రూ. 50 వరకు సూపర్కాయిన్స్ రిడెంప్షన్ అవకాశం మరియు 24/7 వాయిస్ హెల్ప్లైన్ వంటివి వున్నాయి. ప్రారంభోత్సవ ఆఫర్లో భాగంగా, కస్టమర్లు 15 ఏప్రిల్ 2024 వరకు చేసిన ప్రతి బస్సు బుకింగ్పై సూపర్కాయిన్స్పై 5% అదనపు తగ్గింపుతో పాటు ఫ్లాట్ 15% తగ్గింపును పొందవచ్చు. ఈ కొత్త డెవలప్మెంట్పై ఫ్లిప్కార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ వీర్ యాదవ్ మాట్లాడుతూ, ఫ్లిప్కార్ట్ యొక్క విస్తృత శ్రేణి సేవలకు బస్సుల జోడింపు, ప్రయాణంతో సహా అన్ని వినియోగదారుల అవసరాలకు అంతిమ గమ్యస్థానంగా మారాలనే మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. టైర్-2 మరియు టైర్-3 మార్కెట్లలో ఫ్లిప్కార్ట్ యొక్క బలమైన ఉనికితో, కస్టమర్లకు వారి ఇంటర్-సిటీ ప్రయాణ అవసరాలకు అనుకూలమైన మరియు నమ్మదగిన పరిష్కారాన్ని అందించడానికి ఈ చర్య మాకు సహాయపడింది. మా కస్టమర్ల పట్ల పూర్తి నిబద్ధతతో , భవిష్యత్తులో వారి ప్రయాణ అనుభవాలను సులభతరం చేస్తూ, మేము వారికి విలువ ఆధారిత సౌకర్యాలతో సేవను కొనసాగిస్తాము... అని అన్నారు.

## కొత్త ఇంటీరియర్తో హ్యుందాయ్ ఐనిక్ 5



గురుగ్రామ్ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ఫ్లాగ్షిప్ మోడల్ హ్యుందాయ్ ఐనిక్ 5 కోసం ఇంటీరియర్ మరియు ఎక్స్టీరియర్ కలర్ ఆప్షన్లను వెంరంగంపరిచిన ట్లు ప్రకటించింది. ఆల్-ఎలక్ట్రిక్ఎస్యువి ఇప్పుడు టైటాన్ గ్రే మరియు రెండు సహా నాలుగు బాహ్య రంగులలో అందించబడుతుంది. అబ్సిడియన్ నలుపుతో సహా అంతర్గత రంగు ఎంపికలు. ఈ విషయమై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్,సాఓఓ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియాలో, ఎప్పటికప్పుడు వివేకం గల భారతీయ వినియోగదారులకు భవిష్యత్ సాంకేతికత మరియు స్మార్ట్ మొబిలిటీ పరిష్కారాలను అందించడంలో మార్గదర్శకులుగా మేము గర్విస్తున్నాము. ఆల్-ఎలక్ట్రిక్ ఎస్యువిహ్యుందాయ్ ఐనిక్ 5 పరిచయంతో, హ్యుందాయ్ కొత్త బెంచ్మార్క్ను సృష్టించింది మరియు అదే మా విస్తారమైన కస్టమర్ల పోర్ట్ఫోలియో ద్వారా గుర్తించబడింది. . స్థిరమైన, భవిష్యత్తు మరియు అధిక పనితీరు గల ఎస్యువి మెరుగైన రంగుల ఆఫర్లతో, హ్యుందాయ్ ఐనిక్ 5 అన్ని కస్టమర్ అంచనాలను నెరవేరుస్తూ, మెరుగైన రేపటికి దోహదం చేస్తుంది మరియు భారతదేశంలో కొత్త మైలురాళ్లను సెట్ చేస్తుందని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము అని అన్నారు.

## టెక్నాలజీ నయా, భరోసా వహీ! అంటూ బజాజ్ హామీ



హైదరాబాద్ 4: ప్రపంచంలోనే అత్యంత విలువైన ద్విచక్రవాహన మరియు మూడు చక్రాల వాహన కంపెనీ బజాజ్ ఆటో లిమిటెడ్, తమ నూతన కార్గో మరియు ప్యాసింజర్ విద్యుత్ ఆటో శ్రేణిని ఈరోజు హైదరాబాద్లో విడుదల చేసింది. ప్రయాణీకుల ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ ను బజాజ్ ఆర్ఈ ఈ - టెక్ 9.0గా విడుదల చేసింది. బజాజ్ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ శ్రేణిని బజాజ్ ఆర్ డి సెంటర్లో డిజైన్ చేసి అభివృద్ధి చేశారు. వీటిని వాలూజ్లోని కంపెనీ ప్లాంట్లో తయారు చేస్తున్నారు.

## సింగపూర్ టూరిజం బోర్డుతో ఫోన్పే వ్యూహాత్మక భాగస్వామ్యం




సింగపూర్ టూరిజం బోర్డ్తో ఫోన్పే రెండేళ్ల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఏప్రిల్ 3న జరిగిన ఒక కార్యక్రమంలో సింగపూర్ టూరిజం బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెలిస్సా ఓవ్, ఫోన్ పే ఇంటర్నేషనల్ పేమెంట్స్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రితేష్ పాయ్ అధికారికంగా ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ సహకారం భారత్, సింగపూర్ల మధ్య ఇప్పటికే ఉన్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ లింకేజ్పై ఆధారపడి ఉంటుంది, దీని వలన కస్టమర్లు వారి ప్రస్తుత భారతీయ బ్యాంకు ఖాతాల ద్వారా తక్షణమే దేశాంతర లావాదేవీలు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా సింగపూర్ టూరిజం బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెలిస్సా ఓవ్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రముఖ ఫిన్టెక్ సంస్థ అయిన ఫోన్పేతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకోవడం మాకు సంతోషంగా ఉంది.

ఈ భాగస్వామ్యం సింగపూర్ సందర్శకుల అనుభవాన్ని వివేకం, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వినియోగదారుల కోసం మెరుగుపరచడం లో మా అంకితభావాన్ని తెలియ జేస్తుంది. సింగపూర్ అసాధారణమైన ఆఫర్లను డిజిటల్ రంగంలోకి చేర్చడం ద్వారా ప్రయాణీకుల అనుభవం అంతటా పేమెంట్లను క్రమబద్ధీకరించడం, ఆకర్షణలు మరియు రిటైల్, డైనింగ్, నైట్ లైఫ్ వరకు క్యూరేటెడ్ డీల్లను ప్రోత్సహించడం మా లక్ష్యం. ఈ చొరవ ట్రావెల్ రంగంలో ఆవి ష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృతతకు సింగపూర్ టూరిజం బోర్డ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అని అన్నారు. ఫోన్పే ప్రైవేట్ లిమిటెడ్ ఇంటర్నేషనల్ బిజినెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రితేష్ పాయ్ మాట్లాడుతూ సింగపూర్ ప్రత్యేకమైన ఆఫర్లతో కూడిన ఒక డైనమిక్ డెస్టినేషన్. భారతీయ ప్రయాణికులు దీనిని బాగా ఇష్టపడడమే కాక, సంబరాలు చేసుకుంటారు. తో భాగస్వామ్యం వల్ల ఫోన్ పే వినియోగదారులకు లావాదేవీలు సులభతరం చేయబడతాయి, వారు ఇప్పుడు ఈ ద్వీప నగరాన్ని సందర్శించినప్పుడు కోడ్ను స్కాన్ చేయడం ద్వారా వారి ప్రస్తుత బ్యాంక్ ఖాతా నుండి నేరుగా చెల్లించవచ్చు. అని అన్నారు.

## షార్ప్ ఛైర్మన్ ఇండియాగా సుజయ్ కరంపురి



షార్ప్ తన ఇండియా బిజినెస్కు ఛైర్మన్గా సుజయ్ కరంపురిని నియమించినట్లు వెల్లడించింది. ఈ నియామకం మార్చి 1, 2024 నుండి అమలులోకి వచ్చింది. సుజయ్ కరంపురి డిస్ప్లే వ్యాపారానికి నాయకత్వం వహిస్తారు మరియు భారతదేశంలో షార్ప్ బ్రాండ్ ఉనికిని మెరుగుపరుస్తారు. మరీ ముఖ్యంగా షార్ప్ యొక్క అధునాతన ఇంజనీరింగ్ ఉత్పత్తులు, విడి భాగాలు మరియు పరిష్కారాల తయారీ మరియు సాంకేతిక బదిలీలో వ్యూహాత్మక భాగస్వామ్యాలను తీసుకువస్తారు. ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్స్, బ్రాడ్బ్యాండ్ మరియు వైర్లెస్ కమ్యూనికేషన్స్ వంటి వివిధ రంగాలలో వ్యూహాత్మక వ్యాపారం మరియు సాంకేతిక అభివృద్ధిలో విశిష్ట రికార్డును తనతో పాటు తీసుకువస్తూ, కరంపురి దేశంలో తన కార్యకలాపాలను డిస్ప్లేలో విస్తరించడానికి, దాని వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి షార్ప్ యొక్క ప్రయత్నాలను నడిపిస్తారు. తయారీ, సాంకేతికత బదిలీ మరియు స్మార్ట్ఫోన్ విడి భాగాలు, కెమెరా మాడ్యూల్స్, టీవీ ప్యానెల్లు, ఖచ్చితమైన ఇంజనీరింగ్ సొల్యూషన్లు, సెన్సార్లు మరియు సెమీకండక్టర్ల అభివృద్ధిలో వ్యూహాత్మక భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తారు.

ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ డైరెక్టర్, టి-వర్క్స్ సీఈఓ మరియు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంటి పాత్రలతో సహా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విస్తృతమైన నాయకత్వ అనుభవం కలిగిన కరంపురి నియామకం, భారతదేశంలో షార్ప్ కోసం వ్యూహాత్మక సహకారం, ఆవిష్కరణ మరియు అభివృద్ధి యొక్క కొత్త శకానికి నాంది పలికింది. శ్రీ కరంపురి తన కృతజ్ఞతలను తెలియజేస్తూ, షార్ప్ కోసం ఇటువంటి కీలకమైన సమయంలో ఈ కీలక పాత్రను పోషించడం నాకు లభించిన గౌరవంగా భావిస్తున్నాను.

వివిధ రంగాలలో అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలను అందించిన షార్ప్ యొక్క చరిత్రతో, మనం విజయానికి సిద్ధంగా ఉన్నామని నేను విశ్వసిస్తున్నాను. చిత్తశుద్ధి మరియు సృజనాత్మకత అనే షార్ప్ యొక్క ప్రధాన విలువలను మేము అందిస్తాము , ఎలక్ట్రానిక్స్, డిస్ప్లే, సెమీకండక్టర్, ప్రెసిషన్ ఇంజనీరింగ్ డొమైన్లో ప్రపంచ అగ్రగామిగా ఎదగడానికి మరియు విస్తరించడానికి భారతదేశం యొక్క సొంత ఆశయానికి అవి అవసరమైనవని నేను నమ్ముతున్నాను.

మేము దీర్ఘకాలిక సంబంధాలను ఏర్పరచుకోవడానికి భారతదేశంలోని భావసారూప్యత గల భాగస్వాములతో కలిసి పనిచేయడానికి చాలా ఆసక్తిగా ఉన్నాము అని అన్నారు.


## తిరిగి వచ్చిన స్ప్రైట్ జోక్ ఇన్ ఎ బాటిల్




న్యూఢిల్లీ: దేశానికి ఇష్టమైన లెమన్ అండ్ లైమ్ రుచిగల పానీయమైన స్ప్రైట్, తన ప్రారంభ సీజన్ అద్భుతమైన విజయాన్ని అనుసరించి 'జోక్ ఇన్ ఎ బాటిల్'తో తిరిగి వచ్చింది. గత సంవత్సరవు తన ప్రఖ్యాత 'స్కాన్ కరో, జోక్ సునో, ఠాండ్ రఖో!' ప్రచారాన్ని బలోపేతం చేస్తూ, ఈ బ్రాండ్ ఈ సీజన్కు పరి పూర్ణ హీట్ హ్యాక్గా మారనుంది. ఇది ప్రేక్షకులను నవ్వించేలా సరికొత్త హాస్య కంటెంట్ను అందిస్తోంది. నేటి వేగవంతమైన ప్రపంచంలోని సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, చక్కని బ్రాండ్లలో ఒకటైన స్ప్రైట్ హాస్యాన్ని సొంతం చేసుకోవడం మరియు రిఫ్రెష్ ఎస్కేప్ను అందించడం సహజంగా జతగూడాయి. సింపుల్ గా బా టిల్ని స్కాన్ చేయడం ద్వారా యువత 9+ ప్రాంతీయ భాషల్లో పరీక్షలు, కళాశాల, అనుబంధాలు, ఆహారం, మరెన్నో సంబంధిత అంశాలపై జోకులను పొందగలరు. కామెడీ ల్యాండ్స్కేప్లో ఆధిపత్యం చెలాయించడానికి బ్రాండ్ సిద్ధమవుతున్నందున, కంటెంట్ను రూపొం దించడానికి, ప్రచారం కోసం సృజనాత్మక భాగస్వామ్యాలను అన్వేషించడానికి కొమ్యూన్ తో స్ప్రైట్ భాగ స్వామ్యం చేసుకుంది. మరోసారి, స్ప్రైట్ 'జోక్ ఇన్ ఎ బాటిల్' అనేది నవ్వు అసమాన అనుభవాన్ని వాగ్దా నం చేస్తుంది. ప్రచారాన్ని వేగవంతం చేస్తూ, దేశవ్యాప్త, ప్రాంతీయ చొరవ కోసం దేశంలోని అతిపెద్ద ఎంటర్ టైనర్లలో ఒకరైన కపిల్ శర్మతో పాటు బిస్వా, కెన్నీ, మల్లికా దువా, ప్రశస్తి, ఉరూజ్, అనిర్బన్, సాయికిరణ్, వరుణ్ ఠాకూర్, డానిష్ సైత్, సోరభ్ పంత్, మీర్ అఫ్సర్ అలీ, నవీన్ సింగ్, నిరంజన్ మోండల్ వంటి భారత దేశంలోని ప్రముఖ 14 మంది హాస్యనటులతో స్ప్రైట్ జట్టుకట్టింది. ప్రాంతీయ కామెడీ కంటెంట్ను ఆవిష్క రించింది. 9 భాషల్లో రూపొందించిన 500+ జోకులు క్యూఆర్ కోడ్ సాధారణ స్కాన్తో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. అవి వారికి వారి వాట్సాప్ లో కనిపిస్తాయి. కొత్త ప్రచారంపై కోకా-కోలా ఇండియా మరియు సౌత్-వెస్ట్ ఆసియాలోని స్పార్క్లింగ్ ఫ్లేవర్స్ సీనియర్ కేటగిరీ డైరెక్టర్ టిష్ కాండేనో మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన అత్యద్భుతమైన స్పందనను అనుసరించి, బాటిల్ క్యాంపెయిన్లో స్ప్రైట్ జోక్ను తిరిగి తీసుకురావడం పట్ల మేం సంతోషిస్తున్నాం. మా లక్ష్యం మారదు: అది మా బ్రాండ్ నైతికతతో ప్రతిధ్వనించే నిజమైన, సాపేక్షమైన, హాస్యంతో కూడిన కంటెంట్తో మా వినియోగదారుల జీవితాలను నింపడం. ప్రతి ఒక్కరికీ సాటిలేని, సంతోషకరమైన అనుభవాన్ని అందించడానికి స్ప్రైట్ అంకితం చేయబడింది! అని అన్నారు.

అనన్య పాండే - ఆదిత్య రాయ్ కపూర్లతో

## ఫ్యాషన్ ఆన్ అమెజాన్, హర్ పల్ ఫ్యాషనబుల్




బాలీవుడ్ స్టార్స్ అనన్య పాండే, ఆదిత్య రాయ కపూర్ లతో మొదటిసారి తమ కొత్త కాంపైన్, ఫ్యాషన్ ఆన్ అమేజాన్, హర్ పల్ ఫ్యాషనబుల్ విడుదల ప్రకటించిన అమేజాన్ ఫ్యాషన్. దుస్తులు, షూస్, వాచీలు, యాక్సరీస్ మొదలైన వాటి కోసం వన్-స్టాప్ ఆన్ లైన్ వేదికగా ఈ కాంపైన్ అమేజాన్ ను సూచిస్తుంది. దీనిలో ప్రముఖ బ్రాండ్స్ నుండి వేర్ ఇట్ విత్ వంటి ఫీచర్స్ మరియు సులభంగా రిటర్న్లు, వేగంగా డెలివరీ, కన్వీనియెన్స్ ఫీజు లేదు మొదలైన సౌకర్యవంతమైన ఫీచర్స్ తో కస్టమర్స్ కు ఇది వీలు కల్పిస్తుంది.

ఈ కాంపైన్ తో, అమేజాన్ ఫ్యాషన్ ఫ్యాషన్ పట్ల ఆసక్తి కలిగిన వారికి తమ నిబద్ధతను మరోసారి నిర్థారిస్తోంది, ఫ్యాషన్ ను సులభంగా చేయడానికి, ఫ్యాషన్ ను పునః నిర్వచించడానికి మరియు వినియోగదారుల షాపింగ్ అనుభవాన్ని పెంచే లక్ష్యాన్ని కలిగి ఉంది. మీడియా మాంక్స్ రూపొందించిన ఈ కాంపైన్ ఇటీవల టీవీ, అవుడ్ డోర్, డిజిటల్ వీడియో సోషల్ మీడియాలో లైవ్ గా వచ్చింది. స్టైలిష్ దుస్తులను సమీకరించడం మరియు సన్ గ్లాసెస్, వాచీలు, షూస్ మొదలైనటువంటి పూర్తి రూపం కోసం సరైన కలయికలను కనుగొనడం వంటి విషయాలపై కాంపైన్ దృష్టి కేంద్రీకరించింది. రోజూ ధరించే దుస్తులకు యాక్సరీస్ చేర్చి, సమన్వయం చేయడంలో మహిళలు ఎంతో సమస్యను ఎదుర్కొంటారు, మగవారు అవే సమస్యలను ఎదుర్కొంటారు, ముఖ్యంగా బయటికి వెళ్లడానికి లేదా ఆఫీసులకు వెళ్లడానికి ఇంటి నుండి బయటకు వెళ్లడానికి ఎంతో సమస్య ఎదుర్కొంటారు.

మొదటి ఆడ్ ఫిల్మ్ లో, అనన్య పాండే, ఆదిత్య రాయ్ కపూర్ లు బయటకు వెళ్లడానికి సిద్ధమవుతారు కానీ అనన్య అతను కేవలం సగం మాత్రమే తయారయ్యాడని అతనికి వాచీలు, లోఫర్స్ వంటి యాక్సరీస్ ను వేర్ ఇట్ విత్ ఫీచర్స్ తో కనుగొనేలా సహాయపడింది మరియు అతని పూర్తి రూపం ఫ్యాషన్ బుల్ గా కనిపించేలా చేసింది. రెండు ఫిల్మ్, అమేజాన్ ఫ్యాషన్ యొక్క సకాలంలో డెలివరీ, సులభంగా వాపసు చేయడం మరియు కన్వీనియెన్స్ ఫీజు లేకపోవడం మరియు విస్తృతమైన ఎంపిక వంటి వాటిని సూచించాయి మరియు హర్ పల్ ఫ్యాషనబుల్ గా కనిపించడంలో ఆమెకు పూర్తి శ్రమ లేకుండా చేసింది.



హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు భద్రతనిచ్చే

## బ్లూ క్లౌడ్కు సీఐఎస్ఎఫ్ సన్మానం

హైదరాబాద్ ఎయిర్ పోర్టు భద్రతనిచ్చే బ్లూ క్లౌడ్ కు సీఐఎస్ఎఫ్ సన్మానం హైదరాబాద్ : హైదరాబాద్లోని రాజీ వ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యాధునిక ఫైర్ వాల్లు, భద్రతా పరికరాలను అభివృద్ధి చేసినందుకు గుర్తింపుగా బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ) డి.శ్యామల సన్మానించారు. దేశానికి అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలకు మద్దతు ఇచ్చేందుకు సైబర్ సెక్యూరిటీ, భద్రతా సాంకేతిక పరిజ్ఞానంలో తాజా ఆవిష్కరణలతో తగినంత మద్దతు ఇవ్వడానికి ఈ భాగస్వామ్యం మా నిబద్ధతను చాటిచెబుతుంది. బ్లూ క్లౌడ్ పరికరాలన్నీ విమానాశ్రయంలోని డిజిటల్ రక్షణలను మరింత బలోపేతం చేయడానికే రూపొందించారు. కొన్ని లక్షల మంది ప్రయాణికులు, సిబ్బంది భద్రతను ఇవి నిర్ధారిస్తాయి. ఈ సందర్భంగా బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జానకి యార్లగడ్డ మాట్లాడుతూ, సీఐఎస్ఎఫ్ లాంటి ప్రఖ్యాత సంస్థ నుంచి గుర్తింపు పొందడాన్ని మేం ఎంతో గౌరవంగా భావిస్తున్నాము. పూర్తిస్థాయి నిబద్ధతతో ఉన్న మా బృందం కష్టపడి పనిచేయడానికి, సీఐఎస్ఎఫ్ మామీద ఉంచిన నమ్మకానికి ఈ భాగస్వామ్యం ఒక నిదర్శనం. మేమిద్దరం కలిసి ఎయిర్పోర్టు భద్రతలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నాం అని చెప్పారు.

## కేనన్ నార్త్ స్టార్ని పరిచయం చేసిన కేనన్




అత్యుత్తమ సాంకేతిక సంస్థలు మరియు పరిశ్రమలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఎండ్ టు ఎండ్ అడ్వైజరీ, ఎక్విప్మెంట్ మరియు అనుబంధ సేవలతో కూడిన వినూత్న వన్ స్టాప్ సొల్యూషన్ ప్లాట్ఫారమ్ అయిన 'కెనాన్ నార్త్స్టార్'ని ప్రారంభించడం ద్వారా కేనన్ ఇండియాఇమేజింగ్ పరిశ్రమలో ఒక పెద్ద ముందడుగు వేసింది. నిపుణులు, పూర్తి స్టూడియో కార్యకలాపాలను సెటప్ చేయడంలో కస్టమర్లను ప్రారంభించడానికి. ప్రొడక్షన్ స్టూడియోలు, బ్రాడ్కాస్టింగ్, ఓటిటి, పాడ్కాస్టింగ్ స్టూడియోలు, విద్యా సంస్థలు, వర్చువల్ వంటి విభిన్న రంగాల్లో పెరుగుతున్న డిమాండ్ను పరిష్కరించడానికి వన్-స్టాప్ సొల్యూషన్గా మారడం ద్వారా ఔత్సాహిక స్టూడియో యజమానులకు దిశానిర్దేశం చేయడంలో 'నార్త్స్టార్' తన పేరు నుండి ఉద్భవించింది. ఉత్పత్తి పరిసరాలు, యూట్యూబ్ ఛానెల్లు, విఆర్ షూట్లు మరియు సిజిఐ షూట్లు. కంటెంట్ క్రియేషన్, పోస్ట్-ప్రొడక్షన్ సొల్యూషన్స్, లైట్ ఆడియో సొల్యూషన్, కలర్ గ్రేడింగ్, స్టోరేజ్ సొల్యూషన్ మరియు మరిన్నింటిలో విస్తరించి, ప్రాజెక్ట్ వర్క్ఫ్లో ఎండ్-టు-ఎండ్ ఇమేజింగ్ వర్క్ఫ్లో అవసరాలను తీర్చడం ద్వారా ఈ సేవలన్నింటినీ ఒకే హోలిస్టిక్ ప్లాట్ఫారమ్ క్రింద ఏకీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్లాట్ఫారమ్ భాగస్వాములు, ప్యానెల్ నిపుణులు మరియు ప్రముఖ పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో కెనాన్ మేనేజ్మెంట్తో పాటు కెనాన్ ఇండియా ప్రెసిడెంట్ సిఇఒ మిస్టర్ మనాబు యమజాకి నేతృత్వంలో ముంబైలో జరిగిన గ్రాండ్ వేడుకగా ప్రారంభించబడింది. కేనన్ నార్త్స్టార్ సేవ రెండు శ్రేణులుగా నిర్మితమైంది, ముందుగా, సలహా పొర, సినిమాటోగ్రఫీ, పోస్ట్-ప్రొడక్షన్, డేటా స్టోరేజ్ మరియు మరిన్నింటిలో పరిశ్రమ ప్రముఖులను కలిగి ఉన్న గౌరవనీయమైన ప్యానెల్ల నైపుణ్యం ఆధారంగా, సెటప్, పరికరాల ఎంపిక, మరియు అమూల్యమైన అంతర్దృష్టులు మరియు మార్గదర్శకాలను అందిస్తోంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ వ్యూహాలు. కొన్ని కీలక ప్యానెల్లిస్ట్లలో కవితా బహ్ల (సినిమాటోగ్రాఫర్/ డాక్యుమెంటరీ), నందన్ సక్సేనా (సినిమాటోగ్రాఫర్/ డాక్యుమెంటరీ), సపన్ నరుల (గ్రా/ విజువల్ ఎఫెక్ట్స్ మరియు పోస్ట్-ప్రొడక్షన్), నీల్ సద్వెల్కర్ (డేటా స్టోరేజ్/ పోస్ట్-ప్రొడక్షన్), విజయ్ బేడీ అజయ్ బేడి (వైల్డ్ లైఫ్ ఫిల్మ్ మేకర్/ డాక్యుమెంటరీ), సిమ్రాన్ గిల్ (సినిమాటోగ్రాఫర్/డాక్యుమెంటరీ), గౌతమ్ శంకర్ (పోస్ట్ ప్రొడక్షన్/డేటా స్టోరేజ్), మరియు రతన్ సిల్ శర్మ (ఫోటోగ్రఫీ డైరెక్టర్ కలరిస్ట్). అకు అందిస్తుంది.

## మరాఠీ ఐకాన్ జయవంత్ దాల్వీకి గుర్తింపు



జీ టీవీ యొక్క 'ఫిర్ సుబహ్ హోగీ'లో ఆమె తొలిసారిగా నటించినప్పటి నుండి, గుల్కీ జోషి ఒక వైవిధ్యమైన నటిగా స్థిరపడ్డారు. 'మేడమ్ సర్' వంటి టెలివిజన్ హిట్స్ అయినా, 'భౌకాల్' వంటి వెబ్ షోలు అయినా లేదా ఆమె వరుస థియేటర్ ప్రొడక్షన్స్ అయినా ప్రేక్షకులను మెప్పించడంలో ఆమె ఎప్పుడూ విఫలం కాలేదు. జీ థియేటర్ యొక్క టెలిప్లే 'కాలచక్ర'లో, ఆమె తన అత్తమామలపై పగబట్టి, వారితో అసభ్యంగా ప్రవర్తించే కోడలిగా నటించింది. ప్రఖ్యాత మరాఠీ నాటక రచయిత జయవంత్ దాల్వీ రచించిన 'కాలచక్ర' జీవిత చక్రం మరియు వృద్ధాప్య ఇబ్బందులను ఆకట్టుకునే రీతిలో చూపుతుంది. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణా ప్రేక్షకుల కోసం ఈ క్లాసిక్ నాటకం ఇప్పుడు కన్నడ మరియు తెలుగులోకి అనువదించబడింది. ఈ సందర్భంగా గుల్కీ మాట్లాడుతూ దక్షిణాది ప్రేక్షకులు ఇప్పుడు మరాఠీ దిగ్గజం జయవంత్ దాల్వీ యొక్క ప్రతిభను గుర్తిస్తారని నేను ఆశిస్తున్నాను. 'కాలచక్ర'లోని సూక్ష్మ అంశాలు ప్రతి చోటా ప్రేక్షకులతో ప్రతిధ్వనిస్తాయి , ఎందుకంటే ఈ కథ లేవనెత్తిన సమస్యలు సార్వత్రికమైనవి. తరాల వైరుధ్యాలు ప్రతిచోటా ఒకేలా ఉంటాయి మరియు వాటిని మనం చూసే విధానం కూడా ఒకేలా ఉంటుంది అని అన్నారు.

## యమహా నుంచి మూడు ఐకానిక్ మోడల్స్



ఇండియా యమహా మోటార్ , 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారానికి అనుగుణంగా, ఎంటి-15 వి2, ఫ్యాసినో మరియురే జెడ్ఆర్ పోర్ట్ఫోలియోలకు ఆసక్తికరమైన అప్డేట్లను పరిచయం చేసింది. ఈ మెరుగుదలలు లైనప్ను లక్ష్యంగా పెట్టుకున్నాయి భారతదేశం అంతటా కస్టమర్లను, ముఖ్యంగా డైనమిక్ యువ తరాన్ని ఆకర్షించేలా రూపొందించబడ్డాయి. ఎంటి-1 అభిమానులకు అందుబాటులో ఉన్న ఎంపికల పాలెట్ను మెరుగుపరిచే అద్భుతమైన సైబర్ గ్రీన్ కలర్ ఎంపికను కంపెనీ ఆవిష్కరించింది. అదనంగా, ఔత్సాహికులు పియాన్స్టోమ్ కలర్ స్కీమ్లో అద్భుతమైన గ్రాఫికల్ మెరుగుదలలను కూడా చూడవచ్చు.

# వీవీ ప్యాట్ స్లిప్స్ లెక్కింపు పిటిషన్‌పై 16న సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ స్లిప్లతో పోలైన ఓట్లను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను ఏప్రిల్ 16న విచారిస్తామని సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. వీవీ ప్యాట్‌అనేది ఒక స్వతంత్ర ఓటు ధ్రువీకరణ వ్యవస్థ, ఇది ఓటరు తన ఓటు సరిగ్గా వేశాడో లేదో చూసేందుకు వీలు కల్పిస్తుంది. ఇది ఓటరు చూడగలిగే పేపర్ స్లిప్పు రూపొందిస్తుంది. ఓట్ల లెక్కింపులో ఏదైన వివాదం వచ్చినప్పుడు ఈ స్లిప్పులను లెక్కిస్తారు. ఈ స్లిప్పులను సీల్డ్ కవర్లో ఉంచుతారు. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను వచ్చే మంగళవారం(ఏప్రిల్ 16) విచారిస్తామని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లకు (ఈవీఎం) సంబంధించిన పిటిషన్లను విచారణకు స్వీకరించలేదని వచ్చే మంగళవారం పరిశీలిస్తామని తెలిపింది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అత్యవసర విచారణను కోరిన తరువాత, ఇతర విషయాలతో పాటు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్ను వచ్చే వారం విచారిస్తామని ఏప్రిల్ 3 న సుప్రీంకోర్టు తెలిపింది. యాదృచ్ఛికంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎంపిక చేసిన ఒక అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఐదు ఈవీఎంలకు సంబంధించిన స్లిప్పులను లెక్కించే ప్రస్తుత పద్ధతికి విరుద్ధంగా, ఎన్నికల్లో వీవీప్యాట్ స్లిప్పులను పూర్తిగా లెక్కించాలని కోరుతూ సామాజిక కార్యకర్త అరుణ్ కుమార్ అగర్వాల్ చేసిన పిటిషన్పై ఏప్రిల్ 1న సుప్రీంకోర్టు ఎన్నికల సంఘం, కేంద్రం నుంచి ప్రతిస్పందనలను కోరింది. కాగా తమ ఓటు నమోదయ్యిందని వివిపేట్ల ద్వారా ధృవీకరించేలా చూసేందుకు పోల్ ప్యానెల్, కేంద్రానికి కోర్టు ఆదేశాలు జారీ చేయాలని ఏడిఆర్కోరింది.

## మన దేశం బలంగా ఉంటేనే..

# ప్రపంచం మాట వింటుంది



● భారత్ గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పాలి ● మన దేశం తలచుకుంటే.. ఎలాంటి క్లిష్ట సమస్యనైనా పరిష్కరించగలం ● ప్రపంచానికే ఔషధ సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగాం

● పిలిభిత్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

లఖ్నవూ: ఎంతటి క్లిష్ట సమస్యనైనా పరిష్కరించగల శక్తి తనకుందంటూ భారత్ ప్రపంచానికి నిరూపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదే లోని పీలీభీత్లో భాజపా మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రసంగించిన ఆయన.. భారత్ గొప్పతనాన్ని మరోసారి చాటి చెప్పారు.

ప్రస్తుతం ప్రపంచమంతా అనేక కష్టాలను ఎదుర్కొంటోంది. సమస్య ఎంత క్లిష్టమైనా సరే.. భారత్ తలచుకుంటే కచ్చితంగా పరిష్కరించగలదు. ప్రతీఒక్కరి ఓటు బలంతోనే అది సాధ్యమవుతుంది. భారత్ స్ఫూర్తి, శక్తితో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు మనమంతా కృషి చేస్తున్నాం. అనుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదని భారత్ ప్రపంచానికి నిరూపిస్తోంది. దేశం బలంగా ఉన్నప్పుడే ప్రపంచం దాని మాట వింటుంది అని మోదీ పేర్కొన్నారు.

కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ ప్రపంచ దేశాల నుంచి ఎన్నోసార్లు సాయం కోరిందని విమర్శించారు. కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రపంచానికే ఔషధ సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందని సగర్వంగా చాటి చెప్పారు. మన దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా అవతరించినప్పుడు మీరు గర్వించారా లేదా? చంద్రయాన్ ద్వారా చంద్రునిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినప్పుడు గర్వించారా లేదా? జీ20 శిఖరాగ్ర సదస్సుకు సమర్థవంతంగా బాధ్యత వహించిన భారత్ తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తాయి అని వ్యాఖ్యానించారు.

యూపీ మాజీ సీఎంపై మోదీ ప్రశంసలు..

భాజపా సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్యాణ్సింగ్పై ప్రధాని ప్రశంసలు కురిపించారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో సీఎంగా ఉన్న ఆయన రామమందిర నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. దేశంలోని ప్రతీ కుటుంబం అయోధ్య మందిరాన్ని నిర్మించేందుకు సహకరించిందని.. కానీ, ఇండియా కూటమి మాత్రం వ్యతిరేకిస్తూనే ఉందని విమర్శించారు.

# సీఎం కేజ్రీవాల్ పాత్రపై ఆధారాలు ఉన్నాయి

● అరెస్టును సమర్థించిన హైకోర్టు

● పిటిషన్‌ను కొట్టేసిన ఉన్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ పాలసీకి (సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్ట్ చేయడాన్ని, ట్రయల్ కోర్టులో కస్టడీని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం చేసేందుకే సరిగ్గా సమయం చూసుకుని ఈడీ తనను అరెస్ట్ చేసిందన్న వాదనను కోర్టు తోసివుచ్చింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ కు సంబంధించి కేజ్రీవాల్ అరెస్టుకు తగిన ఆధారాలు ఉన్నాయని.. ఆయన అరెస్టును సమర్థించింది.

ఈ సందర్భంగా కోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సీఎంకు ఓ న్యాయం, సామాన్యులకో ఓ న్యాయం అనేది ఉండదు. సీఎం అయినంత మాత్రాన ప్రత్యేక హక్కులు ఏమీ ఉండవు. నిందితుడి వీలుని బట్టి విచారణ జరపడం సాధ్యం కాదు. విచారణ ఎలా సాగాలో నిందితుడు చెప్పాల్సిన అవసరం లేదు.' అని పేర్కొంది. లిక్కర్ కేసులో అరెస్టై జైలులో ఉన్న సీఎం కేజ్రీవాల్ తనను ఈడీ అరెస్ట్ చేయడం అక్రమమని గత వారం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై, కేజ్రీవాల్ తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించగా.. ఈడీ తరఫున అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ రాజు వాదించారు. ఇరుపక్షాల వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది.

కాగా, లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం కొన్ని రోజుల పాటు ఆయన్ను ఈడీ అధికారులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత కోర్టు ఆయనకు ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తన అరెస్టుపై సవాల్ చేస్తూ కేజ్రీవాల్ వేసిన పిటిషన్ పై ఇటీవల విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తాజాగా ఆ పిటిషన్ కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది.

# బిసిల అణిచివేత ఎన్నాళ్లు?



● 76 సంవత్సరాలకు కూడా వాటా ఇవ్వరా? ● బీసీలు చదువుకునే స్కీములు కూడా పెట్టరా?

● ప్రధానమంత్రిని ప్రశ్నించిన బీసీ సంఘాలు ● ఈ దేశంలో బీసీలుగా పుట్టడమే నేరమా?

● బీసీల డిమాండ్లపై ప్రధానిమంత్రికి లేఖ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి వర్గానికి చెందినవారు అయినా బీసీల డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో ఏ ప్రధానమంత్రి లేదా ఏ పార్టీ బీసీలకు ఏమి చేయలేరని పేర్కొంటూ ప్రధానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య లేఖ రాశారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు వచ్చిన పార్టీలు బి.సి ప్రధానిని చేయలేరు. మేము ఎలా చేస్తాము అంటూ తప్పించుకుంటారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేకత మార్చుకోవాలని ఆర్. కృష్ణయ్య లేఖలో హెచ్చరించారు. బీసీలకు ఏ రంగంలో కూడా ప్రజాస్వామిక విద్యా, ఉద్యోగ, ఆర్థిక వాటా ఇవ్వలేదన్నారు. అలాగే రాజకీయ, పారిశ్రామిక జనాభా ప్రకారం వాటా ఇవ్వడం లేదు. 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం చేశారు. ఇప్పటికీ కూడా న్యాయం చేయాలని ఆలోచించడం లేదు. అణిచివేత, దోపిడీ, పీడన, వివక్ష, అన్యాయం, బానిసత్వకు వ్యతిరేకంగా మానవ జాతీ తిరుగుబాట్లు జరుగుతున్న చరిత్రను మనం చూస్తున్నాం. భారతదేశంలో అనేక సెంటిమెంట్లతో ఇంకా ప్రజలను తప్పుదారి పట్టించడం, మభ్య పెడుతామనే ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని దృఢ నిర్ణయం చేయడానికి జాతీయ పార్టీలు ముందుకు రావాలని ముఖ్యంగా బీజేపీ పార్టీ రావాలని ఆర్ కృష్ణయ్య లేఖలో కోరారు. కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికలలో తమ కూటమి అధికారంలోకి వస్తే జనగణనలో కులగణనను చేస్తామని, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని ఎలక్షన్ మేనిఫెస్టోలో, అలాగే బీహార్లో ్రా ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్ లో పార్టీ, ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్సిపి పార్టీలలో, తమిళనాడు ్రా పార్టీ బి.సి.ల అభివృద్ధికి హామీల్లో ఇచ్చారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీల గురించి పల్లెత్తూ మాట మాట్లాడలేదు. బీసీ పదం ఉచ్చరించడం లేదు. ఇప్పటికైనా బి.సి.ల వ్యతిరేక పందా మార్చి బీసీ.ల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ విధానాలు ప్రకటించి అభివృద్ధి చర్యలు తీసుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని కృష్ణయ్య ప్రధాన మంత్రికి లేఖలో పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెడతామని, బీసీలు చదువుకోవడానికి తెలుగు రాష్ట్రంలో ఉన్న మాదిరిగా ఫీజు రియంబర్స్ మెంట్, గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళు, బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని, అలాగే కులవృత్తులు కోల్పోయిన వృత్తి కులాల వారికి ప్రత్యేక ఉపాధి కల్పించడానికి ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయలు సబ్సిడీ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని కోరారు.

## చేవెళ్లలో బిజెపి విజయం ఖాయం

ధీమా వ్యక్తం చేసిన బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాను విజయం సాధించడం ఖాయమని చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తుల్జా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనంతరం పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ టాప్ జీపుపై శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ అభ్యర్థి ఎం రవి కమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి లతోపాటు పలువురు నాయకులు నిలబడి ప్రజానీకానికి అభివాదం తెలియజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముచ్చటగా మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కావడం ఖాయం అని ఆయన తెలిపారు. భారత స్వతంత్రం వచ్చినప్పటి నుంచి కూడా దేశంలో ఏ ప్రధానమంత్రి చేపట్టని ప్రయోగాత్మక కార్యక్రమాలు చేపట్టి దేశ ప్రజలకు ఎనలేని సేవలు అదించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి తనను ఎంపీగా గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు.

# ప్రపంచంలోనే గొప్ప నాయకుడు మోడీ

● దేశం కోసం ధర్మం కోసం బిజెపి

● మూడోసారి ప్రధాని కావడం ఖాయం

● కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర అభివృద్ధి

● నిస్వార్థం, నిజాయితీకి నిరుపమానం మోడీ ప్రభుత్వ లక్ష్యం ● మల్కాజ్ గిరిలో బిజెపిని గెలిపించండి ● ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ రోడ్ షో నిర్వహించారు. తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నా, 22 సంవత్సరాలుగా రాజకీయంగా మీకందరికీ దగ్గరగా ఉన్నాను. హెల్త్ మినిస్టర్గా ఉన్న కాలంలో కరోనా విలయతాండవం చేస్తోంది. ఈ మహేంద్ర హిల్స్ ప్రాంతానికి ఆనాడు నేను వచ్చాను. నాకు ఈ విషయం చాలా గుర్తు. ఎందుకంటే ఇక్కడ మొట్టమొదటి కరోనా పేషెంట్ దుబాయ్ నుండి బెంగళూరుకి, అక్కడ నుండి ఈ మహేంద్ర హిల్స్కి వచ్చాను. అతని వద్దకు వెళ్లడానికి అందరూ భయపడి తలుపులు వేసుకున్నారు. కానీ ఆరోగ్య మంత్రిగా నా బాధ్యత విస్మరించకుండా నేను ఆయన వద్దకు వెళ్లి ఆసుపత్రిలో చేర్పించి అతి దగ్గరగా పర్యవేక్షించాను. అప్పట్లో కరోనా పేషంట్ వద్దకు వెళ్లిన మొదటి మంత్రిని నేనే కావచ్చునని ఉన్నారు. అప్పట్లో ప్రజలు అనుభవించిన వేదనను ప్రత్యక్షంగా చూసాను. మనం సాధారణంగా రాష్ట్రప్రభుత్వమే అంతా చేస్తోందనుకుంటాం. కానీ కేంద్రప్రభుత్వం తెలంగాణలో 2 లక్షల ఇళ్లను శాంక్షన్ చేసింది. కానీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. మొదటి వంద ఇళ్లను కట్టించి, ప్రజలను బస్సులో తీసుకుపోయి ప్రచారం చేసుకున్నారు. పేరు గొప్పగా డబుల్ బెడ్రూమ్లు కట్టించినట్లు చెప్పుకున్నారు. మొదటి ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టులపై దృష్టి పెట్టానని అందుకే ఇళ్లు కట్టలేకపోయానని చెప్పుకున్నాడు. కానీ కేంద్రప్రభుత్వం నాలుగు కోట్ల ఇళ్లను కట్టించింది. అప్పట్లో కేంద్రప్రభుత్వం తెలంగాణాకు ఎంత సపోర్టు చేసిందో మంత్రిగా ఉన్న నాకు తెలుసు. దేశంలో 80 కోట్ల మందికి కరోనా సమయంలో నుండి పేదలకు మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నారు. అప్పటి నుండి మనకు స్వతంత్ర్యం వచ్చాక కూడా కాంగ్రెస్ పాలకులు గుడి కట్టే ధైర్యం చేయలేకపోయారు. కానీ ప్రధాని మోదీ ఎన్నళ్లుగానో హిందువుల కలగా మిగిలిన అయోధ్యరామాలయాన్ని ప్రపంచ స్థాయిలో గొప్పగా కట్టించి ప్రారంభించారు. గతంలో టెక్నాలజీ కోసం జపాన్, చైనా దేశాలపై ఆధారపడే భారత్ నేడు మేకిన్ ఇండియా నినాదంతో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచంలోనే రెండవస్థానానికి ఎదిగిందంటే అది ప్రధాని మోదీ చలవే. గతంలో ప్రజల ప్రాణాలకు రక్షణే లేదు. ఎప్పుడు ఏ బాంబు పేలుతుందో ఎక్కడికి వెళ్తే ఏం జరుగుతుందో , బయటకు వెళ్తే ఇంటికి తిరిగొస్తామో, లేదో నని బిక్కుబిక్కుమంటూ జీవించేవారు. ఎప్పుడూ జనంతో కిటకిటలాడే లుంబినీ పార్కు, గోకులు ఛాట్, దిల్సుఖ్నగర్ వంటి ప్రాంతాలలో బాంబులు వేసి, అమాయకుల ప్రాణాలను బలితీసుకున్నారు. ప్రధాని మోదీ పాలనలో నేడు తెలంగాణ ప్రశాంతంగా నిద్రపోతోంది. గతంలో జమ్ముకాశ్మీర్ మరో పాకిస్తాన్లా ఉండేది. అక్కడ జాతీయ జెండాను ఎగరవేయాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవలసిందే. కానీ నేడు మన కాశ్మీర్ కూడా మనదేశంలో అంతర్భాగమేనంటూ ఒకే దేశం ఒకే చట్టం తెచ్చి అక్కడ ప్రశాంతతను నెలకొల్పారు.

# బీజేపీ లెక్క తప్పడం ఖాయం

● బీజేపీ 400 సీట్లు గెలుస్తుందా? బిజెపికి ఆ సత్తా ఉందా?

● కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్



న్యూఢిల్లీ: లోక్సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలుస్తుందా? ఇంతకీ కమలం పార్టీకి ఆ సత్తా ఉందా? కేవలం ఎన్నికల్లో ప్రత్యర్థులను భయపెట్టడానికే ఆ నినాదం ఇచ్చిందా? అసలు సౌత్లో బీజేపీ ఉనికే లేదు. అలాంటప్పుడు అన్ని సీట్లు ఎలా వస్తాయన్నది కాంగ్రెస్ ప్రశ్న. దీనికి కౌంటర్ ఇవ్వడం మొదలుపెట్టింది కాంగ్రెస్. లెక్కలతో సహా విడమరిచి చెప్పారు కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్రమేష్. ప్రస్తుతం బీజేపీ నినాదం ఒక్కటే. నాలుగు వందల సీట్లు గెలవడమే లక్ష్యం. ఏ ప్రాంతంలో సభలు పెట్టినా ప్రధాని నరేంద్రమోడీ మొదటగా చెప్పే మాటే ఇది. బీజేపీ స్లోగన్పై కాంగ్రెస్ ఎదురుదాడి మొదలుపెట్టింది. ముఖ్యంగా రాహుల్గాంధీ ఓ అడుగు ముందుకేసి కేవలం ఈవీఎంల వల్ల మాత్రమే బీజేపీ నాలుగు వందల సీట్లు సాధ్యమన్నారు. అంత కచ్చితంగా చెబుతున్నారంటే కారణం అదేనని అన్నారు కూడా. ఇప్పుడు కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ వంతైంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్లోగన్ చిట్టాను బయటపెట్టారు. బీజేపీ సీట్ల నినాదం ఎప్పుడిచ్చినా ఆ పార్టీ అమాంతంగా సీట్లు తగ్గిన సందర్భాలు న్నాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో గుజరాత్ మొదలు ఢిల్లీ, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, తమిళనాడు ఇలా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో కమలనాధులు ఇచ్చిన నినాదాలను బయటపెట్టారు. ఈ లెక్కన లోక్సభ ఎన్నికల్లో వారి లెక్క తప్పడం ఖాయమని కుండబద్దలు కొట్టేశారు. జైరామ్ లెక్కలు చూస్తుంటే నిజమేనన్న భావన చాలా పార్టీల్లో కూడా వ్యక్తమవుతోంది.

## రాజు రతన్ మృతి పట్ల ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::రాజీవ్ రతన్ అకాల మరణం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్, సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ అకాల మరణం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆయన ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విచారణ చేపట్టి నివేదిక ఇచ్చారు.

సుదీర్ఘ కాలంగా రాష్ట్రంలో పోలీసు విభాగానికి విశిష్ట సేవలు అందించారు . రాజీవ్ రతన్ మృతి పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మంగళవారం కుటుంబ సమేతంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లోకి అడుగుపెట్టారు. మంత్రి కొండా సురేఖ, మురళీ దంపతులు, వారి కూతురు సుస్మిత పటేల్ (చిట్టక్క), అల్లుడు అభిలాష్, మనవరాలు శ్రేష్ఠ పటేల్, మనవడు శ్రీయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ సమేతంగా గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి సురేఖ స్వహస్తాలతో దేవుడి ప్రతిమలను అలంకరించి, గడపను పూజించారు. ఈ కార్యక్రమం అనంతరం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి కొండా సురేఖ, మురళీ దంపతులు తమ మనవడు శ్రీయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ తో ముచ్చటిస్తూ, ఆడుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఎప్పటిలాగే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు పునరుద్ఘాటించారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

● రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ హెచ్చరిక

● సజావుగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని విన్నపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు సరిగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎవరైనా ప్రచార ర్యాలీలకు పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 13 ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని చెప్పారు. ఏప్రిల్ 15 వరకు ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే ప్రజల సహకారం కూడా ఉండాలన్నారు. స్వేచ్ఛాయుత, పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిఘా పెంచినట్లు తెలిపారు. ఇప్పటికే ఎలాంటి పత్రాలు లేని, అనుమతులు లేకుండా తరలిస్తున్న వంద కోట్ల సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి నేటి వరకు హైదరాబాద్ లో రూ.12, 87,21, 620 నగదు పట్టుకొని సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. రూ. కోటి 86 లక్షల విలువ చేసే వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 19,798 లీటర్ల మద్యాన్ని పట్టుకొని146 మంది పై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. గడిచిన 24 గంటల వ్యవధిలో ఇతర పోలీస్ అథరిటీ /ఐటి శాఖ ఆధ్వర్యంలో 17 లక్షల 50 వెలు నగదు, 90, 523 రూపాయల విలువ గల ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే 3,105 లీటర్ల అక్రమ మద్యం పాటుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. ఎన్నికలకు సంభందించిన నగదు, ఇతర వస్తువుల పై 5 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించినట్లు చెప్పారు. నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. 29 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేశారాని చెప్పారు.

# ప్రజలందరూ సుఖ సంతోషంగా మెలగాలి

● ఆనందాల ఉషోదయం సిద్ధించాలి

● భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిట్టు శ్రీశైలం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక బీరప్ప స్వామి కామరతి దేవాలయం దర్శించుకొని, బీరప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరి కోరికలు తీరాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో చీకట్లు తొలిగి ఆనందాల ఉషోదయం కావాలని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం ప్రార్థించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాచకొండ మైలారం తమ స్వగ్రామం దండుమైలారం లోని శ్రీ శ్రీ శ్రీ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక బీరప్ప స్వామి కామరతి దేవాలయం వద్ద ఉగాది పుష్కరాలలో బాగంగా బీరప్ప స్వామి కామరతి వారికి పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్దకుర్మ, మాజీ సర్పంచ్, శ్రీ నిట్టు నర్సింహ, సెల్విఓజి మంగ శ్రీశైలం, పెద్ద గొల్ల ముద్దం యాదయ్య యాదవ్ కురుమ సంగం అధ్యక్షుడు నిట్టు మల్లేష్, ఉపాధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పంచాంగ కార్యక్రమం గ్రామ పంతులు బహుగుణ రాఘవేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు మంగ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంగ ఐలేష్ కురుమ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టు గాలయ్య, గ్రామపంచాయతీ మాజీ సభ్యులు నిట్టు బీరప్ప, చిట్టె శ్రీశైలం, నిట్టు శ్రీశైలం(పెద్ద),బీర్ల శివయ్య, మల్లా శ్రీను, నిట్టు మినయ్య, రావుల జంగయ్య,పట్నం శ్రీశైలం, మంగ శ్రీను,సుబ్బురు బాలయ్య, సుబ్బురు వెంకటేష్, బీర్ల బాలప్ప, కురుమ గొల్ల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టీడీపీలో చేరిన బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుధాకర్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు**

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్, 35వ డివిజన్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 29వ డివిజన్ కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు, దుర్గాలమ్మ దేవస్థానం ధర్మకర్త బత్తి మంగరాజు, గరుడ సత్రం ధర్మకర్త చరకం మణమ్మ, కంటిపిల్లి వరలక్ష్మి, 35వ డివిజన్ వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్, వర్తక సంఘం జిల్లా సభ్యులు రామిరెడ్డి, నిమ్మ శ్రీనివాస్, ముక్కు శ్రీనివాస్, తదితరులు చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





## ఐదేళ్ల పాలనలో బాగుపడింది

# జగన్ ఒక్కడే

- 1500 బస్సులు..రూ.15 కోట్ల ఖర్చు...ఇదీ జగన్ సభల తీరు
- 2 ఏళ్ల టీడీపీ ఏనాడూ ఆస్తులు పోగేసుకోలేదు
- ప్యాలెస్‌లు, బంగ్లాలు కట్టుకోలేదు
- రాష్ట్రం కోసం పోరాడుతున్న టీడీపీకి విరాళాలిచ్చి సాయం చేయండి
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- టీడీపీ ఫర్ ఆంధ్రా డాట్ కామ్ వెబ్ సైట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు నాయుడు
- విరాళాల కోసం ప్రజలకు విజ్ఞప్తి
- తన వంతుగా రూ.99,999లు ఆన్ లైన్ ద్వారా విరాళం

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బాగుపడింది జగన్మోహన్ రెడ్డి ఒక్కడేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. రోజుకు 1500 బస్సులు, రూ.15 కోట్ల ఖర్చుతో జగన్ సభలు జరుగుతున్నాయని ఇంత డబ్బు ఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించారు. జగన్ ఏమైనా వ్యవసాయం చేశారా. వ్యాపారం చేశారా అని నిలదీశారు. బస్సు యాత్ర సాగేటప్పుడు ఐప్యాక్ టీంను పెట్టుకుని ప్రీపెయిడ్ హ్యూమన్ యాంగిల్ చూపిస్తారన్నారని అన్నారు. పార్టీకి విరాళాలందించేందుకు గాను టీడీపీ ఫర్ ఆంధ్రా డాట్ కామ్ సైట్ ను మంగళవారం ఆవిష్కరించారు. విరాళాల కోసం ప్రజలకు విజ్ఞప్తి చేసిన చంద్రబాబు తన వంతుగా రూ.99,999 ఆన్ లైన్ ద్వారా చెల్లించారు.

**రాజకీయాల్లోకి విద్యావంతులు రావాలి :** అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్ రివర్స్ గేర్ లో నడిపిస్తున్నారని అన్నారు. టీడీపీ చరిత్ర కలిగిన పార్టీ అని, 42 ఏళ్ల అనుభవం ఉందన్నారు. రాజకీయాల్లోకి ధనవంతులు, భూస్వాములు కాకుండా విద్యావంతులు రావాలి. నీతివంతులతో సామాజిక న్యాయం కోసం టీడీపీ ముందుకు వెళ్లిందన్నారు. చదువుకున్న వారిని ఎమ్మెల్యే, ఎంపీలుగా చేశాం. విలువతో రాజకీయాలు చేశాం. ఇప్పటికీ కొన్ని జిల్లాల్లో మా పార్టీకి కార్యాలయాలు లేవు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజలకు కాకుండా కార్యాలయాలు కట్టుకోవాలని ఏనాడూ ఆలోచించలేదు. టీడీపీ ఏనాడూ భూములు తీసుకుని ప్యాలెస్ లు కట్టలేదు. ప్రజలు అంటే మా నేతలు భయపడి పనిచేశారు. తెలుగు జాతిలో టీడీపీ ఒక భాగం. తెలుగుదేశం రాకముందు, తర్వాత అన్న పరిస్థితి ఉంది. ఒకప్పుడు తెలుగుజాతికి ఉనికి లేదు. మదరాసి అనేవాళ్లు. అక్కడి నుండి పుట్టింది. ఆత్మగౌరవాన్ని చాటిచెప్పి, ఆత్మవిశ్వాసం ఉన్న పార్టీ టీడీపీ. పార్టీకి 2 ఏళ్లకు ఒకసారి సభ్యత్వం ద్వారా వచ్చిన డబ్బులను కార్యకర్తల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నాం. వైసీపీలాగా అక్రమ సొమ్ముతీసుకోవడం లేదు. రూ.160 కోట్లకు వైసీపీ జూదగాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని విలువల గురించి మాట్లాడుతోంది. ఆన్ లైన్ జూదాన్ని అధికారికంగా ఒప్పుకున్నారు. అలాంటి నీచనమైన పనులు చేయడం దుర్మార్గం. మేము తెలుగు ప్రజలపైనే ఆధార పడుతున్నాం. అందరూ ముందుకు వచ్చి తోచిన విధంగా పార్టీకి సాయం అందించాలి. ఎన్ఆర్ఐలు కూడా విరాళాలు చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు.

**రాష్ట్రాన్ని రివర్స్ గేర్ లో నడిపిస్తున్నారు :** రంగులకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యా ప్రమాణాలకు ఇవ్వలేదు. రాష్ట్రంలో నష్టపోని ఏ వ్యక్తీ లేరు. ఐదు కోట్ల మందిలో జగన్ ఒక్కడే బాగుపడ్డారు. రాష్ట్రాన్ని రివర్స్ గేర్ లో నడిపిస్తున్నారు. నా జీవితంలో ఎప్పుడూ చూడని ఫ్రస్టేషన్ ప్రజల్లో ఉంది. నేను ఎక్కడికి వెళ్లినా మహిళలు, చిన్నారులతో సహా వస్తున్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయి. ఇంగ్లీష్ ను నేర్చుకోవచ్చు. కానీ నాలెడ్జ్ ను నేర్చుకోలేం. ప్రైమరీ విద్యనంతా మాతృభాషలో చదువుకుని తర్వాత ప్రొఫెషనల్ కోర్సుల్లో ఇంగ్లీష్ నేర్చుకుంటారు. రంగులు కొట్టేదానికి ఇచ్చే ప్రాధాన్యత విద్యాప్రమాణాలకు ఇవ్వడం లేదు. ప్రపంచంలో ఉండే తెలుగువాళ్లు కూడా ప్రభుత్వ స్కూళ్లు, ఎయిడెడ్ స్కూళ్లలో చదువుకున్నారు..కానీ ఇప్పుడు అంతటి ప్రమాణాలు స్కూళ్లలో లేవు. స్కూళ్లు అందుబాటులో ఉంటేనే చదవగలురుగుతారు. అమెరికా లాంటి దేశాల్లో పొలిటికల్ డొనేషన్స్ లీగల్ అనుమతులు ఉన్నాయి. రూ.2000, రూ.500, రూ.200 నోట్లు కూడా రద్దు చేయాలని గతంలో చెప్పాను. దీని ఎన్నికల్లో పంపకాలు ఆగిపోతాయి. పంపకాలు ఆగిపోతే అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం వస్తుంది. ఇది కూడా పేదరికం లేని దేశంగా మారడానికి మనకు అవకాశం ఉంది. పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్ షిప్ ద్వారా రోడ్లు, టెలికాం రంగం అభివృద్ధి చెందింది. పీ4 ద్వారా పేదరికం నుండి పైకి తీసుకురావచ్చు. ప్రతి ఇంటిపై కూటమి జండాను కట్టాలి. స్వచ్ఛందంగా ప్రజలు వచ్చి మా పోరాటంలో కలిసి సహకరించాలి. తణుకు నిడదవోలు, పి.గన్నవరం, అమలాపురంలో పవన్ తో కలిసి ప్రచారంలో పాల్గొంటామన్నారు.

**ఫేక్ లెటర్లతో వైసీపీ ఫేక్ ప్రచారం :** కేంద్ర, రాష్ట్ర బీజేపీ నేతలతోనూ సమన్వయం చేసుకుని ముందుకు వెళతాం. వైసీపీ ఓడిపోతుందన్న సీఐడీ హెరిటేజ్ పత్రాలు తగలబెట్టింది. రియల్ సినిమా రాబోతోంది. అర్థమై ఇవన్నీ చేస్తున్నారు. ఆన్ లైన్ ద్వారా నా పేరుతో ఫేక్ లెటర్లు విడుదల చేస్తున్నారు. సూపర్-6 పథకాలు రద్దు చేశామని సోషల్ మీడియాలో తిప్పారు. ఇవన్నీ 420, పేటియం బ్యాచ్ లక్ష్యంగా పెట్టుకుంది. కుట్రలు, కుతంత్రాలు, ఫోన్ ట్యాపింగ్ లు జరిగాయి. నిత్యం అందరి ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు. ప్రతి రోజూ తాడేపల్లిలోకి కంటెయినర్లు వెళ్తున్నాయి. తాడేపల్లికి బయట నుండి సాయంత్రం వెహికల్స్ వేరే రూటులో వస్తాయి. అక్రమ సొమ్మును లెక్కబెట్టడానికి మిషన్లు కూడా ఉన్నాయంటున్నారు. ఆ సొమ్మును ఇప్పుడు బయటకు పంచుతున్నారు. టెక్నాలజీని చేతుల్లో పెట్టుకుని భూమి రికార్డులు కూడా తారుమారు చేస్తారు. రాయల్టీ వసూళ్ల బాధ్యతను ప్రైవేట్ వ్యక్తులకు జిల్లాల వారిగా అప్పగించారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా కొన్ని మీడియా సంస్థలు వ్యాపారం చేస్తున్నాయన్నారు.

## పిఠాపురంలో పవన్‌కు

# 65వేల మెజార్టీ ఖాయం



కాకినాడ బ్యూరో ప్రతినిధి : అరాచక శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకొని, స్వర్ణాంధ్రప్రదేశ్గా అభివృద్ధి చేద్దామని నర్సాపురం ఎంపీ, టీడీపీ నేత రఘురామ కృష్ణంరాజు అన్నారు. కాకినాడ జిల్లా చేబ్రోలులో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్తో ఆయన సమావేశమయ్యారు.

అనంతరం మాట్లాడుతూ పవన్, నాగబాబుతో మంచి సంబంధాలున్నాయని, ఎక్కడి నుంచి పోటీ చేసినా పవన్ తన తరపున ప్రచారం చేస్తారని అన్నారు. జగన్ వచ్చి కూర్చున్నా పిఠాపురంలో జనసేనానికి 65వేల ఓట్ల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మైనార్టీలకు అండగా తెలుగుదేశం

**టీడీపీ మద్దతు ప్రకటించిన ముస్లిం సంఘాలు**



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తప్పుడు ప్రచారాలతో విద్వేషాలు, విబేధాలు సృష్టించేలా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో జరిగిన సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో మైనార్టీల కోసం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో నిధుల్లో కోతపెట్టారు. గతంలో అమలు చేసిన పథకాలను రద్దు చేసి ముస్లింలను వంచించాడు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్, మసీదులు మరమ్మతులకు నిధులివ్వడం లాంటి పథకాలు రద్దు చేశాడు. అబ్దుల్ సలాం కుటుంబంతో ఆత్మహత్య చేసుకోవడానికి కారణం జగన్ రెడ్డి అరాచకమే మిస్బా అనే పదో తరగతి చదివే బాలికను వేదించి ఆత్మహత్య చేసుకునేలా చేసింది జగన్ రెడ్డి ముఠానే. ఇలా చెప్పుకుంటూ పోతే గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను కాపాడింది తెలుగుదేశం పార్టీయే. గతంలో అధికారంలో ఉన్నపుడు ముస్లింలకు అన్ని రంగాల్లో అండగా నిలిచి, న్యాయం చేసింది తెలుగుదేశమే. ఇప్పుడు జగన్ రెడ్డి పాలనలో నష్టపోయిన ముస్లింలకు న్యాయం చేసేది కూడా నేనే. మతపరమైన అంశాల్లో ముస్లింలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా చూసుకునేది తెలుగుదేశం పార్టీయే. జగన్ రెడ్డి చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం నాయకులపై దాడులు పెరిగిపోయాయని, దౌర్జన్యాలు పెచ్చుమీరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింల మద్దతు తెలుగుదేశం పార్టీకే ఉంటుందని, సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింల చేతుల్లోనే వైసీపీ ఓటమి ఖాయమవుతుందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రఫి, ప్రధాన కార్యదర్శి మీర్జా బాబు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫరూఖ్ షబ్లీ, కరీముల్లా, రఫీ అహ్మద్, షబ్బీర్, అప్షేర్, షఫీ, మహబూబ్ బాషా, టీడీపీ నేతలు సయ్యద్ రఫీ, ఎస్.పి.సాహెబ్, హసన్ బాష పాల్గొన్నారు.

## గతంలో ఓట్లేసి గెలిపించిన మాలలే

# జగన్ రెడ్డిని ఓటుతో సమాధి చేస్తారు

**టీడీపీ అధినేతకు టిడిపి కేంద్ర కార్యాలయంలో కలిసి మద్దతు తెలిపిన మాలసంఘాల నాయకులు**



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మాలల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి దోహదపడ్డ తెలుగుదేశంపార్టీకే మాలల మద్దతు ఉంటుందని మాల మహానాడు నాయకులు తెలియజేశారు. మంగళవారం మాలమహానాడు రాష్ట్ర నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడితో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మాలలకు ఎన్నడూ జరగని నష్టం జగన్ పాలనలో జరిందని, ప్రజా సమస్యలపై, ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రశ్నించిన మాల నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైసీపీ అంతమే మాలల పంతంగా ఈ ఎన్నికల్లో పనిచేసి జగన్ కు బుద్ధి చెబుతామన్నారు. సంక్షేమ పథకాల అమల్లో రాజ్యాంగబద్ధంగా అధనంగా రావాల్సిన వాటా కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంనా చేస్తున్నారన్నారు. 27 కు పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసి మాలలను అభివృద్ధికి దూరం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఓటు రూపంలో వేటు వేస్తామని మండిపడ్డారు. శిరోముండనాలు, అవమానాలు, అక్రమాలతో మాలలను వేధించని రోజు లేదని, గతంలో ఓట్లేసి గెలిపించిన మేమే జగన్ రెడ్డి ఓటుతో సమాధి చేస్తామన్నారు.

**రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ అజెండా :** నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జీరో పావర్టీయే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ అజెండా. ఉమ్మడి రాష్ట్రంలో, నవ్యాంధ్రప్రదేశ్లో మాలల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామన్నారు.

మాలలను రాజకీయంగా అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని జీఎంసీ బాలయోగిని లోక్సభ స్పీకర్గా నియమించడంతో పాటు ప్రతిభా భారతిని స్పీకర్గా చేశామన్నారు. కాకి మాధవరావ్ ను సి.ఎస్ గా టిడిపి హయాంలో నియమించగా ఇప్పటి వరకు మాలల నుంచి ఒక్కరికీ కూడా అవకాశం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారు. ఒక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా బలోపేతం అవుతుందనే ఉద్దేశంతో విదేశీ విద్య, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను అమలు చేస్తే జగన్ ప్రభుత్వం వాటిని రద్దు చేసి అభివృద్ధికి దూరం చేసిందన్నారు.

ఈ సమావేశంలో మాల మహానాడు నేతలు గోళ్ల అరుణ్ కుమార్, గుజ్జర్లపూడి చారువక, మల్లెల వెంకట్రావు, అన్నవరపు కిశోర్, అలగా రవికుమార్, గోగులమూడి రాము, యనమల రాజ్ కుమార్, బేతల శరత్ బాబు, వాసుమల్లి జాన్ మార్కు, రవ్వా భూషణం, పి. భీమారావ్, విన్నకోట లావుప్రసాద్, బి. సామ్యేలు, పి. జోత్యి కుమార్, బి. అనిల్, డేవిడ్ విలియమ్స్, బి.కిరణ్ కుమార్, బండ్లమూడి స్టాలిన్, ఎం. శ్రీనివాస్, ఏ. రాజు, దాసరి జయరాజు, విపర్ల పెదబుల్లిబాబు, కోపూరి రజనీకాంత్, మంచాల జోసఫ్, అలగా నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పార్లమెంట్ ఎన్నికల

# నిర్వహణకు కమిటీ ఏర్పాటు

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా తుమ్మల రామస్వామి (బాబు) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ మంగళవారం నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా రెండు శాసన సభ నియోజక వర్గాలకు ఇంఛార్జిలను నియమించారు. జగ్గంపేట నియోజక వర్గానికి ఇంఛార్జ్ గా ఉన్న శ్రీ పాటంశెట్టి సూర్యచంద్రను తొలగించారు. ఆ స్థానంలో తుమ్మలపల్లి రమేష్ ను నియమించారు. దర్శి నియోజక వర్గానికి ఇంఛార్జ్ గా గరికపాటి వెంకట్ కు బాధ్యతలు అప్పగించారు. ఉంగుటూరు అసెంబ్లీ స్థానం ఎన్నికల నిర్వహణ సమన్వయకర్తగా వట్టి పవన్ ను నియమించారు.

# జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. పాలకుడు ప్రజలకు మేలు చేయాలని బలంగా సంకల్పిస్తే దానికి భగవంతుని ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయన్నారు. అందులో భాగంగానే జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర విభజన, కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన తన దృఢ సంకల్పంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో యావత్తు రాష్ట్రం కరువు కాటకాలతో అల్లాడిందన్నారు. కానీ దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి. ప్రస్తుత జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎక్కడ కరువు అనే పదం లేకుండా అభివృద్ధి కొనసాగిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు, భగవంతుని దీవెనలతో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర చైర్మన్లు. నాగేంద్ర పుణ్యశీల. మనోజ్ కొఠారి. షేక్ గౌస్ మొహిద్దీన్. కార్పొరేటర్లు. చైతన్య రెడ్డి. కోటిరెడ్డి. ఎండి ఇర్ఫాన్. ఆంజనేయ రెడ్డి. మహదేవ అప్పాజీ. గుడివాడ నరేంద్ర. రాజేష్. రాయన నరేంద్ర. పెద్దబాబు.తాంగెల్లా రాము. నంబూరి ప్రదీప్. విశ్వనాథ రవి. భోదాల శీను.నర్సారెడ్డి. రాజారెడ్డి. రాళ్లపల్లి లక్ష్మి.ఎం ప్రసన్న. హరి భాస్కర్.అనిల్ శర్మ. పెద్ద ఎత్తున నాయకులు, మహిళా మణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ స్టార్ క్యాంపెయినర్

# వంగవీటి రాధాతో చిన్ని భేటీ



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు వంగవీటి రాధ తెలుగుదేశం పార్టీ స్టార్ క్యాంపెనర్ గా రాష్ట్రం అంతా వారి సేవలను అందిస్తున్నందుకు బిజెపి జనసేన బలపరిచిన విజయవాడ పార్లమెంట్ టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం వంగవీటి రాధ నివాసంలో ఆయన్ను కేశినేని శివనాథ్, టిడిపి సీనియర్ నాయకులు బొప్పన కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాధకి సముచిత స్థానం ఉంటుందన్నారు. నిస్వార్థ ప్రజా నాయకుడు , కల్మషం లేని మనిషి అయిన వంగవీటి రాధ ప్రభావం ఉమ్మడి కృష్ణ జిల్లాతో పాటు రాష్ట్రం అంతటా చూపిస్తుందన్నారు. స్టార్ క్యాంపైనర్ గా రాధ ప్రచారం తో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందని శివనాథ్ అన్నారు.

# జీవితం షడ్రుచుల సమ్మేళనం

- నూతన జీవితానికి నాంది ఉగాది: టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్
- గణపతి ఆలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఉగాది నాడు తినే షడచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని వివిధ అనుభావాలను సూచిస్తుంది. తెలుగు సంవత్సరాదికి, నూతన జీవితానికి నాందిగా ఉగాది పండగ జరుపుకుంటామని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

మంగళవారం ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా కేశినేని శివనాథ్ , కేశినేని జానకిలక్ష్మి సతీసమేతంగా 8వ డివిజన్ ఎస్.బి.కాలనీ, సిద్ధార్థ నగర్ లో గల శ్రీలక్ష్మి గణపతి స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా చూవుండాల ఆ భగవంతుడ్ని కేశినేని శివనాథ్ గారు కోరుకున్నారు. ఆలయ పురోహితులు, కమిటీ సభ్యులు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణ మధ్య స్వాగతం పలికారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కడియాల శ్రీనివాస్ చక్రవర్తి, కడియాల వంశీ, స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ యువజన పార్టీ 32 మందితో తొలి జాబితా

- పుంగనూరు సహా మంగళగిరి నుండి పార్టీ అధినేత ఆర్సీవై పోటీ
- రాజధాని పరిరక్షణ ధ్యేయంగా మంగళగిరిని ఎంచుకున్న అధినేత
- రాష్ట్ర చరిత్రలో తొలి సారిగా పిఠాపురం నుండి హిజ్రా పోటీ
- సంచలనం సృష్టిస్తున్న బీసీవై పార్టీ జాబితా

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో రాజకీయ మార్పు, సామాన్యుడి చేతిలో పాలన, పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ఏర్పడిన భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ తొలి జాబితా విడుదల అయ్యింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీ తరవున 32 మంది అభ్యర్థులతో మొదటి విడత జాబితాను పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ మంగళవారం ప్రకటించారు. ఇందులో కొన్ని సంచలనాలు ఉన్నాయి. రాష్ట్ర రాజకీయ చరిత్రను మార్పు చేసే దిశగా, అసలైన సామాజిక న్యాయం అమలు చేసే దిశగా, రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం అందించే దిశగా అడుగులు పడ్డాయి. పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ రెండు స్థానాల నుండి పోటీ చేయనున్నారు. తన సొంత నియోజకవర్గమైన పుంగనూరుతో సహా, మంగళగిరి నుండి కూడా పోటీకి దిగనున్నారు. రాష్ట్ర రాజధాని రక్షణ, అక్కడ రైతులకు అండగా నిలిచేందుకు అధినేత ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా కసరత్తు చేశారు. మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ నేతలతో సమీక్షలు జరిపారు. పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఇప్పటికే నియోజకవర్గాల్లో నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ ఎన్నికల గుర్తు చెరుకు రైతు ను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. బీసీ యువజన పార్టీ నేతల ప్రచారానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పుడు అధికారికంగా అభ్యర్థుల లిస్ట్ ను ప్రకటించినప్పటికీ ముందుగానే ఆయా నియోజకవర్గాల్లో బీసీ యువజన పార్టీ నేతలు గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకున్నారు. అధినేత నుండి అధికారికంగా అభ్యర్థుల ప్రకటన జరగడంతో ఎన్నికల కదనరంగంలో తమ సత్తా చాటేందుకు నేతలు సిద్ధం అవుతున్నారు.

**ఎన్ని ప్రత్యేకతలో :** ఈ తొలి జాబితాలో కొన్ని అనూహ్య పరిణామాలు, ప్రత్యేకతలు ఉన్నాయి. ట్రాన్స్ జెండర్ (హిజ్రాల)కు తొలి సారి ప్రాధాన్యత దక్కింది. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకూ ఏ రాజకీయ పార్టీ కూడా ట్రాన్స్ జెండర్ లను పట్టించుకోలేదు. తొలి సారిగా బీసీ యువజన పార్టీ అవకాశం ఇచ్చింది. రాష్ట్రంలో మరే ఇతర పార్టీ ఇంత వరకూ చేయని సాహసాన్ని, సమన్యాయాన్ని బీసీవై పార్టీ అమలు చేసింది. సమాజ సేవలో పేరొంది, ప్రజాసేవ పట్ల మక్కువ ఉన్న ట్రాన్స్ జెండర్ లకు చట్ట సభల్లో అవకాశం ఇవ్వాలనే ఆలోచనతో తమన్నా సింహాద్రిని పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థిగా బీసీవై పార్టీ ప్రకటించింది. పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇక్కడ ట్రాన్స్ జెండర్ తమన్నా సింహాద్రిని పోటీ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై బీసీవై పార్టీ తరవున ట్రాన్స్ జెండర్ తమన్నా సింహాద్రి పోటీ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది.

**నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు వీరే :** ఇచ్ఛాపురం బడ్డి మురళి, శ్రీకాకుళం పనిల ప్రసాద్, ఆముదాలవలస సెపిన శ్రీనివాసరావు, అరకు వ్యాలీ (ఎస్టీ) దుర్లయ సాయిబాబ, పాడేరు కైలో రంగారావు, ప్రత్తిపాడు - కుందల సాయి కుమార్ , పిఠాపురం తమ్మన్నా సింహద్రి, రామచంద్రపురం బార్ల వెంకట శ్రీనివాసరావు, రాజమండ్ర రూరల్ దుగ్గిరాల శ్రీదేవి, నరసాపురం ఆకుల వెంకట స్వామి, మైలవరం ముప్పసాని భూలక్ష్మి, పెదకూరపాడు ఆళ్ల రామకృష్ణారావు (ఆర్కే యాదవ్), మంగళగిరి బోడె రామచంద్ర యాదవ్, రేపల్లె అంకిరేకుల ఆదినారాయణ, తెనాలి తుమపాల నరేంద్ర , ప్రత్తిపాడు (ఎస్సీ) ఎస్ఎస్ రాణి (మహాలక్ష్మి) , నరసరావుపేట గోగుల మనోహర్ యాదవ్, మార్కాపురం భాగ్యలక్ష్మి రావిళ్ల, నెల్లూరు సిటీ కాళహస్తి చెంచు మహేష్, కొవ్వూర్(ఎస్సీ) పుటిక సుబ్బరాయుడు, పులివెందుల సురే నిర్మల, నంద్యాల చింతపల్లె సుధాకర్ రావు, ఢోన్ తరిగోపుల బాల సుబ్బయ్య (బాలు యాదవ్), పత్తికొండ మిద్దె వెంకటేశ్వర్లు, అలూర్ ఎన్ మోహన్ ప్రసాద్, గుంతకల్ ముచల శశిభూషన్ రెడ్డి, పుట్టపర్తి బాల రామాంజనేయులు, పుంగనూరు బోడె రామచంద్రయాదవ్, తిరుపతి ఎ కృష్ణవేణి యాదవ్, శ్రీకాళహస్తి కే ధినాద్ బాబు, పూతలపట్టు (ఎస్సీ) నాంపల్లి భానుప్రసాద్, రాప్తాడు గంగాటి మంజునాథ్ రెడ్డి.

# మళ్లీ అధికారంలోకి ఈ ప్రభుత్వమే

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో ప్రస్తుతము కొనసాగుతున్న ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని పంచాంగ కర్త బ్రహ్మశ్రీ బుర్రా శివరామశర్మ పేర్కొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి షేక్ ఆసిఫ్ కుటుంబ సభ్యులు. పలువురు కార్పోరేటర్లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# నెలవంక తొంగి చూసింది

## ఈద్ అల్-ఫితర్ తో ముగిసిన ఉపవాస దీక్షలు

## రంజాన్ పండుగ వేడుకలలో ముస్లిం సోదరులు

**పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు పూర్తిగా అల్లాహ్‌కు అంకితమై,. పుణ్యకార్యాలలో నిమగ్నం అయిపోయారు. దివ్య ఖుర్ఆన్ అవతరించిన నెల కాబట్టి ఈ నెలలో ఖురాన్ పారాయణం చేయడం, ఉపవాస దీక్షలో అల్లాహ్ నామాన్ని జపిస్తూ , ఉపవాసాన్ని ఎంతో నిబద్ధతతో, నియమాలతో ఆచరించారు. అల్లాహ్‌కు ప్రీతికరమైన ఈ నెలలో ముస్లింలు కేవలం దేవున్ని ధ్యానిస్తూ పుణ్యకార్యాలకే పరిమితమవ్వటంతో పాటు దానధర్మాలు, నమాజులు చేస్తూ ఖురాన్ పఠిస్తూ ఎంతో నిష్ఠగా ఉన్నారు.. ఈ నెల రోజుల్లో పేదలకు తమకు ఉన్నంతలో సాయం చేస్తూ కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ అల్లాకి ప్రార్థనలు చేస్తూ కఠిన ఉపవాస దీక్షలతో రంజాన్ నెల జరుపుకున్నారు. ముస్లింలు చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని అందిస్తుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు ఖురాన్ చెబుతోంది. ముస్లింలు చంద్రమానాన్ని అనుసరించి పండుగ జరుపుకోవడానికి గల కారణం ఆ మాసంలో ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఆవిష్కరించబడింది. ఈ నెలలో రంజాన్ పండుగకు ప్రాముఖ్యం ఏర్పడిందనే చెప్పాలి. రంజాన్ గురించి మరిన్ని విశేషాలు...**




ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగ ఈద్ ఉల్ ఫితర్. నెల రోజుల పాటు సాగిన ఉపవాస దీక్షలు ముగించి రంజాన్ పండుగ జరుపుకోవడానికి అందరూ సిద్ధంగా ఉన్నారు. రంజాన్ అనేది అరబిక్ పదం నుంచి వచ్చింది. ఇస్లాంలోనే ఐదు ముఖ్యమైన భాగాలు ఉన్నాయి. వాటిలో రంజాన్ ఒకటి. షహదా అంటే దేవుడిని నమ్మటం, సలాత్ అంటే ప్రార్థించడం, జకాత్ దానం ఇవ్వడం, సామ్ రంజాన్ సమయంలో ఉపవాసం పాటించడం, హజ్ మక్కాకు తీర్థయాత్రకు వెళ్ళడం అనేవి ఐదు ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. రంజాన్ ముగియడంతో, ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ సంబరాల్లో మునిగిపోయారు. రంజాన్ ప్రారంభం మరియు ముగింపు చంద్రుని దర్శనం ద్వారా నిర్ణయించబడుతుంది. రంజాన్, ఇస్లామిక్ హిజ్రీ క్యాలెండర్‌లో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండే పవిత్ర మాసం, అమావాస్య దర్శనం ద్వారా గుర్తించబడుతుంది. ఈ సంవత్సరం, రంజాన్ మార్చి 11 న ప్రారంభం కాగా, ఇది ఏప్రిల్ 8 న సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలో ముగుస్తుంది. ఈద్-ఉల్-ఫితర్ పండుగ కూడా ఈ సమయంలోనే వస్తుందా అని చాలా మంది ఆశ్చర్యపోయారు. . సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలో అమావాస్య కనిపిస్తుంది. అమావాస్య సూర్యుని ప్రకాశవంతమైన కిరణాలచే మసకబారుతుంది. కానీ ఉత్తర అమెరికాకు ఈ నెలలో చంద్రుని దర్శనానికి మంచి అవకాశం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం , పానీయాలకు దూరంగా నెల రోజుల పాటు రంజాన్ కాలాన్ని పాటిస్తారు. ఈ సంవత్సరం, అమావాస్య దర్శనంతో రంజాన్ ముగిసే అవకాశం లేదు.

### ఈద్ ఉల్ ఫితర్ అంటే?

రంజాన్ మాసం చివర్లో ఈద్ ఉల్ ఫితర్ జరుపుకుంటారు. ఈ నెలంతా ముస్లింలు ఉపవాసాలు, ప్రార్థనలు చేస్తారు. ఈద్ ఉల్ ఫితర్ అంటే ఉపవాసాలను ముగించడం అని అర్థం.

### ఈద్‌లో ఏం చేస్తారు?

ముస్లింలు మసీదుల్లో జరిగే ఈద్ ప్రార్థనలకు హాజరవుతారు. పశ్చిమాసియా దేశాల్లో అయితే ఉదయం నిర్వహించే ఫజర్ ప్రార్థనల తర్వాత వీటిని నిర్వహిస్తారు. మసీదుకు కొత్త బట్టలు ధరించి వెళ్లడం ఈ పండుగ సంప్రదాయం. ఖర్జూరం లాంటి ఏదైనా తియ్యనిది తిన్న తర్వాత తక్బీర్ అనే చిన్న ప్రార్థన చేస్తారు. ఈద్ ప్రార్థనలు మొదలు కావడానికి ముందు పేదలకు దానధర్మాలు చేస్తారు. దీని కోసం జకాత్ అల్ ఫితర్ పేరుతో కొంత మొత్తాన్ని దానధర్మాల కోసం కేటాయిస్తారు. కుటుంబం, స్నేహితులతో కలిసి విందు భోజనం చేస్తారు. బహుమతులు, డబ్బు పంచుకుంటారు. చాలా దేశాల్లో ఈద్ ఉల్ ఫితర్ నాడు సెలవు ఉంటుంది.



### సూర్యగ్రహణం చంద్రుని దృష్టిని ఎలా ప్రభావితం చేస్తుంది?

ఏప్రిల్ 8, సోమవారం నాడు ఏర్పడే సంపూర్ణ సూర్యగ్రహణం ఈ సంవత్సరం షవ్వాల్ చంద్రుని దృశ్యమానతను ప్రభావితం చేస్తుంది. ది నేషనల్ ప్రకారం, రంజాన్ 30వ రోజు ఏప్రిల్ 9 వరకు నెలవంక కనిపించదు.

### ఖగోళ శాస్త్రవేత్తలు ఏమి చెప్పారు?

ప్రారంభంలో, ఖగోళ శాస్త్రవేత్తలు ఈద్ అల్-ఫితర్ ఏప్రిల్ 9 న జరుగుతుందని అంచనా వేశారు. అయితే సూర్యగ్రహణం కారణంగా ఏప్రిల్ 8న సూర్యాస్తమయం తర్వాత అమావాస్య పశ్చిమ హెూరిజోన్‌లో కనిపించదు.

### 10న ఈద్-ఉల్-ఫితర్ జరుపుకోవాలని సలహా


ఫలితంగా, చాలా ఇస్లామిక్ దేశాల్లో ఏప్రిల్ 9న సూర్యాస్తమయం తర్వాత చంద్రుడు కనిపిస్తాడని భావించబడుతుంది. అందువలన, హార్పర్స్ బజార్ అరేబియా ఏప్రిల్ 10 షవ్వాల్ , ఈద్ అల్-ఫితర్ యొక్క మొదటి రోజు కావచ్చునని నివేదించింది. సోమవారం రాత్రి ఈద్ ఉల్-ఫితర్ గురించి అధికారిక ధృవీకరణ ఆశించినప్పటికీ, ఏప్రిల్ 10న ఈద్ జరుగుతుందని అక్కడ అరబ్‌లు భావిస్తున్నారు.

### బంధాల నుంచి విముక్తినిచ్చే దానాలు


సంవత్సరమంతటా ఏ దానాలు, చేయకపోయినా, ఉపవాసాలు ఉండపోయినా రంజాన్ నెలలో మాత్రం ముస్లిం సోదరులు తప్పకుండా దానధర్మాలు చేస్తారు. ఈ దానాల ద్వారా బంధాల నుంచి విముక్తి చెంది అల్లాను చేరుకుంటామని ఇస్లాం మతస్థుల విశ్వాసం. జీవితంలో చేసిన చెడు తలంపులు, పలికిన అసత్యాలు, చేసిన పాపాలు రంజాన్ నెల దానధర్మాల ద్వారా నశించిపోతాయని వారు చెబుతుంటారు. రంజాన్ మాసంలో ముస్లింలు ముఖ్యంగా జకాత్ అని పేదవారికి చెల్లిస్తారు. జకాత్ అంటే పవిత్రత, రంజాన్ మాసంలో ఉపవాసలతో పాటు జకాత్ చెల్లించడం తప్పనిసరి. ధనికుడు పవిత్రుడు అయ్యేందుకు ఏడాదికి ఒకసారి అతని సంపద నుంచి రెండున్నర శాతం చొప్పున పేదలకు దానంగా అందిస్తారు. రంజాన్‌లో పేదోడు, ధనికుడు అనే వ్యత్యాసం లేకుండా రంజాన్‌ను పవిత్రంగా జరుపుకుంటారు. ధనం, బంగారం, వస్తువులు ఇవ్వడాన్ని జకాత్ అంటారు. ధనంలో నూటికి రెండున్నర రూపాయల చొప్పున 'జకాత్' ప్రతి సంవత్సరం చెల్లించాలి. అలా చేస్తే పుణ్యం వస్తోందని.. పేదలకు సాయం చేయాలని ఖురాన్ తెలపుతోంది. జకాత్‌తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది.

### ఈద్-ఉల్-ఫితర్ వేడుక

ఈ సంవత్సరం, రంజాన్ మార్చి 10 ఆదివారం సూర్యాస్తమయంతో ప్రారంభమైంది. సాంప్రదాయకంగా, ఇస్లామిక్ క్యాలెండర్‌లోని 10వ నెల అయిన షవ్వాల్ మొదటి మూడు రోజులలో అమావాస్య దర్శనం తర్వాత ఈద్ ఉల్-ఫితర్ జరుపుకుంటారు.



### ఉపవాస దీక్షల విరమణ




ఉపవాసాల సమయంలో మహమ్మదీయులు ఇచ్చే "రంజాన్ విందు" అని పిలుస్తారు. రంజాన్ పండుగ నాడు ఇచ్చే విందుకు, రంజాన్ మాసంలో ఇచ్చే విందుకు మధ్య చాలా తేడాలు ఉన్నాయంటారు ముస్లిం సోదరులు.

రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు నిష్టగా' రోజా' ఉపవాస దీక్షలను పాటిస్తారు. కేవలం ఆహార పానీయాలను మానివేయడం మాత్రమే 'రోజా ' కాదు. నిష్టనియమాలతో కూడుకున్న జీవన విధానం అది. తెల్లవారుజామున భోజనం చేసిన తరువాత ఆ రోజంతా ఉపవాసం ఉండే భక్తులు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమిస్తారు రంజాన్ నెల చివరి పది రోజుల్లో పవిత్ర గ్రంథం ఖురాన్ భూమికి చేరిందని ముస్లింల నమ్మకం. అనారోగ్యం కలిగిన వారు, వృద్ధులు, పిల్లలు తప్ప అందరూ రోజాలు (ఉపవాసాల)ను తప్పక పాటించారు..రంజాన్ నెలలో ప్రతిరోజు సూర్యోదయం పూర్వం నుంచి సూర్యాస్తమయం వరకు సుమారు 13 గంటలుపాటు కఠిన ఉపవాసదీక్షలు పాటించడంవిశేషం. ఉపవాసదీక్ష పాటించేవారు అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా, నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపిన వారే నిజమైన భక్తులు అని ఓ నమ్మకం కూడా. ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమే. దీనిని ఖురాన్ 'తఖ్వా' అని అంటుంది.

### ఇస్లామిక్ హిజ్రీ క్యాలెండర్ ఏమి సూచిస్తుంది?

ఉత్తర అమెరికన్లు ఏప్రిల్ 8న గ్రహణ అద్దాలతో అమావాస్య రూపురేఖలను చూడగలిగినప్పటికీ, సంపూర్ణ గ్రహణం కనిపించదు. ఇస్లామిక్ హిజ్రీ క్యాలెండర్‌లో, రంజాన్‌తో సహా ప్రతి కొత్త నెల ప్రారంభం అమావాస్య తర్వాత మొదటి నెలవంక చూడటం ద్వారా నిర్ణయించబడుతుంది. ఈద్ ఉల్-ఫితర్ రంజాన్ ముగింపు షవ్వాల్ నెల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్ నెలవంకలను అనుసరిస్తుంది, ప్రతి సంవత్సరం రంజాన్, ఈద్ ఉల్-ఫితర్ , ఈద్ ఉల్-అదా తేదీలను మారుస్తుంది.



సూర్య
విజయవాడ
బుధవారం
10 ఏప్రిల్ 2024





## వెన్నుపోటు పొడిచి..ఇప్పుడు పొగిడితే నమ్మేస్తానా?: దినేశ్ కార్తీక్

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్పై టీమిండియా సీనియర్ వికెట్కీపర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అప్పట్లో హుస్సేన్ తనని వెన్నుపోటు పొడిచాడని, కానీ ఇప్పుడు ప్రశంసిస్తున్నాడని కార్తీక్ పేర్కొన్నాడు. అసలేం జరిగిందంటే..ఐపీఎల్లో ఆర్సీబీ తరఫున ఆడుతున్న కార్తీక్ పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో సత్తాచాటాడు. 10 బంతుల్లో అజేయంగా 28 పరుగులు చేసి జట్టును గెలిపించాడు.దీంతో ఆర్సీబీని గెలిపించిన డీకేను నాజర్ హుస్సేన్ కొనియాడాడు. గొప్పగా ఆడావని ప్రశంసిస్తూ టీ20 ప్రపంచకప్ భారత జట్టులో చోటు దక్కించుకునే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నాడు. అయితే దీనిపై దినేశ్ కార్తీక్ సరదాగా స్పందించాడు. తన హ్యూమర్తో నాజర్ను ఆటపట్టించాడు.

క్రికెటర్గానే కాకుండా వ్యాఖ్యాతగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దినేశ్ కార్తీక్కు నాజర్ హుస్సేన్ మంచి స్నేహితుడు. ఈ నేపథ్యంలో డీకే తన జోకులతో నాజర్ను టీజ్ చేశాడు."నాజర్ హుస్సేన్.. నువ్వు చెప్పే ఒక్క మాట కూడా నేను నమ్మను. నన్ను ఓ వ్యక్తిగా, ఓ ఆటగాడిగా, వికెట్కీపర్గా నాలో ఏ భాగాన్ని కూడా నువ్వు ఇష్టపడవు. అంతేగాక గత ప్రపంచకప్ సమయంలో జట్టులో నేను ఉండకూడదని చెప్పిన ఏకైక వ్యక్తివి నువ్వే. నాతో ఇంటర్వ్యూ కూడా చేశావు. ఆ తర్వాత వెన్నుపోటు పొడిచావు. రిషభ్ పంత్ ఎక్కడా అంటూ హెడ్లైన్స్ వేశావు. నాతో మంచిగా, హాయిగా ఉన్నట్లు ప్రయత్నించకు. తర్వాత ఏం చేస్తావో నాకు తెలుసు" అని కార్తీక్ నవ్వుతూ చెప్పాడు.

ఐపీఎల్ 2022 సీజన్లో ఫినిషర్గా సత్తాచాటిన దినేశ్ కార్తీక్ ఆ ఏడాది జరిగిన టీ20 వరల్డ్ కప్కు ఎంపికయ్యాడు.

కాగా, మరో కొన్ని రోజుల్లో టీ20 ప్రపంచకప్ జరగనుండటంతో వికెట్ కీపర్ బ్యాటర్ స్థానం కోసం దినేశ్ కార్తీక్ కూడా పోటీలో ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. ఐపీఎల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడుతున్న కార్తీక్ ఈ సీజన్లో సంచలన ప్రదర్శన చేస్తే మెగాటోర్నీకి ఎంపికయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.

# ధోనీ సలహాతో ఫ్యాన్స్‌కు షాకిచ్చిన జడేజా



ఐపీఎల్-2024 సీజన్లో చెపాక్ వేదికగా మహేంద్ర సింగ్ ధోనీ బ్యాటింగ్ చూడాలనుకున్న సీఎస్కే అభిమానుల కల నిన్న నెరవేరింది. కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన మ్యాచ్ ఆఖర్లో ధోనీ క్రీజులోకి వచ్చాడు. ఈ సీజన్లో అంతకుముందు చెపాక్ వేదికగా రెండు మ్యాచ్లు జరిగినప్పటికీ ధోనీ బ్యాటింగ్కు రాలేదు. బెస్ట్ ఫినిషర్ రాకుండానే సీఎస్కే బ్యాటర్లు పనిని ముగించారు.

వైజాగ్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, ఉప్పల్లో సన్రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్లో మాత్రం ధోనీ బ్యాటింగ్కు వచ్చాడు. ఎస్ఆర్హెచ్ పోరులో రెండు బంతుల్ని ఎదుర్కొన్న ధోనీ వైజాగ్ మ్యాచ్లో ఫ్యాన్స్కు ఫుల్ మీల్స్ అందించాడు. 16 బంతుల్లో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 పరుగులు చేశాడు. దీంతో హోంగ్రౌండ్లోనూ ధోనీ బ్యాటింగ్కు రావాలని సీఎస్కే అభిమానులు ఆశించారు.

దానికి తగ్గట్లుగానే ఫ్యాన్స్ కోసం కేకేఆర్తో నిన్న జరిగిన మ్యాచ్లో ధోనీ బరిలోకి దిగాడు. కానీ తక్కువ బంతులు ఆడే అవకాశమే వచ్చింది. మూడు బంతులు ఎదుర్కొన్న మహీ అజేయంగా ఒక్క పరుగు సాధించి జట్టును గెలుపుతీరాలకు చేర్చాడు. అయితే ధోనీ బ్యాటింగ్కు వచ్చే సమయంలో గ్రౌండ్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. శివమ్ దూబె ఔటవ్వడంతో తర్వాత బ్యాటింగ్ ఎవరు వస్తారనే ఉత్కంఠ అభిమానుల్లో మొదలైంది. అప్పటికీ చెన్నై విజయానికి కావాల్సిన పరుగులు మూడు మాత్రమే. ఫ్యాన్స్ అందరూ ధోనీ రావాలని కోరుకున్నారు.

కానీ జడేజా బ్యాటింగ్కు సిద్ధమయ్యాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి హెల్మెట్, గ్లవ్స్తో మైదానంలో అడుగుపెట్టడానికి దగ్గరగా వచ్చాడు. స్టేడియమంతా సైలెంట్ అయ్యింది. కానీ సడెన్గా జడేజా తిరిగి వెళ్లిపోయాడు. ఆ తర్వాత క్షణంలో ధోనీ ప్రత్యక్షమయ్యాడు. దీంతో ఒక్కసారిగా స్టేడియం దద్దరిల్లింది. ధోనీ ఎంట్రీకి తగ్గట్లుగా జైలర్ మూవీ టైటిల్ సాంగ్ ప్లే అవ్వడంతో మైదానం అరుపులు, విజిల్స్తో మార్మోగింది.

అయితే మ్యాచ్ ముగిసిన అనంతరం జడేజా అలా ఎందుకు చేశాడనే విషయాన్ని సీఎస్కే బౌలర్ తుషార్ దేశ్పాండే వివరించాడు. జడేజాను అలాచేయమని ధోనీనే సూచించాడని చెప్పాడు.

'బ్యాటింగ్కు నేను వెళ్తాను, కానీ నువ్వు బ్యాటింగ్కు వెళ్తున్నట్లు యాక్టింగ్ చేయి' అని జడేజాతో ధోనీ చెప్పాడని తుషార్ పేర్కొన్నాడు.

దానికి జడేజా స్పందిస్తూ.. ధోనీ బ్యాటింగ్ చూడటం అభిమానులకు ఎంతో విలువైనదని అన్నాడు.

కాగా, కేకేఆర్తో జరిగిన మ్యాచ్లో చెన్నై ఏడు వికెట్ల తేడాతో గెలిచింది.

# పంత్‌కు గుడ్ న్యూస్.. ఆ నలుగురికి బ్యాడ్ న్యూస్!

మరికొన్ని రోజుల్లో జరగనున్న టీ20 వరల్డ్ కప్కు భారత జట్టును సెలక్టర్లు దాదాపు ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఐపీఎల్ ప్రారంభమై దాదాపు 20 రోజులు గడిచిన నేపథ్యంలో జట్టుకూర్పు గురించి టీమిండియా సెలక్టర్లు ఓ అభిప్రాయానికి వచ్చారని సమాచారం. సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, యువ స్పీడ్గన్ మయాంక్ యాదవ్ జట్టు రేసులోకి వచ్చారు. చాహల్ టీమిండియాకు దూరమై దాదాపు ఎనిమిది నెలలు దాటింది.

గాయం నుంచి కోలుకుని కుల్దీప్ యాదవ్ తిరిగిరావడం, యువస్పిన్నర్ రవిబిష్ణోయ్కు అవకాశాలు ఇవ్వడంతో చాహల్ జట్టులో చోటు కోల్పోయాడు. అయితే ఈ సీజన్లో చాహల్ వికెట్లు తీస్తూ సత్తాచాటడంతో అతని పేరును సెలక్టర్లు పరిశీలిస్తున్నారు. అయితే చాహల్కు అక్షర్ పటేల్ నుంచి కూడా పోటీ ఎదురవుతోంది. స్పిన్నర్గా కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజాతో పాటు చాహల్, అక్షర్ పటేల్ ప్రస్తుతం పోటీలో ఉన్నారు.

మహ్మద్ షమి గాయంతో దూరమవ్వడంతో జస్ప్రీత్ బుమ్రాకు తోడుగా మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్లకు పేస్ బాధ్యతలు అందివ్వాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాళ్లతో పాటు మయాంక్ యాదవ్ను కూడా ఓ ఆప్షన్గా సెలక్టర్లు పరిగణిస్తున్నారు. అయితే మయాంక్ యాదవ్ గాయాన్ని, ఈ సీజన్లో అతని మొత్తం ప్రదర్శన పరిశీలించి తుదినిర్ణయాన్ని తీసుకోనున్నారు.

రోహిత్ శర్మతో ఇన్నింగ్స్ను ప్రారంభించడానికి యశస్వీ జైస్వాల్, శుభ్మన్ గిల్ను ఎంపిక చేయనున్నారు. వన్డౌన్లో విరాట్ కోహ్లిని కన్ఫార్మ్ చేశారు. కోహ్లి విషయంలో స్ట్రైక్రేటు, స్లో ఇన్నింగ్స్ వంటి కారణాలను సెలక్టర్లు పట్టించుకోవట్లేదని సమాచారం. టీమ్లో సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్ ప్లేస్ ఫిక్స్ అయ్యింది. అయితే రిషభ్ పంత్ను ప్రధాన వికెట్ కీపర్గా జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదానికి గురై 16 నెలలు పాటు ఆటకు దూరమైన పంత్ ఐపీఎల్తో రీఎంట్రీ ఇచ్చాడు. రెండు అర్ధశతకాలు సాధించి ఆకట్టుకున్నాడు.

దీంతో పంత్ను ప్రధాన వికెట్కీపర్గా ఎంపికచేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సీజన్లో తర్వాత జరగనున్న మ్యాచ్లో దారుణమైన స్కోర్లు సాధిస్తే పంత్ను సెకండ్ ఛాయిస్గా సెలక్ట్ చేయనున్నారు. మొత్తంగా పంత్ రాక నలుగురు వికెట్ కీపర్లపై ప్రభావం చూపించింది. సంజు శాంసన్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, జితేశ్ శర్మలలో ఒక్కరికి మాత్రమే అవకాశం ఇవ్వాలని సెలక్టర్లు ఆలోచిస్తున్నారు. ప్రపంచకప్కు భారత జట్టును మే మొదటి వారంలో బీసీసీఐ అధికారికంగా ప్రకటించనుంది.



# గోల్డెన్ ఛాన్స్ మిస్.. టీ20 ప్రపంచ కప్ టీమ్ నుంచి రింకూ సింగ్ ఔట్!



ఐపీఎల్ 2024 సీజన్లో కోల్కతా నైట్రైడర్స్(కేకేఆర్) సంచలనం రింకూ సింగ్ వైఫల్యం కొనసాగుతోంది. ఈ సీజన్లో ఇప్పటి వరకు అతను తన మార్క్ ఇన్నింగ్స్ ఆడలేదు. 23, 5 నాటౌట్, 26, 9 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు.

ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్తో సోమవారం చెపాక్ మైదానం వేదికగా జరిగిన మ్యాచ్లో రింకూ సింగ్ తేలిపోయాడు. 14 బంతులాడి ఒక్క బౌండరీ కూడా కొట్టకుండా 9 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఈ వైఫల్యంతో టీ20 ప్రపంచకప్ జట్టుకు ఎంపికయ్యే అవకాశాలను సంక్లిష్టం చేసుకున్నాడు.

30 మంది ఆటగాళ్లతో..

ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన వెంటనే అగ్రరాజ్యం అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ 2024 ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీ జట్టు ఎంపికపై బీసీసీఐ కసరత్తులు ప్రారంభించింది. టైటిల్ గెలవడమే లక్ష్యంగా విన్నింగ్ కాంబినేషన్ను ఎంపిక చేయడంపై ఫోకస్ పెట్టింది. ఇందుకోసం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్లు 30 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారు.

ఈ 30 మంది ఆటగాళ్లు ఐపీఎల్ 2024లో ఎలా ఆడుతున్నారనేది పరిశీలించి ప్రపంచకప్ జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో రింకూ సింగ్ ఆటపై సెలెక్టర్లు స్పెషల్ ఫోకస్ పెట్టారు.

చెపాక్ పిచ్ తరహాలోనే..

టీ20 ప్రపంచకప్ జరిగే అమెరికా, వెస్టిండీస్ పిచ్లు.. చెన్నైలోని చెపాక్ వికెట్కు దగ్గరగా ఉంటాయి. ఈ క్రమంలోనే ఈ పిచ్పై రింకూ సింగ్ ప్రదర్శన ఆధారంగా అతని ఎంపికపై తుది నిర్ణయం తీసుకోవాలని సెలెక్టర్లు భావించారు. అందుకు తగ్గట్లుగానే రింకూ సింగ్కు కూడా ఈ మ్యాచ్లో ముందుగానే బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. కేకేఆర్ 85 పరుగులకే 5 వికెట్లు కోల్పోవడంతో 9వ ఓవర్లోనే రింకూ సింగ్ బ్యాటింగ్కు వచ్చాడు. దాంతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు రింకూ సింగ్కు సరైన అవకాశం లభించిందని ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే సైతం అభిప్రాయపడ్డాడు. కానీ స్పిన్కు అనుకూలంగా ఉన్న పిచ్పై రింకూ సింగ్ తేలిపోయాడు.

రింకూతో పాటు..

దాంతో భారత జట్టులో చోటు దక్కించుకునే బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకున్నాడు. రింకూ సింగ్తో పాటు రాహుల్ ద్రవిడ్, అగార్కర్ ఎంపిక చేసిన 30 మంది ఆటగాళ్లలో చాలా మంది ప్లేయర్లు విఫలమవుతున్నారు. యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, మహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాళ్లంతా ఐపీఎల్ 2024 సీజన్లో తడబడుతున్నారు. దాంతో ద్రవిడ్, అగార్కర్ గందరగోళానికి గురవుతున్నారు.

### 20లో ప్లేస్ దక్కాలంటే
## రాహుల్‌కు అదొక్కటే ఛాన్స్



టీమిండియా వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ టీ20 జట్టులో చోటు కోల్పోయి దాదావు ఏడాదిన్నర దాటింది. 2022 టీ20 వరల్డ్ కప్ ఇంగ్లండ్తో జరిగిన సెమీఫైనలే అతనికి చివరి టీ20. ఆ తర్వాత పొట్టి ఫార్మాట్కు రాహుల్ను సెలక్టర్లు పక్కనపెట్టారు. యువకులకు వరుసగా అవకాశం ఇచ్చారు.

మరికొన్ని రోజుల్లో టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో అతడు తిరిగి టీ20 జట్టులో ఎంపిక అవుతాడని భావించారంతా. కానీ అతడికి నిరాశే ఎదురైంది. ఇటీవల అఫ్గానిస్థాన్తో జరిగి టీ20 సిరీస్లో రాహుల్ను సెలక్టర్లు ఎంపికచేయలేదు. దీంతో 2024 ప్రపంచకప్ జట్టులో రాహుల్కు అవకాశం దక్కడం కష్టమే అనే వాదనలు వినిపించాయి.

అయితే కేఎల్ రాహుల్ వరల్డ్ కప్కు సెలక్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు పేర్కొన్నాడు. కానీ దాని కోసం అతడు ఓపెనింగ్ స్థానాన్ని వదులుకోవాలని మిడిలార్డర్లో బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని రాయుడు సూచించాడు. ఐపీఎల్లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున కూడా మిడిలార్డర్లో రాహుల్ బ్యాటింగ్కు రావాలని, అలాగే తిరిగి ఫామ్లోకి రావాలని అన్నాడు. లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ ఓపెనర్గా బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. కానీ ఈ సీజన్లో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్లు ఆడిన రాహుల్ 126 పరుగులే చేశాడు.

"కేఎల్ రాహుల్ తిరిగి ఫామ్లోకి రావాలి. అయితే అతడు టీ20 ప్రపంచకప్ భారత జట్టులో ఉండాలంటే తన బ్యాటింగ్ ఆర్డర్ మార్చుకోవాలి. మూడు లేదా నాలుగో స్థానంలో బ్యాటింగ్కు రావాలి. ఎందుకంటే జట్టులో ఓపెనర్ స్థానానికి ఇప్పటికే ఎంతో మంది పోటీలో ఉన్నారు. అతడు నాలుగో స్థానంలో క్రీజులోకి రావాలి. లక్నో సూపర్ జెయింట్స్కు కూడా ఇది మంచిదే. మిడిలార్డర్లో వచ్చి ఇన్నింగ్స్ ఆఖరి వరకు నిలిచే ప్లేయర్లను టీమిండియా కూడా కోరుకుంటుంది" అని రాయుడు తెలిపాడు.

జూన్ 2 నుంచి టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మెగాటోర్నీకి అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యాన్ని ఇస్తున్నాయి. గ్రూప్ స్టేజ్లు అమెరికాలో జరగనున్నాయి. కాగా, రోహిత్తో కలిసి టీమిండియా ఇన్నింగ్స్ను ప్రారంభించడానికి యశస్వీ జైస్వాల్, శుభ్మన్ గిల్, ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్ పోటీలో ఉన్నారు.

## టీ20 వరల్డ్ కప్‌కు హార్దిక్ వద్దు




మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ భారత తుదిజట్టులో స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యను ఎంపిక చేయవద్దని టీమిండియా మాజీ క్రికెటర్ వెంటకేశ్ ప్రసాద్ పరోక్షంగా పేర్కొన్నాడు. జూన్ 2 నుంచి ప్రపంచకప్ ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. ఈ మెగాటోర్నీకి వెస్టిండీస్, యూఎస్ఏ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు అమెరికాలో, మిగిలిన సూపర్-8, నాకౌట్ మ్యాచ్లు కరేబియన్ దీవుల్లో జరగనున్నాయి.

ఫైనల్లో ఓటమిపాలై వన్డే వరల్డ్ కప్ను తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి కప్ను దక్కించుకోవాలని కసిగా సిద్ధమవుతోంది. అయితే ఆటగాళ్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో భారత ప్రపంచకప్ జట్టులో ఎవరుంటారనే ఆసక్తి అందరిలో మొదలైంది. ప్రతిస్థానానికి కనీసం ఇద్దరు పోటీపడుతుండటంతో సెలక్టర్లకు జట్టు ఎంపిక సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ జట్టుకూర్పు గురించి తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

సీనియర్లు విరాట్ కోహ్లి, కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబె, రింకూ సింగ్ జట్టులో ఉండాలని అన్నాడు. వాళ్లతో పాటు వికెట్ కీపర్ ఉంటే బ్యాటింగ్ ఆర్డర్ సరిపోతుందని ట్వీట్ చేశాడు. "స్పిన్నర్లపై భీకర దాడి చేసే సామర్థ్యం ఉన్న శివమ్ దూబె, అంతర్జాతీయ అత్యుత్తమ టీ20 బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్, అసాధారణమైన ముగింపును ఇచ్చే రింకూ సింగ్ జట్టులో ఉండాలి. టీ20 ప్రపంచకప్ భారత తుదిజట్టులో ఈ ముగ్గురు ఉంటే అద్భుతంగా ఉంటుంది""ఇక రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఉండటంతో జట్టులో వికెట్కీపర్-బ్యాటర్కు మాత్రమే అవకాశం ఉంటుంది. కాబట్టి జట్టును ఎలా ఎంపిక చేస్తారో వేచి చూద్దాం" అని వెంకటేశ్ ప్రసాద్ పేర్కొన్నాడు. వన్డే వరల్డ్ కప్లో గాయపడిన హార్దిక్ టీమిండియాకు దూరమై నెలలు గడిచింది. ఐపీఎల్తో తిరిగి పోటీ క్రికెట్ ఆడుతున్నాడు. అయితే బ్యాటింగ్లో మునపటిలా హార్దిక్ ధనాధన్ ఇన్నింగ్స్ను ఆడట్లేదు. అంతేగాక బంతితోనూ హార్దిక్ ఆకట్టుకోలేకపోతున్నాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలను అందుకున్న హార్దిక్ ఐపీఎల్లో ఒత్తిడితో కనిపిస్తున్నాడు. జట్టులోని రోహిత్ శర్మ గ్రూప్ హార్దిక్కు సహకరించట్లేదని వార్తలు వస్తున్నాయి.

### గాయంతో ఐపీఎల్‌కు దూరమైన
## సన్ రైజర్స్ స్టార్ స్పిన్నర్



ఇవాళ పంజాబ్ కింగ్స్ తో తలపడనున్న సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు కీలక అప్ డేట్ వెలువరించింది. స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ గాయం కారణంగా టోర్నీకి మొత్తం దూరమయ్యాడని వెల్లడించింది. హసరంగ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామని సన్ రైజర్స్ టీమ్ మేనేజ్ మెంట్ పేర్కొంది.

శ్రీలంక జట్టులో మిస్టరీ స్పిన్నర్ గా పేరుగాంచిన హసరంగను గతేడాది జరిగిన వేలంలో సన్ రైజర్స్ రూ. 1.5 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, ఈ సీజన్ లో హసరంగ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఫిట్ నెస్ సమస్యలతో బాధపడుతున్న హసరంగకు విశ్రాంతినివ్వడమే మంచిదని సన్ రైజర్స్ యాజమాన్యం నిర్ణయించింది. హసరంగ స్థానంలో శ్రీలంకకే చెందిన యువ స్పిన్నర్ విజయకాంత్ వియస్కాంత్ ను జట్టులోకి తీసుకున్నట్టు సన్ రైజర్స్ యాజమాన్యం నేడు ఓ ప్రకటనలో తెలిపింది.

# టిల్లు పాత్ర మన అందరి జీవితాల్లో ఒక భాగమైంది



2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం 'టిల్లు స్క్వేర్'. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ఎంతో వైభవంగా జరిగిన ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మిమ్మల్ని చూసి, మాట్లాడి చాలా రోజులైంది. ఇక్కడికి విచ్చేసిన అభిమాన సోదరులకు, పాత్రికేయ మిత్రులకు నా నమస్కారాలు. సిద్దు నటించిన చాలా సినిమా చూశాను. కానీ అతనిని ఎప్పుడూ వ్యక్తిగతంగా కలవలేదు. పాండమిక్ తర్వాతే మొదటిసారి సిద్ధుని కలవడం జరిగింది. సినిమా అంటే పిచ్చి ఉండే టెక్నీషియన్లు పరిశ్రమలో చాలా తక్కువ మంది ఉంటారు. వారిలో సిద్ధు మొదటి వరుసలో ఉంటాడు. తనకి సినిమా తప్ప వేరే ఏమీ తెలీదు. డీజే టిల్లు అనే పాత్రని చూసి అతను నిజ జీవితంలో కూడా అలాగే ఉంటాడని మీకు అనుకోవచ్చు. కానీ సిద్ధు అలా కాదు. ఎంతసేపూ తన సినిమా, తను చేస్తున్న పాత్ర, తను రాస్తున్న కథ, ఈ కథకి నేను న్యాయం చేస్తున్నానా లేదా అనే తపన ఉంటుంది. చాలా తక్కువమంది ఆర్టిస్ట్ లు, టెక్నీషియన్స్ లో ఈ తపనను చూస్తాం మనం. డీజే టిల్లుతో సిద్ధు కేవలం విజయాన్ని అందుకోవడమే కాకుండా.. మన జీవితంలో కలకాలం మిగిలిపోయే ఒక పాత్రను ఇచ్చాడు. చాలాసార్లు అనుకునేవాడిని. చిన్నప్పుడు కార్టూన్స్ బాగా చూసేవాడిని. ఇలాంటి క్యారెక్టర్స్ సినిమాల ద్వారా మన లైఫ్‌లో మిగిలిపోతే బాగుంటుందని కోరుకునే వాడిని. ఈరోజు టిల్లు.. మన ఇంట్లో, మన చుట్టూ తిరిగే మనిషి అయిపోయాడు. హాట్సాఫ్ సిద్ధు జొన్నలగడ్డ.. మన ఇంట్లో ఉండిపోయి మన చుట్టూ తిరుగుతూ ఉండే ఒక క్యారెక్టర్ ని క్రియేట్ చేసినందుకు. నవ్వించడం అనేది ఒక వరం నవ్వకపోవడం ఒక శాపం. నేను నవ్వడం మొదలుపెడితే, దాన్ని ఆపుకోవడం చాలా కష్టం. నేను అదుర్స్ సినిమా చేస్తున్నప్పుడు వినాయక్ అన్న చాలా కష్టపడేవాడు. ఎందుకంటే బ్రహ్మానందం గారిని.. ఆయన డైలాగ్ చెప్పాల్సిన అవసరం లేదు, ఆయనను చూస్తేనే నాకు నవ్వు వచ్చేసేది. అరవింద సమేత షూటింగ్ జరుగుతున్నప్పుడు ఇదే త్రివిక్రమ్ గారు కూడా ఫేస్ చేశారు. అలాంటిది నేనింకా నవ్వలేను బాబోయ్ అనే అంతలా నవ్వించాడు సిద్దు ఈ సినిమాతో. నన్నే కాదు చాలామందిని నవ్వించాడు. ఆ బ్లెస్సింగ్స్ అంతా సిద్దుకి దక్కాలి. ఇంకా అద్భుతమైన చిత్రాలు ఇంకా చాలా అద్భుతమైన క్యారెక్టర్ లని క్రియేట్ చేయాలి. మనందరికీ అందించాలని, భగవంతుడిని మనసారా కోరుకుంటున్నాను. దేవర సినిమాలో ఒక డైలాగ్ ఉంది. ఆ డైలాగ్ గురించి చెప్పను. కానీ దేవర కూడా ఇంచుమించు భయం గురించి ఎక్కువ శాతం ఉంటుంది. కల కనడానికి ధైర్యం ఉండాలి. ఆ ధైర్యాన్ని, ఆ కలని సార్థకం చేసుకోవడానికి, నిజం చేయడానికి భయం ఉండాలి. ఇక్కడికి విచ్చేసిన అందరికీ నా ధన్యవాదాలు.

# రవితేజ 75వ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల



మాస్ మహారాజా రవితేజ తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణమైన డైలాగ్ డెలివరీతో రెండున్నర దశాబ్దాలకు పైగా అలరిస్తూ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. హాస్యాన్ని పండించడంలో రవితేజది విభిన్న శైలి. అలాంటి విలక్షణమైన శైలిలో పూర్తిస్థాయి వినోదభరిత పాత్రలో మాస్ మహారాజాను చూడటానికి ఆయన అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. విభిన్న తరహా చిత్రాలతో తన అభిమానులను, సినీ ప్రేమికులను అలరించేందుకు అవిశ్రాంతంగా వరుస చిత్రాలు చేసుకుంటూ వెళ్ళడం రవితేజకు అలవాటు. ఇప్పుడు, ఆయన తన కెరీర్లో 75వ చిత్రం మైలురాయిని చేరుకోవడానికి సిద్ధమయ్యారు.

తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని రవితేజ ల్యాండ్మార్క్ చిత్రం ప్రకటన వచ్చింది. ఇది రవితేజ శైలిలో ఉండే మాస్ ఎంటర్టైనర్. ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనౌన్స్మెంట్ పోస్టర్ చూస్తేనే, ఈ సినిమా 'దావత్'లా ఉండబోతుందనే అభిప్రాయం కలుగుతోంది. భారీస్థాయిలో నిర్వహించబడుతున్న ఊరి జాతరను చూపిస్తూ, సృజనాత్మకంగా రూపొందించిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. 2025 సంక్రాంతికి ఈ చిత్రం ధూమ్ ధామ్ మాస్ దావత్ అని మేకర్స్ పేర్కొన్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# కొత్త దర్శకుడితో శ్రీవిష్ణు




హీరో శ్రీవిష్ణు సామజవరగమన, ఓం భీమ్ బుష్' వరుస బ్లాక్బస్టర్స్ తో అద్భుతమైన ఫామ్ లో వున్నారు. కొన్ని ఎక్సయిటింగ్ ప్రాజెక్టకు సైన్ చేసిన శ్రీవిష్ణు ఈ రోజు తన 19వ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి నూతన దర్శకుడు జానకి రామ్ మారెళ్ల దర్శకత్వం వహించనున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్పి, విజిల్ వర్తీ ఫిల్మ్స్ కెఎఫ్సి ప్రొడక్షన్ నంబర్ 1గా అనూష ద్రోణవల్లి, సీతా కుమారి కొత, గోపాలం లక్ష్మీ దీపక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి, ప్రముఖ రచయిత కోన వెంకట్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. శ్రీవిష్ణు19 ఈరోజు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా, పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులతో ఘనంగా ప్రారంభమైయింది. నవీన్ యెర్నేని, నందిని రెడ్డి, కిషోర్ తిరుమల స్క్రిప్ట్ని మేకర్స్కి అందజేశారు. దిల్ రాజు క్లాప్ కొట్టగా, అనిల్ రావిపూడి కెమెరా స్విచాన్ చేశారు. తొలి షాట్కి వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. ముహూర్తం వేడుకకు సాహు గరిపాటి, మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, శరత్ మరార్, సితార నాగ వంశీ, బివిఎస్ రవి, తదితరులు హాజరయ్యారు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ.. అందరికీ ఉగాది శుభాకాంక్షలు. ఉగాది రోజున ఈ సినిమా ప్రారంభించడం చాలా సంతోషంగా వుంది. ఫస్ట్ టైం బాబీ గారు ప్రొడక్షన్ లోకి రావడం చాలా ఆనందంగా వుంది. అలాగే కోనగారు, కృష్ణ గారికి ధన్యవాదాలు.

# లవ్ మౌళి ట్రైలర్ విడుదల



నవదీప్ 2.0 అని, తనని తానూ లవ్, మౌళి ద్వారా కొత్తగా ప్రేక్షకులకు పరిచయం చేసుకుంటున్నారు. ఉగాది సందర్భంగా ఈ లవ్, మౌళి సినిమా ట్రైలర్ యువ కథానాయకుడు విశ్వక్ సేన్ చేతుల మీదుగా విడుదల చేశారు. 4.15 సెకండ్స్ నిడివి ఉన్న ఈ ట్రైలర్ లో నవదీప్ తన నటనతో అందరి ప్రశంశలు పొందారు. మౌళి క్యారక్టర్ లో లేయర్స్, విజువల్స్ అన్ని కూడా చాలా కొత్తగా ఉన్నాయి. ఈ ట్రైలర్ లాంచ్ లో చిత్ర దర్శకుడు, నటీ నటులు పాల్గొన్నారు. హీరో నవదీప్ మాట్లాడుతూ: ఈ కథ విన్నప్పుడు, అవనీంద్ర నన్ను గడ్డం చేసుకోవద్దు, జుట్టు పెంచు, బాడీ బిల్డ్ చెయ్ అని చెప్పారు, నేను దాదాపుగా ఒక సంవత్సర కాలం అదే పనిలో ఉన్నాను, నా కష్టాన్ని చూసిన నా ఫ్రెండ్స్, అసలు నీకేం కావలిరా? అని అడిగి, ఈ సినిమాకి వాళ్ళు చెయ్యలిసింది చేశారు. నిజానికి వాళ్ళు లేకపోతే ఈ సినిమా అయ్యేది కాదు. చాలా కొత్త కథ, దానికి తగ్గా లొకేషన్స్ అన్ని కలిసొచ్చాయి, ఈ సినిమా ట్రైలర్ ని వేరు వేరు ఊర్లల్లో రిలీజ్ చేద్దాం అనుకుంటున్నాం, దానికి ఒక రూట్ మ్యాప్ కూడా ఏలూరు శ్రీను గారు ఇచ్చారు, దానికి ప్రేమ యాత్ర అని పేరు కూడా పెట్టాము, త్వరలో మీకు డీటెయిల్స్ రిలీజ్ చేస్తాను. చీఫ్ గెస్ట్ విశ్వక్సేన్ మాట్లాడతూ: నాకు ఎందుకో నవదీప్ తో ఒక పర్సనల్ కనెక్షన్ ఉంటుంది, నేను పదేళ్ళ క్రితం బంజారహిల్స్ వచ్చినప్పుడు ఎక్కడ చూసినా, విన్నా నవదీప్ ఏ ఉండేవాడు, అలాంటి లైఫ్ ఉంటె బాగుండు అనుకు న్నాను. మనం ఏదైనా గట్టిగా అనుకుంటే అది అవుతుంది, లవ్, మౌళిలో లాగా నేను కూడా ఒక్కడినే అలా ట్రిప్స్ కి వెళ్ళిపోతాను, ముఖ్యంగా కొండ ప్రాంతాలకి, నేను ఏదైతే ఒక ప్లేస్ లో కూర్చుని, నా లైఫ్ లో ఎలా ఎదగాలి అని అనుకున్నాను, కొన్ని సంవత్సరాలకి నేను అదే ప్రదేశంలో షూటింగ్ చేశాను, నేను అనుకున్న పొసిషన్ కి రీచ్ అవుతున్నాను. నవదీప్ కి ఈ సినిమా మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

# పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఆర్.కె పురం లో



పవన్ దీపిక ఆర్ట్స్ పతాకంపై రవికిరణ్, త్రిషల, రక్ష హీరోహీరయిన్లుగా శ్రీకర్ ప్రసాద్ కట్టా దర్శక త్వంలో నిర్మాత రవికిరణ్ గుబ్బల నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'ఆర్కెపురంలో'. ఈ చిత్రం ఇటీవల పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకొంది. ఈ సందర్భగా చిత్ర దర్శకుడు శ్రీకర్ ప్రసాద్ కట్టా మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ బారిన పడి ఎటు వంటి వ్యసనాలకు లోనవుతున్నారు, వారి వల్ల సమాజంలో ఎటువంటి ప్రతికుల పరిస్థితులు మహిళలు ఎదుర్కుంటున్నారు అనేది ఈ చిత్ర కథాం శం. హీరో రవి కిరణ్ కొత్తవాడైన చాలా చక్కగా నటిం చాడు. రాజ్ కిరణ్ అందించిన సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. అన్ని హంగులతో ఈ సినిమాను మే నెలలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.

# గీతాంజలి మళ్ళీవచ్చింది నా 50వ సినిమా కావటం హ్యాపీ

అందాల నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్సెట్టర్గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గీతాంజలి మళ్ళీ వచ్చింది చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని శివ తుర్లపాటి దర్శతక్వంలో సినిమాస్తో కలిసి కోన ఫిల్మ్స్ కార్పొరేషన్పై కోన వెంకట్ నిర్మించారు. అంజలికి ఇది 50వ చిత్రం.దీంతో ఈ చిత్రం ఆమెకు ప్రత్యేకంగా మారింది. హారర్ కామెడీ జోనర్లో భారీ బడ్జెట్తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా అంజలి మీడియాతో మాట్లాడుతూ.... అదేంటో అన్ని జి అనే అక్షరంతో స్టార్ట్ అయిన సినిమాలే చేస్తున్నారు. అందులో ముందుగా గీతాంజలి మళ్ళీవచ్చింది రిలీజ్ అవుతుంది. అలాగే గేమ్ ఛేంజర్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలు రాబోతున్నాయి.



మూడు సినిమాలు జోనర్స్ పరంగా డిఫరెంట్ గా ఉంటాయి. గేమ్ ఛేంజర్ సినిమాను అన్నింటి కంటే ముందే స్టార్ట్ చేశాం. కానీ ఆలస్యమైంది. గీతాంజలి మళ్ళీవచ్చింది సినిమాను గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా కంటే ఆలస్యంగా స్టార్ట్ చేసినప్పటికీ ఇదే ముందుగా రిలీజ్ అవుతుంది. మూడు సినిమాల్లో నా పాత్రలు వేటికవే భిన్నంగా ఉంటాయి. గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమా పాయింట్ ను కోన వెంకట్ గారు నాలుగేళ్ల ముందే చెప్పారు. అయితే అప్పుడు నేను బిజీగా ఉండటం, తర్వాత ఈ సినిమాలో ఇతర నటీనటులు బిజీగా ఉండటంతో కుదరలేదు. మధ్యలో కరోనా కూడా వచ్చింది. అయితే సీక్వెల్ చేయాలనేది ఇప్పటిది కాదు. గీతాంజలి మళ్ళీ వచ్చింది..ఇదొక సీక్వెల్ కాబట్టి పాత క్యారెక్టర్స్ ను మార్చలేం. కాబట్టి కొత్త క్యారెక్టర్స్ ను స్టోరీలోకి తీసుకొచ్చాం.

# షణ్ముఖ టైటిల్ లోగో విడుదల

శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్రొ్ బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రం నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో షణ్ముగం సాప్పని దర్శకత్వంలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆది సాయికుమార్ హీరోగా, అవికాగోర్ హీరోయిన్గా



జంటగా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ లోగోను ఉగాది పర్వదినాన హైదరాబాద్ ఆవిష్కరించారు. షణ్ముఖ అనే చిత్ర టైటిల్ లోగోను సాప్పని బ్రదర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది సాయికుమార్ మాట్లాడుతూ షణ్ముఖ అనే టైటిల్ వినగానే నాకు బాగా నచ్చింది. టైటిల్లో చాలా పాజిటివ్ వైబ్ వుంది. మా కథ నచ్చి ఎంతో బిజీగా వున్న కూడా రవిబసూర్ మా చిత్రానికి సంగీతం అందించడం ఆనందంగా వుంది. సినిమా కూడా చాలా రిచ్గా వుంటుంది. యూనిక్గా వుండే డిఫరెంట్ కథ ఇది. కంటెంట్ ఈజ్ కింగ్ అని నమ్మి చేసిన ఈ చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడు షణ్ముఖం మాట్లాడుతూ శాసనసభ తరువాత నేను సినిమాకు దూరం అవుతానని అందరూ అనుకున్నారు. కానీ నాకు సినిమా అంటే పాషన్. రవిబసూర్ సహకారంతో ఈ సినిమా చేస్తున్నాను. ఇప్పటి వరకు 70 శాతం షూటింగ్ పూర్తయింది. కథకు యాప్ట్ అయ్యే టైటిల్ ఇది. తప్పకుండా మా కొత్త ప్రయత్నాన్ని అందరూ ఆదరిస్తారని అనుకుంటున్నాను అన్నారు. నిర్మాతల్లో ఒకరైన తులసీ రామ్ సాప్పని మాట్లాడుతూ మా తమ్ముడికి సినిమా అంటే పాషన్. అందుకే ఎంతో కష్టపడి ఈసినిమా చేశాడు. తప్పకుండా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. చిత్ర నిర్మాత, ఎమ్ఎల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ షణ్మగంకు సినిమా మీద వుండే ఆసక్తితో, నేను రాజకీయాల్లో వున్న ఈ సినిమా నిర్మించాను అని తెలిపారు.

# లవ్ గురు ఫెంటాస్టిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



సరికొత్త కాన్సెప్ట్ తో సినిమాలు చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో హీరోగా తనకంటూ ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ ఆంటోనీ. తను నటించిన ప్రతి సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ఈ టాలెంటెడ్ హీరో. విజయ్ ఆంటోనీ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ లవ్ గురు. ఆయన తొలిసారి రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్ లో నటించిన చిత్రమిది. లవ్ గురు సినిమాలో మృణాళిని రవి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మించారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా లవ్ గురు సినిమాను రంజాన్ పండుగ సందర్భంగా ఈ నెల 11న విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో సినిమాలోని హైలైట్స్ ను ఇంటర్వ్యూలో తెలిపారు విజయ్ ఆంటోనీ. నేను పర్సనల్ లైఫ్ లో, కెరీర్‌లో ఫ్యూచర్ గురించి ఎక్కువగా ఆలోచించను. వర్తమానంలోనే ఉంటాను. మనం ఒకటి కోరుకుంటే ఇంకొకటి దక్కవచ్చు. అప్పుడు నిరాశపడతాం. మనకు ఏది కావాలో, ఏది ఇవ్వాలో యూనివర్స్ చూసుకుంటుంది. ఈ సినిమా విషయంలోనూ అలాగే ఆలోచించా. కథ బాగా నచ్చింది. సినిమా రూపొందించాం. లవ్ గురు కథ విన్నప్పుడు ఈ సినిమా సాధించబోయే విజయం మీద నమ్మకం కలిగింది. అదే విషయాన్ని దర్శకుడు వినాయక్ కు చెప్పాను. నా కెరీర్ లో సక్సెస్ ఫుల్ సినిమాలు చేశాను. ఈ మూవీ కూడా సక్సెస్ అవుతుందనే హోప్ ఉంది. సినిమా అనేది బిడ్డ లాంటిది. మనం ఆ బిడ్డ బాగు కోసం చేయాల్సినవన్నీ చేయాలి. మా టీమ్ కూడా అలాగే మంచి సినిమా ప్రేక్షకులకు అందించాలని ప్రయత్నించాం. లవ్ గురులో ఫెంటాస్టిక్ ఫ్యామిలీ కామెడీ చూస్తారు. ఈ మూవీని మీ ఫ్యామిలీతో కలిసి చూస్తే తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. సినిమా చూశాక మీ జీవిత భాగస్వామిని ప్రేమించడం ఎలాగో తెలుసుకుంటారు. ప్రేమ అనేది లావాదేవీ కాదు ఒకటి ఇస్తే మరొకటి తిరిగి ఇవ్వడానికి. మనల్ని ప్రేమించకున్నా మనం ప్రేమించడమే ప్రేమ.

# డియర్ అందరూ రిలేట్ చేసుకునే సినిమా



జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ నటించిన ఫ్యామిలీ కామెడీ డ్రామా 'డియర్'. ఈ చిత్రానికి ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. నట్మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని ఆంధ్రా ప్రాంతంలో విడుదల చేయనుండగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణలో విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం తమిళంలో ఏప్రిల్ 11న, తెలుగులో ఏప్రిల్ 12న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరో సందీప్ కిషన్, నిర్మాత నాగవంశీ, దర్శకులు వెంకీ అట్లూరి, నందిని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుకు చాలా గ్రాండ్‌గా జరిగింది. హీరో జివి ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ..మా ట్రైలర్ కి వాయిస్ ఓవర్ ఇచ్చిన హీరో నాగచైతన్య గారికి థాంక్స్. ఈ వేడుకు విచ్చేసిన మాకు సపోర్ట్ చేసిన సందీప్ కిషన్, వంశీ, వెంకీ, నందిని గారికి ధన్యవాదాలు. డియర్ అందరూ రిలేట్ చేసుకునే సినిమా. ప్రతి సీన్ రియల్ లైఫ్ తో రిలేట్ చేసుకునేలా వుంటుంది. మంచి ఎమోషన్స్ వుంటాయి. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. ఐశ్వర్యనే ఈ కథ నా దగ్గరకి తీసుకొచ్చారు. కథ వినగానే చాలా నచ్చింది. దర్శకుడు ఆనంద్ మంచి కథని చక్కగా తీశారు. 'రాజా రాణి' కథ వినప్పుడు ఎలాంటి స్పార్క్ వచ్చిందో ఈ కథ విన్నప్పుడు అలాంటి అనుభూతి కలిగింది. తప్పకుండా ఈ సినిమా అందరూ ఎంజాయ్ చేసేలా వుంటుంది అన్నారు.


# ఏ మాస్టర్ పీస్ సినిమాను నిర్మిస్తున్న సినిమా బండి బ్యానర్



శుక్ర, మాటరాని మౌనమిది వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా ఏ మాస్టర్ పీస్. అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్ , ఆషు రెడ్డి లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో ప్రతిష్టాత్మక ఫిల్మ్ ప్రొడక్షన్ స్టూడియో మెర్జ్ ఎక్స్ ఆర్ భాగస్వామి అయ్యింది. ఈ సంస్థతో కలిసి సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల ఏ మాస్టర్ పీస్ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రేక్షకులకు ఉగాది శుభాకాంక్షలు అందిస్తూ మేకర్స్ ఈ అనౌన్స్ మెంట్ చేశారు. ఏ మాస్టర్ పీస్ సినిమా మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ కలిసిన ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్ ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. అద్భుతమైన విజువల్స్, భారీ మేకింగ్, విజువల్ ఎఫెక్టులతో ఏ మాస్టర్ పీస్ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా భారీ క్లైమాక్స్ మినహా షూటింగ్ మొత్తం కంప్లీట్ చేసుకుంది. ఈ ఏడాదిలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హై స్టాండర్డ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో యూనిక్ సూపర్ హీరో ఫిల్మ్ గా ఏ మాస్టర్ పీస్ ఉండబోతోంది.

# నాగబంధం అద్భుతమైన గ్లింప్స్

అభిషేక్ నామా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గూఢచారి, డెవిల్: ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ వంటి కొన్ని సంచలనాత్మక చిత్రాలను రూపొందించిన నిర్మాత డిస్ట్రిబ్యూటర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ పునర్నిర్వచించేలా ఒక మ్యాజిస్టిక్ ఎడ్వెంచర్ని రూపొందిచనున్నారు. థండర్ స్టూడియోస్తో కలిసి అభిషేక్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం. 9ని మధుసూధన్ రావు నిర్మిస్తున్నారు. 'డెవిల్'తో



దర్శకత్వ నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్న అభిషేక్ నామా ఈ భారీ చిత్రానికి మెగాఫోన్ పట్టనున్నారు. ఆధ్యాత్మిక, సాహసోపేత అంశాలతో కూడిన పవర్ ఫుల్ స్క్రిప్ట్ను రాశారు అభిషేక్ నామా. దేవాన్ష్ నామా ఈ చిత్రాన్ని సమర్పిసమర్పిస్తుండగా, దేవ్ బాబు గండి సహ నిర్మాత. ఉగాది శుభ సందర్భంగా అభిషేక్ పిక్చర్స్ తమ గ్రాండ్ వెంచర్ టైటిల్ను స్ప్లెండింగ్ గ్లింప్స్ ద్వారా ఆవిష్కరించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044